శ్రీరస్తు

కామినేని వంశోద్భవుండైన

రాజా మల్లారెడ్డి

గారిచే రచింపఁబడిన

శివధర్మోత్తరము

అను మహాపురాణము

మల్లారెడ్డి వంశశేఖరుండగు

రాజా రాజేశ్వరరావు బహద్దరు (వర్మ)

సంస్థానము దోమకొండగారి యాజ్ఞానుసారము

గోలకొండ ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె.

హైదరాబాద్ (దక్కన్)

పీఠిక

శ్లో॥ సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరాణిచ।
వంశానుచరితం యస్మిన్ పురాణం తత్ప్రకీర్తితం।

శుక్రనీతి ౪—౩—౧-౨

సర్గము=ప్రపంచోత్పత్తి, ప్రతిసర్గము=బ్రహ్మాదులొనర్చెడి యుత్పత్తి, వంశము=దేవాసురాది విభేదోత్పత్తి, మన్వంతరము= వేరువేరు మనువుల కాలము, వంశానుచరితము=సూర్యచంద్రాదుల వంశక్రమము, అను నీయైదు లక్షణములెందు వర్ణింపఁబడునో దానినిఁ బురాణమందురు. ఇట్టిపురాణములు సంస్కృతవాఙ్మయమునఁ బదునెనిమిది గలవనుమాట యందఱెఱింగినదే. యందుఁ బదమూఁడవదగు స్కాందపురాణమందు నలరారు శివధర్మోత్తరము నాంధ్రమునఁ గద్యపద్యాత్మకముగ రచించిన మహాకవి రాజా మల్లారెడ్డి. ఇతఁడు కామినేని వంశసంభూతుఁడగు కాచభూపతికిఁ దిప్పాంబయందుఁ గలిగిన పుత్రులలోఁ గనిష్ఠుఁడు; కనాటి రెడ్డికులాభరణుఁడు, రాచుళ్ళగోత్రుఁడు, మల్లికార్జున పండితవంశసంభవుఁడగు గౌరనారాధ్యుని ప్రియశిష్యుఁడు బిక్కనవోలుపుర శ్రీసిద్ధరామేశ్వర పాదారవింద సేవా ప్రాప్తోభయ భాషాశేష కవితారచన ధురంధరుండు పట్టమెట్ట సోమనాథ సోమయాజి కవిసతీర్థ్యుండు షట్చక్రవర్తి. శివధర్మోత్తర పద్మపురాణాది గ్రంథములకుఁ గర్త. మఱియు నీకవిశేఖరుఁడు పెక్కుగ్రంథముల రచించినట్లు వదంతికలదు కాని యాగ్రంథము లిదివరకు లభింపలేదు.

మల్లారెడ్డికవికి నగ్రజులు, జంగమరెడ్డి, కామిరెడ్డి, యెల్లారెడ్డి యనువారలు. జంగమరెడ్డి ధరాధీశుండే గ్రంథములను స్వయముగా రచించెనో యిదివరకు లభించిన గ్రంథముల వలనఁ దెలియదు. కాని యాతని ప్రథమసోదరుఁడగు కామిరెడ్డి భూవల్లభ తల్లజుండు పట్టమెట్ట సోమనాథ సోమయాజివలన శివపరతత్త్వమును బోధించు సూత సంహితయను గ్రంథము గృతినొందెను. ద్వితీయ సోదరుఁడగు యెల్లారెడ్డి ధరాకాంతుండు తమ్ముఁడగు మల్లారెడ్డి కవివిధంబున స్వయముగ వాసిష్ఠలైంగధర్మముల రచించినట్లును, బాలభారత కిరాతార్జునీయముల నిదివరకు ముద్రణమైన బ్రహ్మోత్తరఖండము నుగ్గృతిఁజేసినట్లు నీక్రింది యాధారముల వలనఁ దెలియుచున్నది. ఇట యుపయుక్తభాగము మాత్రమెను నాహరించెదము:

సీ. ....నంతట నెల్ల భూకాంతుండు వాశిష్ఠ • లైంగధర్మము ర
మలింగమునకు సంకితంబొనరించె.

శివధర్మోత్తరావతరణిక. పు. ౨౫

కే. అందెనెవ్వఁడు కిరాతార్జునీయము • బాలభారతంబనెడి ప్రౌ
ఢకృతి యుగళి..........................

సీ. అతఁడు మదవద్విరోధి • గర్వాంధకార । భంజనప్రక్రియాలోక • బాంధవుండు
మాచవిభుమాచమాంబికా • గర్భజలధి । చంద్రుఁడగు నెల్లరెడ్డి ధాత్రీంద్రుఁడౌను

బ్రహ్మోత్తరఖండము పద్యము 3౫

పై రెండవ పద్యమున మాత్రము గాచారెడ్డి ధర్మపత్ని నామము మాచాంబయని యుండ శివధర్మోత్తర పద్మపురాణాది గ్రంధములయందు తిప్పాంబయనియుండుటచే. మాచాంబయనుపేరు నామాంతరమైయుండనోపు. యెల్లారెడ్డి ప్రభువు మారమణుండు కృతినొందిన పై బాలభారతము కిరాతార్జునీయమను గ్రంథద్వయము నేటివరకు లభింపకుండుట వాని రచించినకవు లెవరో తెలియదు.

రాజశ్రేష్ఠులును విద్వదగ్రగణ్యులును నగు నీ నలువు రన్నదమ్ములిట్లు స్వయముగఁ బ్రబంధముల రచించియు గవివరులవలనఁ గృతులనొందియు తమ భాషా వైదుష్యమును కవితాపోషణమును దిగంతములయందు శాశ్వతముగా వెలయునట్లు సేయుటయేగాక గురుభక్తి మాతృభక్తి పితృభక్తి, సోదర సోదరీమణులు మొదలగువారలయందు నత్యంత వాత్సల్యము గలిగినవార లనుటకు కామారెడ్డి భూపాలుండు తన గురువు మొదలగువారల పేరులతో గ్రామముల నిర్మించెనను పద్యమొకటియు దన్ను పోషించిన యన్నయగు కామారెడ్డి ప్రభునాథునకుఁ గృతజ్ఞతా సూచకముగా శివధర్మోత్తరమను నీగ్రంథము సంకీర్తం బొనర్చితినని మల్లారెడ్డి జెప్పుకొనిన మఱియొకపద్యము వేర్వేర వ్రాయుచున్నవి.

సీ. తనగురుమాత్యుని పేరఁ దనయుల పేరను
దనయన్న పేరిటఁ దనదు పేర
నమ్ముల పేరను దనయ పేరిట దల్లి
పేరను సోదరి పేర భార్య
పేర మరందలి పేరను లింగాపు
రంబును గాచాపురంబు జంగ
మారెడ్డిపురము కామారెడ్డియును నెల్ల
రెడ్డిపేటయు మల్లరెడ్డికావు

గీ. రెడ్డిపేటయు తిప్పాపురంబు సిరుల । బొదలు లింగాపురంబును బోతసాని
పల్లెయును మించఁగట్టించె భవ్యకీర్తి । ప్రబలమాయన్న శ్రీకామిరెడ్డి ఘనుఁడు.

మ. భువిమాయన్నగు కామిరెడ్డి కృపచేఁ బోషించి మన్నించినా
నువెసఁ దా ఋణంబు బాయుటకుఁ దోడ్తో సిద్ధమార్గంబునం

బవుసంచుర్ శివుఁడానతిచ్చినది మీలోనంచు బుద్ధిస్థితిన్
శివధర్మోత్తర మట్లయంకితముగా జేయంగ నేబూనితిన్.

(శివధర్మోత్తరము)

ఇఁక మనగ్రంథకర్తయగు మల్లారెడ్డి కవినివాసస్థలమును గుఱించి విచారింతము.

మల్లారెడ్డి పూర్వులలో కాచారెడ్డియను భూనాథుండు కర్ణాటక దేశమందలి రాయదుర్గమును బాలించుచు మహారాజైన కుతుబుషా పిలుపున కృష్ణానదిం దాటివచ్చి యాంధ్రదేశమునంగల మెదకు మండలమునందలి యనఁగా (ఇప్పుడు నైజాం రాజ్యాంతర్గతమగు నిజామాబాదు జిల్లాయందలి బిక్కనవోలును రాజస్థానిగా జేసికొని రాజ్యము చేయుచుండెనని యీక్రింది గ్రంథస్థాధారములవలనఁ దెలియుచున్నది.

మ. మునుకర్ణాటక రాయదుర్గమును సమ్మోదంబు సంధిల్లఁగా
రసయోదారత నేలియంతట మహారాజైన సుల్తానుచే
ఘనసన్మానముఁగాంచి యాంధ్రమహిఁ బ్రఖ్యాతిం బ్రకాశించు బి
క్కనవోల్పట్టణ మేలుచుండె నలస్వర్గంబింద్రు చందంబునన్.

(పద్మపురాణము)

మ. ఘనుఁడా కాచనృపాల శేఖరుఁడు మున్కర్ణాట రాజ్యంబునం
దునదుర్గాధిపతిత్వవైభవము దోడ్తోఁగాంచి సుల్తానుపి
ల్పున కృష్ణానదిదాటి యామెదకుబల్దుర్గంబు గ్రిందన్ జిరం
తనమౌ బిక్కనవోలునుండె నదియాత్రిస్థాన రాజంబుగన్.

ఇట్లు తమపూర్వులకు రాజధానియైన బిక్కనవోలు పట్టణమునందె మల్లారెడ్డి కగ్రజులైన జంగమరెడ్డి కామిరెడ్డియెల్లారెడ్డి యనువారలు కూడా రాజ్యము చేయుచుండినట్లు నీక్రింద నుదహరించు పద్యమువలనఁ దెలియుటచే కామరెడ్డి పోషణమున నభివృద్ధిజెందిన నతని సోదరుఁడగు మల్లారెడ్డికవి నివాసస్థానము మెదకు మండలమునందలి బిక్కనవోలనియే సుస్పష్టముగాఁ దెలియుచున్నది.

సీ. సిద్ధరామేశ్వర శ్రీమహాదేవతా
శ్వతకృపా సంచితైశ్వర్యపదము
కామినేని కులేశ కాచభూప తనూజ

జంగమ రెడ్డి విస్ఫారితంబు
సకల రాజస్థాన సంస్తుత్య గుణకాము
రడ్డినరేంద్ర సంరక్షితంబు
ప్రోల్లన దెల్లభూవల్లభ తల్లజ
లోకవందిత మనోజ్ఞాకరంబు

గీ. కుసుమిత ఫలిత లలితదివ్య పవనసువనచర । లసదుపవనవిచలద
కుసుమఫలగళదురురస విసరఝురస । మూహారుచిరము శ్రీబిక్క

(శివధర్మోత్తరము)

గీ. కలరు బిక్కనవోలి శ్రీకామిరెడ్డి । భూవిభుని నాశ్రయించిన బు
శాలివాహన శకవర్ష సంఖ్యపదియు । నైదునూర్లైన వర్తమా

(బ్రహ్మోత్తరఖండము

అను పైపద్యమువలన కామారెడ్డి ధరాధీశుండు శా. శ. ౧
న్నట్లు విస్పష్టముగాఁ దెలియుటచేఁ నతని పోషణము సభివ ద్ధిబడసి
నకుఁ గృతియిచ్చిన మన కవిమల్లారెడ్డి శా. శ. ౧౫౦౦ క్రీ. ౧౫
డినవాఁడని నిస్సందేహముగాఁ దోచుచున్నది.

ఈకవిపుంగవుని కవిత అనుపమ మృదుమధు రసనంయుతంబై
దినపరసంబుల కునికిపట్టై శ్లేషశబ్దాలంకారంబులకు నిదానమైయనవ
రాశుద్ధితో సలక్షణముగా నలరారుచున్న దనుటలో నెల్లరు విశ్వసి
నమ్మిక. కవిశైలిఁ జూపుటకు స్థాలీపుల కన్యాయము గ నిట నొక
సెదము.

సీ. పరిఫుల్ల హల్లక పద్మనీలోత్పల
పుండరీక కదంబ మండితంబు
సారసారసచక్ర చక్ర కారండవ
కలహంస మండలీ కలకలంబు
భృంగాంగనాభంగ సంగీతపరిపాక
ఝుంకార మాధురీ సంకులంబు
తటముహర్మహురుత్ప తద్వీచికాఘాత
సోపానమార్గ సంశోభితంబు

గీ. కమఠపాఠీనోగ్ర కర్కట కస్ఫుటంబు : మారుతోద్ధూతతీరధాత్రీరు
హచ్ఛవిరాగ విభ్రాజితంబు । కరముకమలాకరమువిల్ప బరగునెలది

ఈమల్లారెడ్డి వంశీయుఁడును భద్రాయురభ్యుదయాది ప్రబంధ పతియునగు రాజన్న చౌదరిగారు తమ పూర్వరాజధానియగు చిక్కనవోలునకు బదులుగా దోమకొండ రాజధానిగాఁ జేసికొని రాజ్యము పాలించుచు వచ్చెను. నాటినుండి తద్వంశీయులందఱచటనే రాజ్యముఁజేయఁ దొడంగిరి. ఈకారణంబున మల్లారెడ్డి వంశీయులకు దోమకొండ రాజులని నామాంతరము గలిగెను.


ప్రకృతము మల్లారెడ్డి వంశశేఖరుండగు శ్రీమంతు రాజా రాజేశ్వరరావు బహద్దరు (వర్మ) గారు దోమకొండ సంస్థానముఁ బరిపాలించుచున్నారు. వీరు మల్లారెడ్డికవి రచించిన గ్రంథములగు షట్చక్రవర్తి చరిత్రమును పద్మపురాణమును ముద్రణంబొనరించి పండితులకుఁ గవులకు భాషాలయములకు నుచితముగా నొసంగి మల్లారెడ్డికీర్తి సర్వదిగంతముల శాశ్వతముగా నుండునటుల నొనర్చుచు నున్నారు. మఱియు వివిధాధారములతో రెడ్డిజాతిక్షత్రియజాతియనిసప్రమాణముగానిరూపించు "రెడ్డికులనిర్ణయచంద్రిక" యనుచరిత్రగ్రంథమ్మునువ్రాయించి రెడ్డిజాతికి మహోపకార మొనర్చిరి. మల్లారెడ్డిరచించిన గ్రంథములుగాని మల్లారెడ్డికృతిఁ జెందినభాలభారత కిరాతార్జునీయములుగాని శ్రీరాజావారికిభాషాభిమానులెవరైన నొసంగిన ముద్రించుటకు సంసిద్ధులై యున్నారు.

ఇట్టి భాషాపోషక ధురంధరులగు శ్రీరాజాగారిని దత్పుత్రులను జగదీశ్వరుండు రక్షించుగాత!

ఉష్మాబాగ్
నామ్పల్లిస్టేషన్‌రోడ్
హైద్రాబాద్ దక్కన్
21—4—1928

ఇట్లు
పెద్దమందడి వేంకట కృష్ణకవి
సంస్థాన్ దోమకొండ






ఓం

శివధర్మోత్తరము

ప్రథమాశ్వాసము





శ్రీరాజద్గిరినందినీవదనరా • జీవోష్ఠబింబాంచిత
స్ఫారోదారమరందమంజిమరస • జ్ఞం బై కృపారాశియై
మారెడ్డీంద్రమనోనివాస మగుచుం • భచ్చిద్ధరామేశ్వరా
కారబ్రహ్మము సర్వలోకముల సా • క్షాత్కారమై ప్రోచుతన్. 1

శా. శ్రీహేమాకుచధారుణీధరలసచ్ఛృంగారరంగత్తనూ
లావణ్యాబ్ధివలీతరంగనవడో • లాకేళికాభ్యాసతం
దావార్ధిన్ విహరింపు దేవుఁ డిరవాం • దం గామిరెడ్డీంద్రచి
త్తావాసుం డగునాదివిష్ణువు జగం • బశ్రాంతముం బ్రోచుతన. 2

చ. అలరుచు వీణె మీటుతన • యన్నువచన్నులు వీణెకాయలం
గలయఁగఁ జూచి గుబ్బ లని • గానరసంబునఁ జాలఁ జొక్కి కా
యలపయిఁ జేయి వేయు సతి • యారసి నవ్వఁగఁ గామిరెడ్డిభూ
తలపతి బుద్ధిలో నిలుచు • ధాతచిరాయువు మాకు నిచ్చుతన్. 3

ఉ. గంగను మౌళిమీఁద నిడి • కాయ మొసంగె సగంబు నాకు స
త్సంగతిఁ బ్రాణనాయకుఁడు • దక్షిణనాయకుఁ డయ్యె నంచు లోఁ

బొంగుచుఁ గామిరెడ్డినృప • పుంగవునింటను గల్గునట్టి సా
రంగవిలాసనేత్ర శివు • రాణి మముం గరుణించి కావుతన్. 4

చ. అలరుచుఁ గేళివేళఁ బ్రియు • నాస్యముఁ గన్గొని సిగ్గుచే మదిం
గళవళ మందగాఁ జివర • కన్నులు రెండును మూసికొన్న నా
మోలకువకుం గవుంగిలిడి • మెచ్చుచుఁ గాచయ కామిరెడ్డిభూ
తలపతియింట నుండు • సిరిదాతలఁగా మముఁ జేయుఁ గావుతన్. 5

చ. జలజజుపజ్జ నొజ్జయయి • సజ్జగ మోములఁ దొల్కరించుతో
ల్పలుకులమాధురిం జిలుకఁ బాడి పదక్రమముఖ్యతీతులన్
దెలియ శుకద్విజాగ్రణికిఁ • దెల్పుచు గాచయ కామిరెడ్డియు
జ్జ్వలవదనంబునం బొలుచు • వాణియు వక్త్రగ నన్నుఁ జేయుతన్. 6

చ. హరుని శిరంబునం దగువి • యత్తటినీతటిఁ బొల్చు తత్సుధా
కరు వెలిదమ్మిపూ వనెడు • కాంక్ష గ్రహింపఁ గరంబుతోడఁ దాఁ
గరము ముదంబుఁ గాంచుచును • గౌరికి నంగజవైరికిం బ్రమో
దరసము నిచ్చు దంతిముఖుఁ • డాత్మనిగోల్తు మదిష్టసిద్ధికిన్. 7

సీ. మానితవరధరా•మరకులతిలకంబు, గౌతమగోత్రాబ్ధి • కల్పశాఖి
మల్లికార్జునపండి • తోల్లసద్వంశ్యుండు, గౌరనారాధ్య శే • ఖరసుతుండు
శ్రీమల్లమాగర్భ • సింధుశీతకరుండు, గంగమాంబామనః • కంజహేళి
సకలాగమజ్ఞాన • సారధారేయుండు, పరవాదిదుర్మత • భంజనుండు
తే. సంగగురుదక్షిణామూర్తి • సద్గురులను
గౌరనాహ్వయదేశికుఁ గన్నతండ్రి
బ్రపిమలాస్మత్కులోద్భవా • రాధ్యుఁ బుణ్య
రమ్యగుణసాధ్యు లింగనా • రాధ్యుఁ దలఁతు. 8

చ. అనితర సాధ్యధర్మము స • మగ్రవిభూతియు సర్వమంగళా
తనుతనువైభవంబు విబుధస్తవనీయకుమారగౌరవం
బును దగఁగా నహీనగుణ • భూషణుఁడై ద్విజరాజమౌళి నా
నొనరుచు లింగనాథగురుఁ • డొప్పు సదాశివతుల్యమూర్తియై. 9

సీ. రామాయణము మున్ను •రచనచేసినవాని, బహుపురాణంబు లే•ర్పఱచువాని
వాణిపద్యము దూలఁ • బల్కిమించినవాని, నిమ్నఁ బ్రసన్నునిఁ జేసి•కొనినవాని

గర మీఁకు మెప్పించి • కరముగాంచినవాని, బదలలితత్వ మేర్పరచువాని
నర్థగౌరవవృత్తి • నలరుచుండెడివాని, శాబ్దకళ దాల్చి • మీఱువాని
తే. వెండియును దేవభాషక • వితతతత్త్వ పటుపరిజ్ఞానకుశలతా • భాసమాన
మాధురీసాధుకావ్యని • ర్మాణులైన, పండితోత్తములను మదిఁ • బ్రస్తుతింతు.

మ. ఒనరన్ నేర్చె సృజింపఁ నాంధ్రకవితా • ప్రోద్యత్ప్రపంచం బొకం
డనువాండన్ సృజియింపఁ బ్రోవ నొకఁడ • త్యార్యాఢి నేర్చెన్ సృజిం
చను ఖోషింప గ్రహింపనేర్చెనొక డ • చ్ఛాన్వృత్తిఁ దర్కం బొన
ర్చినమూర్తిత్రయమాకవిత్రయము పే • ర్మిం బ్రస్తుతిం జేసెదన్. 11

సీ. శౌర్యవంతులచవె • జల్లులు సవరించి, కలిజాలకరణిఁ బూ • దెలు ఘటించి,
దుష్టాత్మకులరీతి • దోషంబులొనరించి, దుర్మార్గు లట్టుల • ద్రోవ మ్రడఁచి
యున్మత్తులనఁ • బునరుక్తులు కావించి, సాలీలగతి వడి • సంధు లతికి
యతులకై వడిని శ • య్యావైఖరులడించి, ప్రాసముల్ వీరుల • భంగి విడిఁచి

తే. తస్కరులమాడ్కిఁ బరపదా • ర్థములఁ గూర్చి
కంఠగహ్వరవిలుఠద • క్షరనిరోధ
వృత్తిగతహస్తవిన్యాస • నిపుణులైన
జానపదు లగువార లెం • చంగఁ గవులె. 12

ఉ. సారము గల్గువృత్తులు ర • సంబులు రీతులు శయ్య లయ్యలం
కారములున్ ధ్వనుల్ గుణని • కాయము పాకయుగంబు భావముల్.
దారొనరించు కావ్యములఁ • దప్పక సంచిన మించుఁ గాక ని
స్సారపు దుష్కృతుల్ పెనుపఁ • జప్పన గాక ప్రసిద్ధి కెక్కునే. 13

వ. అని యిష్టదేవతా చరణస్మరణంబును, గురుస్వామివందనాచరణానుసరణంబు
ను, నుభయభాషాకవీంద్రస్తుత్యనుకరణాదరణంబును, కుకవిజననిరాకరణంబు
ను, గావించియే నొక్క ప్రబంధ బంధకపరిపంథ్యమంథరగుణబంధబంధురం
బుగా ననుసంధించి కావ్యంబునకు [illegible] నుత్తమ నాయకాన్వేష

ణంబు సేయుచున్న సమయంబున. 14

సీ. సిద్ధరామేశ్వర • శ్రీమహాదేవశా, శ్వతకృపాసంచిత • శ్వర్యవరము
కామినేనికులేశ • కాచభూపతరాజ, జంగమాద్రిపతి • సార్వభౌము

సకలరాజాస్థాన • సంస్తుత్యగుణకామ, రక్షితేంద్రసం • రక్షితంబు
ప్రెగ్గడెల్లభూ • వల్లభులెల్లను, లోకవందిత మనో • జ్ఞాకరంబు
తే. కుసుమితఫలితలలితవి • ట్యసువనవర లసమపవనపవనవిచ • లదభికలిత
కుసుమ ఫలగళమధురస•విసరఝరస, మూహరుచిరము•శ్రీబిక్కనవోలిపురము.

సీ. ద్విజులకు దాపు భూ • భుజసంతతికి ప్రాపు
వైశ్యకోటులకెల్ల • వలయుకాపు
శూద్రులకును మెట్టు • శూరుల విడిపట్టు
మంత్రి వర్గములకు • మనికిపట్టు
శిల్పకారులకుఁ ఇల్లు • విద్యల కొరగల్లు
పురమంజులక్ష్మికిఁ • బుట్టినిల్లు
గీతలకును జోటు • ధర్మాత్ములకుఁ జాటు
దళుకొత్తువారకాం • తలకు మాటు

తే. కాచభూపతిసంసేన • కామిరెడ్డి, రాజజంభారికిని నిజ • రాజధాని
సిద్ధరామేశలింగభ • క్తిచక్రపాద్య, ఘంబు బిక్కనవోలు • పట్టణవరంబు.

సీ. శ్రీలసత్కాంతావి • చిత్రరేఖావాల, మమృతధారాళధా • రాస్థానంబు
వర్ణనీయానంత • వాహినీవిభవంబు, భవ్యగోరాజవి • భ్రాజితంబు
సంస్తుత్యగురుబుధ•సంఘవిరాయంబు, ప్రకట సుధర్మాభి • రామమహిమ
నందనారామసం•తానసదనంబు, మహితచింతామణీ • మాణికరండ

తే. మగుచు స్వర్గపురంబు నా • సతిశయిల్లుఁ
గామినేని కులాధీశ • కాచభూప
కామిరెడ్డి వసుంధరా • కాంతసుకృత
భరిత విభవంబు బిక్కనవోల్ • పురవరంబు. 17

ఉ. భామిను లెల్ల సుందరులు • బ్రాహ్మణులెల్ల సుధీమణుల్ నృప
గ్రామణు లెల్లఁ బుణ్యులు కి • రాటులు లెల్ల మహార్థవంతులా
రామము లెల్ల దేవవస • రాజములంఘ్రిజు లెల్ల విస్ఫురత్
శ్రీమద్భుజాబలాధికులు • బిక్కనవోలు పురంబులోపలన్. 18

వ. అప్పురంబున కధీశ్వరుండు.

సీ. తనదానధారైక • తతఝరీల హారికి
సతులకీర్తులు ఫేన • తతులు గాఁగఁ
దనకృపారసఘనా • ఘనఘనార్ద్రకటి కర్థి
సముదయంబులు మయూ • రములు గాఁగఁ
దనసద్గుణచ్ఛటా • తనునటాళికిన్నృపో
త్తమసభల్ నృత్తరం • గములు గాఁగఁ
దనమహాభుజఫణా • ధరగణాధిపునకు
విమతాసువులు మారు • తములు గాఁగఁ

తే. దనరు సాయంసమారంభ • తాండవప్ర, చండఖండేందుధరశిరః • స్వర్ధునీత
రంగఘుమఘుమరవవాగ్వి • రాజిరెడ్డి, మాన్యుఁడేకామిరెడ్డితు • మాధవుండు. 20

వ. అతండు.

సీ. ఒకచక్కఁ సిరి మిక్కి • లొకప్రకఁ దగ మ్రొక్కి
చతురాననకుమారు • లు తనుఁ గొల్వ
నొకదారి గడిదేటి • ప్రకటారిహతి మీఁటి
యలజిష్ణుపురుషోత్త • ములు భజింప
నొకవంకఁ గడుఁబొంక • మకలంకతదొలంకఁ
గరమొప్పగురుబుధ • కవులు పొగడ
నొకక్రేవఁ దన శేవ • నురుజీవములు ప్రోవ
గణనాయకులు సమ్మ • ఖమునఁ దనర

తే. సర్వమంగళ విస్ఫూర్తిఁ జాటుచుండ
రాజశేఖరుఁ డన నభి • రామధామ
కాచవిభుకామిరెడ్డిభూ • కాంతవహాళి
నిండు గొలువుండెఁ గన్నుల • పండువుగను. 21

వ. వెండియుఁనఖండమార్తాండశిలాఖండఖండమండలప్రకాండగుంభితస్తంభశుంభ త్ప్రకాండ మండితంబును, శిశిరకిరణ మహిత మణిచయ ఖచితవిస్ఫార నానా ద్వారోపశోభితదారుసంభారశాఖోపశాఖా శేఖరవిభ్రాజితంబును, సతీసవసుధా రస ధారాళధారాధ్యముక్తాసుధాబహువిధచిత్ర కమలనన్న పన్నాగ్నబును, బ రికల్పితానల్పదుకూలవితతవితానవిలంబమానవిలోలహారినీలశకలజాల సంయు క్త ఫలచ్ఛవిగుచ్ఛచ్ఛటామసృణభసలవిలసనవికసితకుసుమమిసరవిస్ఫురంబును,

జిరత్న పురుహూతమణిస్ఫటిక ఘటితనికటస్ఫారకుడ్యప్రభూతశోభాధాగధగ్య
విడంబితక్షౌమాంబరకదంబంబును, నిరంతరాంతరత్యంతతంతన్యమానఘనసా
రగంధసారపరాగప్రరుచిరపటవాసకపటువాసనారజోవాసనాంచితంబును, సకల
బుధాభిలషితార్థదాయకంబును, సకలలోక మనోహరంబును నై కల్పతరువా
టంబన నాటం బగుకొలువుకూటంబున సకలనిగమనగపరివృఢగహ్వరాయ
మానాకుంఠిత కంఠకుహరానర్గళత్సంహితాపదక్రమాది నానావిధావధానపరం
పరాభంగగంగా ప్రవాహవ్యూహజనితధ్వనిత ఘుమఘుమాధ్వానసంధాననిర
స్తసమస్తపాపాక్షేపకు లగునధ్యాపకులును, ననుదిన సకలశాస్త్రిఖురళీకామ
ల్లితల్లజాయమాన ప్రబోధమేధామంథరమంథరకుధరనిర్మథిత కర్కశతర్క
గ్రంథసింధుసంజనితచింతామణియుక్తినిస్తంద్రులగు బుధేంద్రులును, సమంద
స్కాందాదిమహాపురాణోపపురాణాన్యపకటకజనపదాలబ్ధబహుపదార్థసార్థాను
భవాస్వాదితబ్రహ్మాండసుఖరసద్రోణికు లగు పౌరాణికులును, మృదుమధుర
మధుకణితానుసంహితబంధురప్రబంధోభయరచనాచమత్కార సుధారసధా
రాకిసలయితసకలరసికజనహృదయస్తంభరాజు లగుకవిరాజులును, దినపక్ష
మాసఋత్వయనవర్ష పరిమితసమయ సముచితశుభేతరశుభ హేతునవగ్రహాన
వద్రుమనిగ్రహానుగ్రహాగ్రహణవర్తితమతిస్ఫూర్తిమూర్తులగు మౌహూర్తికులు
ను, గర్ణరసాయనోదీర్ణ తానమానగానరసవిశేషనిశ్శేషదావితాత్మప్రసృప
హృదయ ప్రసన్నికాయకు లగుగాయకులును, జటులతరవారిధారాప్రధావి
తపరవాహినీకబంధబంధురమనోవృత్తు లగురాహుత్తులును, పరగండభైరవ
రాయగోపాలవైరివిఫాలాతిరేక బిరుదానవద్యగద్యపద్య హృద్యోచ్చారణజనిత
శ్రావక హృదయోత్సాహంబు లగువంది సందోహంబులును, దిగంత విశ్రాం
తరిపుధరాకాంత దంతావళాంకుశసమాననిరుపమానస్వనిత సంధాను లగుప్ర
ధానులును, గందర్పసౌందర్యధిక్కారతరుణలావణ్యశోభాకారులగుకుమారులు
ను, శృంగారరసరంగత్ప్రసంగతరంగసందోహాభంగ దృగ్జాలజాలకాకృష్టతరుణ
హృదయజలచరంబు లగువార సుందరీనికరంబులును, శేముషీవిశేషవిజితపదో
దరులగుసహోదరులును; వివిధశుభేతరాంధకార లోకబాంధవు లగు బాంధవు
లును, సకలేష్టాపూర్తకర్మహితు లగుపురోహితులును, బరివేష్టింపం గొలువు
న్న సమయంబున, నేనును మదీయాగ్రజుల యనుమతంబున సుఖాసీనుండ నై
యుండు నెడ శివకథాగోష్ఠి ప్రసంగంబున నన్ను నిరీక్షించి సభాసదు
లిట్లనిరి.

సీ. శంకరకవిసమరి • చదర్భాతిరీతియుఁ, గవిరాజసత్కళా • గౌరవంబు
శ్రీహర్షసాత్త్విక • స్థిరగుణమహిమంబు, స్తుతధనంజయునిని • ర్దోషతయును
శబ్దశాసనబహు • చాతురీవృత్తియు, సూతనార్యునిమహా • జానిరూఢి
యలవీరభద్రుని • యారభటిధ్వని, యమరేశ్వరునివిభ • వానుభావ

తే. ములు విచిత్రంబు లగుచుభా • సిల భవత్కృ,
కల్పితోభయభాషాధి • కప్రబంధ
సంఘములయందుఁగాంచభూ • జానిసుల్ల,
రడ్డిసత్కవిరాజ స • ర్వజ్ఞభోజ. 24

సీ. మున్ను నీయన్న ల • భ్యన్నతస్థితిఁగామి,
రెడ్డివర్యుఁడు నెల్ల • రెడ్డిమాళి
సూతసంహితయు నా • జోక్ బ్రహ్మోత్తర,
ఖండంబు లంది ర • ఖండపటిమ
నంతట నెల్లభూ • కాంతుండు వాసిష్ఠ,
లైంగధర్మము రామ • లింగమునకు
నంకితం బొనరించె • నంతకన్నను మున్నె,
నవరసాలంకార • వివిధశబ్ద

తే. చాతురీధ్వనిగుణపాక • శయ్యలలర,
వాసి కెక్కినషట్చక్ర • వర్తిసుకృతి
సర్థి శ్రీసిద్ధరామేశ్వ • రార్పణముగఁ,
జేసినాఁడవు నిను నుతిఁ • జేయవశమె. 25

క. శ్లేషకవి వీవు భాషా, శేషాహివి నీవుచంద్ర • శేఖరపూజా
భూషణుఁడ వీవు కవు ల, న్వేషించిన నవతునీకు నేరీధాత్రిన్. 26

మ. శివసంభాషిత సంస్కృతోజ్వలవచః • శ్రీగంధసంధర్భమా
శివధర్మోత్తర మాంధ్రకావ్యముగనై • చిత్రిం బొసంగించినాఁ
డవు మీయన్నకుఁ గామిరెడ్డికిని నే • డ్కల్ మీఱఁగా నంకితం
బవున ట్లిప్పుడు సిద్ధరామపతికు • న్యద్భంగి నర్పింపుమా. 27

క. అన విని నవు డే నెమ్మన, మున నెదగ భావించి కనక • మునకుఁ బరిమళం

చెనసినచందం బయ్యె న, టని యే నంగీకరించి • హర్షించితగన్. 28

మ. భువి మాయన్నగు కామిరెడ్డి కృపచేఁ • బోషించినాఁ
డు వెసంవారితృణంబు పాయు నని తో • డో సిద్ధరామార్పణం
బవు నంచున్ శివుఁడానతిచ్చినది మే • లౌనంచు బుద్ధిస్థితిన్
శివధర్మోత్సవ [illegible] సంకీర్తనముగాఁ • జేయంగ నేఁ బూనితిన్. 29

వ. అట్లంగీకరించి మదీయవంశావతారవర్ణనాభిముఖుండనై. 30

సీ. అక్షుద్రరుచిసమి • ద్వ్యగ్రహాసక్షత్ర, తారకల్ కుసుమసం • తతులు గాఁగ
భూర్భువస్స్వర్ముఖ్య • భూరిచతుర్దశ, భువనముల్ సత్ఫల • నివహములుగఁ
బ్రబలకూలంకషాం • భఃప్రపూరితసము, ద్రంబులు మకరంద • రసఝరులుగ
నబ్జజాద్రిపిపీలి • కాంతనానాజీవ, గణములు విహగాళి • కములు గాఁగ

తే. గరిమఁ గన్పట్టునలవిరా • ట్పురుషకల్ప
కంబు తత్పాదకమున నుర్వి • ఖ్యాతిసరణి
నుదయమై మించె విబుధస • న్మానవిభవ
నాలుగవజాతి పూర్ణసం • తానరీతి. 31

మ. తెలివిన్ రంజిలునట్టినాలుగవజా • తిన్ గోత్రసంఘంబులోఁ
బలఁ గల్గంగ మహాస్పదం బగుచు శుం • భద్వాహినీమండితో
జ్జ్వల మైతన్ ఘనలాశ్రయింపఁగను రే • వన్ పాకనాడన్వయం
బలఘుస్ఫూర్తి యశంబునొందె భువి క్షీ • రాంబోధిచంద్రంబునన్. 32

గీ. అట్టిపాక నాటి • యన్వయం బనెడుక్షీ
రాబ్ధియందు నుదయ • మై తనర్చెఁ
గల్పభూరుహంబు • కరణి రాచమగోత్ర
మెలమి ద్విజులకెల్ల • నిలయ మగుచు. 33

క. ఆరాచమళ్ళగోత్రమునం, ధీరవరేణ్యుండు స్వామి • నేఁ డుదయించెం
భూరమణకటక తేజో, రారాజన్మహిమఁ బురుష • రత్నం బగుచున్. 34

వ. అతండు. 35

సీ. గోత్రధైర్యపాథోధి • గోత్రవైభవరూఢి, మించినాఁ డిల్లుద్ధ • రించినాఁడు
ధర్మగుణఖ్యాతి • ధర్మదండసరీతిఁ, జెలగినాఁ డిలపైని • మొలఁగినాఁడు
మిత్రరక్షణబుద్ధి • మిత్రదీప్తిసమృద్ధిఁ, దాల్చినాఁ డాఢ్యతఁ • బొల్చినాఁడు
రమణీయతరకీర్తి • రమణీమదనమూర్తిఁ, దనరినాఁడు సుబుద్ధి • నొనరినాఁడు

తే. కుటిలచరవరపరివృఢ • ఘోరదంష్ట్రి, కఠినభూధరకర్కశ • కఠినదంతి
తతసుఖాభావభూసౌఖ్య • దాయిబాహు, దంతుఁడా కామినేఁ డుమా • ధవునిజోడు.

మ. ఎనయన్ సోమకులంబునందు భరతుం • డింపొంద జన్మించ నా
తని పేరం దగి భారతాన్వయము నాఁ • దళ్కొత్తు రీతిన్ శుభా
యిన మారాచమళగోత్రమందు జననం • బౌ కామినేఁ డంద నా
ఘను పేరం దగి కామి నేన్కుల మనం • గా మించె నుర్విస్థలిన్. 37

వ. తదీయసంతానపరంపరానుక్రమంబున. 38

ఆ. అట్టి కామినేని • యన్వయాంబుధియందు, గాచరెడ్డిచంద్రు • గతి జనించె
నతులితోదయాచ • లాస్త్రాద్రిమధ్యధా • త్రీలసత్కళావి • శాలుఁడగుచు. 39

మ. ఘనుఁ డా కాచనృపాలశేఖరుఁడు మున్ • గర్ణాటదేశంబునం
దున దుర్గాధిపతిత్వవైభవము దో • డ్తో గాంచి సుల్తానుపి
ల్పునఁ గృష్ణానది దాఁటి యామెనుకుబ • ల్దుర్గంబు క్రిందన్ జిరం
తన మాబిక్కనవోల నుండె నది యా • త్రస్థానరాజంబుగన్. 40

మ. చతురత్వంబున బిక్కనోలుపురిఁ గా • చారెడ్డి సిద్ధేశ్వరాం
చిత కారుణ్యకటాక్షవీక్షణముచేఁ • జెల్వొప్పఁ బాలించుచున్
సుతునిం గాంచెను రెడ్డిభూవిభుని న • స్తోకప్రభాశాలి నా
శతపత్రాక్షుఁడు మన్మథుం గనిన యో • జన్ దన్ బుధుల్ మెచ్చఁగన్. 41

మ. ఘనుఁ డా కాచయరెడ్డిభూవిభుఁడు రం • గద్భూమిభృత్సంగతుల్
దనరంగా సకలార్థిసస్యముల ను • ద్యద్ధారలం బొల్చున
త్యనుకంపారసవృష్టిఁ బ్రోచుచును దా • నాథ్యుండు నా సిద్ధరా
మనగాధీశగుణాబ్ధిఁ బొల్చె ఘనస • న్మానంబు దీపింపఁగన్. 42

ఆ. రాజకాచవిభుఁడు • రమ్యకళాస్ఫూర్తిఁ
బరఁగు దేచమాంబఁ • బరిణయించెఁ
గుముదబాంధవుండు • కువలయానందుఁడై
శ్యామఁ బరిణయించు • చందమునను. 43

క. ఆరాజానన దేచాం, బారమణీతటాకమవనిపైఁ గట్టించెన్
క్షీరాంబుధియో యనఁ దన, పేరం గనులాభివృద్ధిఁ బెంపు వహింపన్. 44

క. హరపాదపద్మభక్తియు, గురుభక్తియుఁ గలిగిమగని • కూరిమి తనకున్
నిరతంబు భూషణముగాఁ, దిర మొప్పఁగ వెలసెఁ • బార్వతీసతి యనఁగన్. 45

ఆ. అట్టిదేచమాంబ • యందు రెడ్డివిభుండు
గనియె మువురుసుతులఁ • గాచరెడ్డి
బుణ్యుఁ మల్లరెడ్డి • బొమ్మరెడ్డిఁ ద్రిమూర్తు
లట్లు శమకృపాజ • యంబు లలర. 46

సీ. రాజులిద్దరు సాటి • రమణీయసత్కళా, భోగసముజ్జ్వలాభోగములను
భీము లిద్దఱు ప్రతిభీమబాహావార్య, శాశ్వతమగుచు హై • శ్వర్యములను
రాము లిద్దఱు కవప్రకటితసత్కృపా, ప్రజ్ఞాప్రతిజ్ఞాన • భాగగతుల
నర్జును లిద్దఱు • నసమానమప్రతీ, పప్రతాపప్రభా • ప్రాభవముల
తే. ననఁగ నుతికెక్కి రీరెడ్లు • లవనియందు
రామకృష్ణులగతి బుధా • శ్రయులు మల్ల
రెడ్డిభూజానియును బొమ్మ • రెడ్డివిభుఁడు
మహిఁ బెంచంగ నన్యోన్య • మైత్రిమెఱయు. 47

క. వారల కగ్రజుఁడు మహో, దారుండా కాచరెడ్డి • తనరుం గరుణా
ధారాధరధారాఝర, సారామృతవర్ధితార్థి • సస్యోదయుఁడై

సీ. వెనఁ నొక్కతోయమే • యొసఁగి ముబ్బావరించి,
తెల తెలఁ బాఱును • జలధరంబు
తాను గళంకియై • తమ్ముల రశ్మియం
తయును జేకొనును సు • ధామరీచి
కువలయంబుల శ్రీలు • గొని కరంబులు సాఁచి,

యప్పాలుదీయఁ బ్ర • భాకరుండు
గాలావటించి వ • క్రగతి వర్తించుచు
విషము పుక్కిటఁ బెట్టు • విషధరుండు

తే. వాఁడు ఘనుఁడో వితర్కింప • వాఁడు రాజొ
వాఁడు మిత్రుఁడొ భోగియో • వాఁ డనింది
తప్రదానకళారుచి • ధర్మవాక్య
వృత్తి గలకాచరెడ్డీంద్రు • నెన్నుచోట. 49

క. ఆకాచరెడ్డిభూవిభుఁ, డాకల్పముగాఁ దదాగ • మాంచస్థితిపై
రై గాన్పించఁగ నిల్పెను, శ్రీకరభువనప్రసిద్ధిఁ జెన్నొందంగన్. 50

క. కాచారెడ్డిమహీశుఁడు, మాచాంబాసతి వరించె • మహనీయశ్రీ
ప్రాచుర్యగతులు వెలయఁగ, వాచావైఖరులబుధులు • వర్ణనసేయన్. 51

ఉ. భూమియొ తాల్మి నద్రివర • పుత్రియొ సత్కరుణానిరూఢి వా
గ్స్వామినియే మతిప్రతిభఁ • బద్మయొకల్మిని సత్కళాస్థితిన్
సోమునిరాణియే శచియొ • సుస్థిరవైభవలీల నెంచ నే
కామిను లీడు రెడ్డివిభు • కాచనృపాలునిమాచమాంబకున్. 52

క. ఆమాచాంబికయందు మ, హామహుఁ డగుకామిరెడ్డి యాత్మజుఁ గనియెన్
ధీమంతు నెల్లరెడ్డిని, శ్రీమానినియందు శౌరి • చిత్తజునిబలెన్. 53

సీ. ఇనపుత్త్రు నిల దాత • యనుచు నెంచిరి గాక
సగముదినం బిచ్చు • చాగమెంత
యమరభూజము త్యాగి • యనివచించిరి గాక
తా మాఱినుపడి యిచ్చు • దాన మెంత
యలమేఘుని వదాన్యుఁ • డనుచు బల్కిరి గాక
తాఁ దెల్లవాఱిచ్చు • త్యాగమెంత
వనజారి వితరణి • యనుచు నాడిరి గాక
యిచ్చి క్రమ్మఱఁ గొను • నీగి యెంత

తే. యనుచు నెవ్వేళ నొసఁగువాఁ • డగుట మాఱిన
పడక యాఁగసుటః కతుఁ దెల్ల • వాఱు వంట

ఋచ్చి మఱి పుచ్చుకొనకుంట • మెచ్చి యర్థు
లెల్ల రెడ్డీంద్రు వేఁడుదు • రెల్లయపుడు. 54

ఉ. హారపదభక్తిచే వెలయు • నాఢ్యుఁడు కాచయమల్లరెడ్డి దా
నరవిభవైకభూతిపటు • వాగ్రుచులన్ హసియించు నెప్పుడున్
హారిహాయసోమకాశవర • హంసుల దన్మహనీయ కీర్తియున్
హారిహాయసోమకాశవర • హంసులఁ దన్మహనీయకీర్తియున్. 55

ఆ. ఎల్లరెడ్డియందె ! హెచ్చనంగఁ బదార్థ, సృష్టిపాకరీతి • వృత్తులలర
బాలభారతప్రబంధకిరాతార్జు, నీయకృతులుకీర్తి • నివ్వటిల్ల

క. ఎల్లారెడ్డిమహీంద్రుఁడు, సల్లలిత గుణంబులందుశచియనఁ దగు నా
మల్లాంబఁ బెండ్లియైతా, ముల్లోకము లెఱుఁగ విభవముల విలసిల్లెన్. 57

సీ. నిలిపె నేభామిని • నిజచిత్తమున సిద్ధ
రామేశభక్తితి • రంబుగాఁగఁ
జెట్టె నేభామిని • ప్రేమతో నిరతాన్న
దానంబు తగఁ గన్న • తల్లికరణిఁ
బ్రబలెనే కలకంఠి • పతిభక్తిచే నరుం
ధతిఁ బోలి తనదుబాం • ధవులు మెచ్చఁ
దనరె నేభామిని • యనిశంబుఁ • దనతోడి
కాంతలు మిక్కిలి • గారవింప
తే. రామమాత్రయె కరుణాభి • రామ సత్య
ధర్మ గుణసీమ పద్మనే • త్రాలలామ
యారఁ దెల్లక్షితీంద్రున • ర్థాంగలక్ష్మి
సల్లలితవాక్యసకురుంబ • మల్లమాంబ. 58

మ. వనజాధీశ్వరుఁ డెల్లరెడ్డిమణి దా • మల్లాంబయం దాఢ్యులం
గనియెన్ మువ్వుర నాత్మసంభవుల జ్యేష్ఠం గన్నరెడ్డీంద్రు స
న్మనుఁ గాచక్షితినాథుఁ బర్వతమహీ • జానిన్ మహాప్రాభవం
బారంగ బ్రహ్మముమైత్రిచేఁ బ్రకృతియం • దుద్యద్గుణంబుల్ బలెన్. 59

చ. కర మరుదారబుద్ధి నల • కన్నమహీరమణుండు సత్కృపా
నరణిని గాచభూరమణు • శాలియు భవ్యవిభూతి సత్కళా

స్ఫురణను బర్వతేశ్వరుఁడుఁ • బొల్చు వహించుతురు ముప్పురిద్ధరన్
వరబుధపోషణప్రకట • వైభవు లైనత్రిమూర్తులో యనన్. 60

వ. అందు. 61

శా. కన్నారెడ్డియుఁ బర్వతేంద్రుఁడును రం • గచ్ఛౌర్యదృప్యద్భుజా
సన్నద్ధోద్ధతమండలాగ్రపవిత్రీ • క్ష్ణస్ఫారధారావిని
ర్భిన్నారాతిధరాధినాథధరణీ • భృత్పక్షసందోహులై
యన్నాదమ్ములు రామలక్ష్మణుల నె • య్యం బంది రయ్యిద్ధరన్. 62

ఆ. కన్నరెడ్డి కాచ • ఘనుఁడు పర్వతరెడ్డి
యనెడు దివ్యరత్న • హారమునకు
కాచరెడ్డి నాయ • కమణి యై తల్లిదం
డ్రులకు రవణ మనఁగ • జెలఁగు రుచుల. 63

సీ. సిద్ధరామేశ్వర • శ్రీపదాబ్జములకు, మదభృంగ మెవ్వాని • మానసంబు
శ్రీమద్దిశాంగనా • సీమంత సరణికిఁ, జేరుచుక్కెవ్వాని • చారుకీర్తి
యఖిలార్థి దైన్యగా • ఢాంధకారమున కె, వ్వానిత్యాగము • చండభానుబింబ
మభియాతిధాత్రీధ • రాద్రిసంఘముల కె, వ్వాని కౌక్షేయంబు • వజ్రధార

తే. యతఁడు పొగడొందు లాటక • ర్ణాటభోజ
చోళ నేపాలగౌళపాం • చాలభూప
మణిసభలయందు దేశాహి • మాత్రుఁడే మ
దీయజనకుండు కాచరె • డ్డీశ్వరుండు. 64

శా. భూనాథేంద్రుఁడు పుణ్యమూర్తియగుచుం • బొల్పొందుకాచక్షమా
జానిన్ శేషుఁడనంగవచ్చు జను లా • స్వారాజటం బ్రేనిగో
త్రానూనావనరీతి గూడ దది య • బ్లైనన్ సమానత్వముం
బూనుంగ ప్రతిభావిశేషత మహా • భోగోపయోగస్థితిన్. 65

సీ. శ్రీశంభునిత్యాభి • షేకపూజాసక్త, భావశుద్ధుల గణా • పాలుఁ డనఁగ
బహువిధనైవేద్య • పాకసమర్పణ, స్ఫూర్తిచేఁ గరికాల • చోడుఁ డనఁగ
రుద్రాక్ష ముఖశంభు • ముద్రాజపధ్యాన, రక్తిచే శానమ • రా జనంగ
హరభక్తబహువాంఛి • తార్థవిశ్రాణనా, రూఢిచే బసవేశ్వ • రుం డనంగ

సీ. కలదు వేదెడ్డి వీరశై • వాగ్ధుర్యుఁ డగుచు, నతఁడు సర్వంసహాసుప• ర్వాఖ్యశితప్ర
ాఖిల... తాన్న దానస • త్యప్రతిజ్ఞుఁ, డెల్లవిభుకాచ రెడ్డిభూ • వల్లభుండు. 66

సీ. ... భారతి యని • కందు డిందఁగ మోది
శశికిం గళాపాస్త్రి • సరణి దెలుపు
... స్థవి యని • ముందె చెక్కిలిగొట్టి
కవిగజాంకుశ మింద్ర • కరికిఁ జూపుఁ
... బెక్కుముఖములు • ననుచు గురుల్ వట్టి
భాష కలంకార • భంగి నేర్పుఁ
...ములు ... యని • వెనుకోక గ్రక్కొని
హలికి హలాయుధం • బెలమిఁ గఱపు

తే. ... ప్రోలిపు• రాధినాథ, కామినేనెల్లరెడ్డీంద్రు • కాచిరెడ్డి
ధా...కాంతుసత్కీర్తి • వారిజాక్షి, ముజ్జగంబులకు నుదాన• యోజ్జయగుచు. 67

చ. హిమ... ధైర్యధుర్యుఁడగు• నెల్లయ కాచనృపాలకల్పభూ
...మున సముద్భవించె నతి• సాంద్రయశఃశలశాబ్ధి యెచ్చటం
...నుమున గారణంబునను • గార్యము సంభవ మయ్యెఁ గాని కా
...మునను గారణం బుదయ • మ...న్నో ధాత్రిని దెంతచిత్రమో. 68

ఉ. ఆడినమాట లెల్లను శి•లాక్షరముల్ శివభక్తి నెమ్మదిన్
వీడదు స్వప్నమందునను • విత్తము సద్వ్యయ మాచరించుఁ దాఁ
...డఁడు దుష్టవర్తనులఁ• గోరఁడొకప్పుడు నన్యకాంతలన్
వేడుకఁ గాచరెడ్డి పృథి•వీవరుఁ డెంచ మనుష్యమాత్రుఁడే. 69

క. ఆకాచిరెడ్డి తిప్పాం, బాకాంతామణి వరించెఁ బాతివ్రత్య
శ్రీకలితశుభగుణప్రక, రైకోజ్జ్వల నత్రిమాని • యనసూయబలెన్, 70

సీ. తలఁడిరికిఁ బతిసే • తం బాకించక లేదు
పట్టిగహ్వారమె గ • న్పట్టు ననుచుఁ
...మ్ముఁడు భీతిచే • తను లక్ష్మి పుట్టింటి
వారిలోపలఁ బోయి • దూరె ననుచుఁ
బతి యన్యకాంతపై • బత్తి మిక్కిలికల్గి
హెచ్చుగా శిరసా వహించె ననుచుఁ

దనయుఁడు గోత్రభే • దముఁ జేసియును బుణ్య
జనుల హింసింపఁడూ • కొనియె ననుచుఁ

తే. దండ్రి దమ్మునిఁ బెనిమిటిఁ • దనయు డించి
పార్వతీకాంత యేతెంచి • పరవధూప
రాఙ్ముఖుం డగుశ్రీకాచ • రడ్డిరాజ
మౌళిసతి తిప్పమాంబ యై • శ్రీలఁ దనరె. 71

సీ. కాళేశ్వరునిభక్తిఁ • గనుఁగొని పూజించె, గోదావరీనదిఁ • గ్రుంకులిడియె
శ్రీశైలనాథు వీక్షించి సేవయొనర్చెఁ • గృష్ణానదీస్నాన • మెలమిఁ జేసెఁ
బ్రతిభ ధర్మపురీశ • రామేశ్వరులఁగాంచె, సంగమేశ్వరుపదా • ర్చన మొనర్చె
సిద్ధరామేశుఁ బ్రసిద్ధంబుగాఁ గొల్చె, గురులింగనాథుఁ • గురు భజించెఁ

తే. గాంతమాత్రంబె భువనవి • ఖ్యాతి సకల, ధర్మమర్మ పరిజ్ఞాన • దాననిపుణ
తావిడంబ యనంగను • దగుమదీయ, జనని తిప్పాంబ సత్యవా • చాకదంబ. 72

ఉ. కంతునికాంతయుం గమల • గర్భునికాంతయు విష్ణుకాంత భూ
కాంత సురాధినాయకుని • కాంతయుఁ రూపవచోనిరూఢులన్
శాంతతఁ దాల్మివైభవని • శాంతత నెల్లయ కాచిరెడ్డిభూ
కాంతునితిప్పమాంబకును • గాంతలు వీరలె సాటియెంచినన్. 73

క. ఆనారీమణి తిప్పాం, బానలినదళాక్షియందుఁ • బ్రభుకాచక్ష్మా
జానిప్రధానుల నృపస, న్మానులఁ గా సుతుల మమ్మ • నలువురఁ గనియెన్.

సీ. అలరితమ్ముల తేజ • మడఁచనిరాజులు, కువలయవిస్ఫూర్తిఁ • గొననియినులు
కననుబ్బ్రసుక్కలూ • ననివాహినీపతుల్, తమవారి విడువక • తనరుఘనులు
వినరింపఁ బతుముల్ • విడనిభూభర్తలు, కడుగోత్రవైరులు • గానిజిష్ణు
లుగ్రమైత్రి ఘటింప • కుండెడుఘనదులు, కుటిలవర్తనము గై • కొనని భోగు

తే. లనుచు బుధులు నిరంతరం • బభినుతింప
ఘనుఁడు జంగమరెడ్డియుఁ • గామిరెడ్డి
యెల్లరెడ్డి నృపాలుండు • నల్లరెడ్డి
యైనయేనును వెలసితి • మవనియందు. 75

ఆ. ప్రాకునగజుండు • మహనీయ సత్కళా, జనితకీర్తిసాంద్ర • చంద్రికాప్రి

పూరికీర్తిస్ఫురాది • భువనమందు జంగము, రడ్డిచంద్రుం డలరు • రాజసమున. 76

సీ. తమ్ముల కెక్కుఁగాఁ • దలపు చుండెడిరాజు, సత్కళాలీలల • సాటియగునె
యప్రతిష్ఠ వహించు•నట్టిఘనుడు దాన, మార్గంబునకును సం•మానుఁ డగునె
కాఠిన్యగుణముచేఁ•గ్రాలెడుభూభృత్తు, సారధైర్యంబున • సదృశ్యుఁ డగునె
కువలయ తేజంబు • గ్రుంగుచుండునినుండు, తులకించు దీప్తి చేఁ•దుల్యుఁ డగునె

తే. తమ్ములను బోలుచుకళ గల్గి • తా బ్రతిష్ఠ
దాత యైమించి మార్దవ • ధైర్యపటిమ
వెలసి కువలయ మలరించు • విరళదీప్తిఁ
బ్రబలు జంగమరెడ్డిభూ • పాలుతోడ. 77

సీ. హరుఁడు దైవం బని • యాత్మలోపలఁ గొల్చుఁ
గొలువఁడు పరదైవ • ములను బూని
హరుమంత్రమే మంత్ర • మనుచు వితర్కించుఁ
దర్కింపఁ డితరమం • త్రములు మదిని
హరభక్తులే ధన్యు • లనుచును భజియించు
భజియింపఁ జనుఁ డన్య • భక్తజనుల
హరశాస్త్రములె నిశ్చ • యము లటంచు విను
వినఁ డన్యశాస్త్రముల్ • వీను లొగ్గి

తే. యతఁడు చౌదరిమాత్రుండె • యాదిమప్ర
మథుఁ డనంగను మించె భూ • మండలమున
బరమశైవాగమజ్ఞాన • పరుఁడు బిక్క
నోలి జంగమరెడ్డి భూ • పాలమౌళి, 78

ఉ. జానుగఁ గాచభూవిభుని • జంగమరెడ్డిప్రదీప్తి దానస
న్మానబలప్రతాపకరు • ణారసరూపవిభూతులన్ రవిన్
వానితనూజు వానిపతి వానిసుపుత్రుని వానిసోదరున్
వానిమఱంది వానిసుతు • వానివిరోధిని బోలు నెప్పుడున్. 79

సీ. కఱకంఠుకంఠంబు • కప్పు కప్పుటె కాదు, ప్రబలజటాచ్ఛటా ప్రభలుఁ గప్పు
వాణిచేఁ దులకించు•వీణెఁ గప్పటగాదు, గొప్పయొప్పులఁ గొప్పు • గప్పుఁ గప్పుఁ
గలశాబ్ధి హరిమేని•కప్పుఁ గప్పుటె కాదు, భుజగపుంగవునిమూ•పులను గప్పుఁ
గగనమార్గమునించు • కప్పు కప్పుటె కాదు చందురులోనున్న • కందుఁ గప్పు

తే. నారబిక్కనవోలిపు • రాధినాథ, కాచభూపాలజంగమ • క్ష్మావరేణ్య
పటునిరాఘాటదిక్తట•స్ఫారభూరి, తరళయశశ్చంద్రికాసాంద్ర•ధవళితాంబు 80

చ. పరసతు లెల్ల సోదరులు • పల్కిన పల్కులు రామబాణముల్
నరపతు లెల్లఁ జుట్టములు • నందను లెల్ల మహీధురంధరుల్
పరనృపు లెల్ల సేవకులు • భగ్గునిభక్తులు • మిత్రవర్గముల్
సరసగుణాఢ్యుఁడై వెలయు • జంగమభూపవరేణ్య కొప్పుగన్. 81

క. జంగమరెడ్డినృపాలుని• యంగన యెల్లాంబలక్ష్మి • యనఁగాఁ దగి యా
య్యంగజునిఁ గాచరెడ్డిధృ, తిం గనెఁ బురుషోత్తముఁడు పతియగుకతమునన్. 82

సీ. కన్య లీడాదు రే• కఱకంఠునామేన్ను, గిరికొన్న పార్వతీ • కన్య గాక
కాంత లీడాదు రే • కంజాక్షువక్షంబు, ఘనత కెక్కినరమా • కాంత గాక
భామలు సాటియే • పతిమాట దాఁటక, భాసిల్లుభారతీ • భామ గాక
రమణులు ప్రతియె శ్రీ•రమణీయరూపవి,భ్రమములు గలరతీ • రమణి గాక

తే. పతిహితంబును మగనిపై • భక్తిఖవుని
చెలిమి కాంతునిపైఁ బూర్మి • కలిగి వెలయు
కాచవిభుజంగమక్ష్మా • కాంతమాళి
రామ యభిరామ యెల్లమాంబ • భామిణీకిన్. 83

చ. అయుతము లైన నర్థులకు • నన్నము పెట్టెడిచోట నన్నపూ
ర్ణయె తిర మైనతాల్మిని ధ • రాసతియే మృదువాక్యముల్ మహా
నయమునఁ బల్కుచో నజుని • నాతియె యంగనమాత్ర లాశుభా
న్వయుఁ డగుజంగమప్రభుని • వల్లభ యెల్లమ గారు ధారుణిన్. 84

క. ఘనుఁ డగుజంగమరెడ్డికి, ననుజుఁడు శ్రీకామిరెడ్డి • యవనిను రాశీ
రనవరతజనితబహువిధ, వినుతతుభైశ్వర్యములను • వెలయున్ ధరణిన్. 85

సీ. పట్టినాఁ డే రెడ్డి • భక్తిఁ జిత్తంబులో, సిద్ధేశపాదరా • జీవయుగము
కట్టినాఁ డే రెడ్డి • కలితార్థులను, బ్రోవఁ గరకంజమున దాన•కంకణంబు
పెట్టినాఁ డే రెడ్డి•బిక్కనోల్పురి నన్న, సత్రంబు సోమవా•సరమునందు
కొట్టినాఁ డే రెడ్డి • కుటిలశాత్రవమహీ, పాలజాలమ్ములు గ • గ్గోలుపడఁగ

తే. ...డు దేశాహిమాత్రుఁడే • యహితభయద
పటునిరాఘాటధాటికా • చటులపటహ
ఘటిత భేరీధణంధణా • ర్భటిహతాభరి
పా... శ్రీకామిరెడ్డి నృ • పాలమౌళి. 86

ఉ. కరనిధి చంద్రురాకకును • సంతసమందుచు నుబ్బుచుండఁ ద
త్పరసతు లౌసదుల్ కడుము • దంబునఁ బొంగుచునుండు బిక్కనోల్
పురమణి కామిరెడ్డిమణి • భూరినిరంతరదానవారివి
స్ఫురణలఁ జేసి యట్లయగుఁ • బోవివరంపఁ బతివ్రతౌచితుల్. 87

సీ. మోము చంద్రుఁడు సితాం • బుజములు కన్నులు
కరపదంబులు శర • ద్ఘనము కొప్పు
...మ్ము శంఖమ్ము కుచం • బులు హిమరజతాద్రు
లలభుజంబులు బిసం • బులు సురేంద్ర
హస్తిమస్తముకటి • యహిపతి నూఁగారు
మల్లెమొగ్గలు పండ్లు • మందహాస
ములు వెన్నెలల్ హార • ములు తారకావళుల్
మిన్నువాకయ కోక • యన్నము సుధ

తే. పలుకుపూబోఁడి చెలికత్తె • పాలకడలి
మానికియుచ్చైఃశ్రవంబు వా • హనము రమ్య
కామినేని కులాఢ్యుండు • కాచవిభుని
కామిరెడ్డీంద్రు కీర్తికాం • తామణికిని. 88

సీ. పాతాళముననుండు • ఫణిరాజుచూపుల, బెళుకులనమృతంబుఁ • జిలికి కడిగె
బలభద్రుమైలదుప్పటముదా విడిపించి, మొలఁగట్టవలిపట్టు • వలువయొసఁగెఁ
జందురులో నున్న • కందుడిందగవెసఁ, గప్పురం బెనయుశ్రీ • గంధ మలఁదె
భారతి కొప్పుపైఁ • బారిజాతప్రసూ, నంబులఁ దగుసూన • కంచు గట్టె

తే. నాంబికకునవోలిపు • రాధినాథ • కాచభూపాలనందన • కామిరెడ్డి
ధారుణీనాథ సప్తసం • తానదాన, జనిత సత్కీర్తిసైరంధ్రి • జగములందు. 89

సీ. తనగురూత్తము పేర • జనకుని పేరను, దనయన్న పేరను • దనదు పేరఁ
దమ్ముల పేరను • దనయు పేరిటఁ దల్లి, పేరను సోదరి • పేర భార్య

పేర మతిఁదలిఁ పేరను లింగాపు, రంబును గాచాపు రంబు జంగ
మారెడ్డిపురము గాఁ మారెడ్డి యనునెల్ల, రెడ్డిపేటయు నల్లఁ రెడ్డి కామి

తే. రడిపేఁటలు దిప్పాపు రంబు సిరులఁ
బొదలు లింగాపురంబును బోతసాని
పల్లెయును మించఁ గట్టించె భవ్యకీర్తి
ప్రబలు మాయన్న శ్రీకామి రడ్డి ఘనుఁడు. 90

సీ. స్థిరహంస ముఖ్యస ద్విజరాజధామంబు, లమృతాభిరామంబు లై తనర్చి
ప్రస్ఫురత్కువలయ పద్మానుకూలంబు, లధికవిశాలంబు లై చెలంగి
కమఠమీనాద్వివాః గ్రహసముద్వేలంబు, లచలాలవాలంబు లై యెసంగి
ఫలపుష్పయుతకల్పఁపాదపజనకంబు, లతులితఘనకంబు లై పొసంగి

తే. ప్రబలగంభీరతాభాసు రంబు లగుచు
డంబు మీఱినరత్నాక రంబు లనఁగ
గరిమఁ జూపట్టుఁ గాచయ కామిరెడ్డి
ఘనుఁడు కట్టించుబహుతటా కంబు లవని. 91

చ. అనయము కామిరెడ్డిమణి యాతతకీర్తులు మింటఁ బర్వినం
గని సరవిఁ నభస్తటిని గాచసుధాంబుధి పొంగి వచ్చెనే
యని రవి నోడఁజేసిరొ విఁయద్గమనంబున కట్లు గాక యు
న్నను వివరింపఁ దత్తరణి నామము మిత్రున కేలగల్గెడిఁ. 92

సీ. నాకాధిపతికి నం దన మొక్కటియె కాక
వర్ణించినను బెక్కు వనము లేవి
ధనదున కెంచఁజై త్రరథ మొక్కటె గాక
వాటంబు లగుపెక్కు తోఁట లేవి
రవితనూజునకు మ ధువన మొక్కటె గాక
పరికింప నుద్యాన వనము లేవి
నారాయణునకు బృం దావనం బొక్కటే
కాక నారామములఁ గాంచ నేవి

తే. యనుచుఁ దర్కించి కాచభూ జనవరేణ్యుఁ
గామరడ్డి క్షమాపాల ఘనుఁడు నిల్పె

నేలమీ నూరూరఁ బూవుఁదోఁ • టలును వ
వేలు లతీలు కోట్లు న్న • పాలు లెంచఁ

సీ. హరునివింటికి నారి • యైనట్టిదానికేఁ, దానారియై యొ
దనవారిలోపలఁ • దన మొగంబు ముడుంచు, కొనువాని
గాఢిన్యమువహించు • గతి లేనివానితోఁ, గాపురం బొ
గడు మోరత్రోపుచే • సెడుకొమ్ముకానితోఁ, బొందుగ

తే. భోగి కమఠాద్రి కిటుల సం • యోగభోగ
సరణి గాదని కాచభూ • జానికామ
రడ్డిమణిభుజసీమ భూ • రమణి నిలచెఁ
దిరముగా సర్వభోగముల్ • పరిఢవిల్ల.

సీ. శోధించి వినుతింప • సోమనాథన బాణ, బాణసోమనాథ
గురుతుగా వివరింప • గోపభార్గవ రామ, రామభార్గవగ
యరయ వివేకింప • హంసనారదశిష్య, శిష్యనారదహంస
తెరిగింపఁ బరికింప • ధర్మపర్వతరాజ, రాజపర్వతధర్మ •

తే. తనదుతత్త్వగుణంబులు • తనకుఁ గలుగ
భవ్యసులతాను మహమదు • పాదుషాహ
లబ్ధభూషణలలితప • ల్యంకికాత
పత్త్రచామర సామ్రాజ్య • భరిత విభవ
రమ్యగుణశాలి శ్రీకామ • రడ్డిమౌళి.

క. కామారెడ్డిక్షితిపతి, రామామణి లింగమాంబ • రమణ
స్తోమాభిరామకళలన్, శ్యామా రమణీలలామ • మనగ

సీ. తనతండ్రి హెచ్చుగాఁ • దనవారిఁ బోషించి
తలచుగా విషము వి • దల్చుచోఁ
తమ్ముఁడు బుధులకు తనకళలం దిచ్చి
వొంగి తానుఁ గృశియింపు • చు
పురుషోత్తమసూర్తిఁ • బురుషుండు విహరించు
ధృతిఁ బుణ్యజనుల మ • ర్దించుచుఁ
కొడుకు మాధవభక్తి • విడువక వర్తించుఁ
బలువేల్పులకు నెగ్గు • తలచుచుఁ

తే. యనుచు సిరి,సద్గుణము తండ్రి • కాత్మసోద
రునకుఁ గళమించు దానంబుఁ • బెనిమిటికిని
బుణ్యజనపోషణము శంభు • పూజ సుతుల
కగు నటని కామిరడ్డిలిం • గాంబ యయ్యె. 97

ఉ. పత్యనురక్తి మాఱుఁగఁ బ్రి • భాకరుజో డగుకామిరెడ్డిసాం
గత్యమునఁ మదద్వరద • గామినిలింగమగారు వేడ నా
సత్యసురూపవైభవులఁ • జారుసదాశివలింగమూర్తులఁ
సత్యముతోడుగా మహిఁ బ్రశస్తివహించును బుణ్యసంజ్ఞమై. 98

సీ. అతిథివర్గంబుల • కరసిప్రత్యహము మృష్టాన్నముల్ వెట్టుచో • నన్నపూర్ణ
కవిగాయకవ్రాత • వివిధేప్సితార్థముల్, గడువేడ్కనొసఁగుచోఁ • గల్పలతిక
హితబంధుజనపురో • హితవిజాశ్రితపాళి, రక్షించుచో సుర • రాజసురభి
శ్రీసదాశివపాద • సేవావిధానంబు, నవరించుచో హిమ • శైలకన్య

తే. తాల్మి వివరింప రెండవ • ధరణికాంత
పతిహితమున సాధ్వాదరుం • ధతి యనంగ
గరిమఁ గనుపట్టు దిక్కనోల్ • కామిరెడ్డి
యతివ లింగాంబ ధర్మగు • ణావలంబ. 99

క. చతురుండు కామిరెడ్డి, క్షితిపతి యనుజుండు చంద్ర • శేఖరపూజా
సతతధ్యానపరాయణుఁ, డతు స్థితి నెల్లరెడ్డి • యలరెఁ ధరణిఁ. 100

సీ. విలసిల్లు నేరెడ్డి • విషమాంబకస్ఫూర్తి భూతిచే సౌందర్య • రీతిచేతఁ
గొమరొప్పు నేరెడ్డి • గోత్రభేదనరూఢి, మహిమచే విభవసం • స్మహముచేత
క్షితి మించు నేరెడ్డి • గీష్పతిప్రౌఢిమ, బుద్ధిచే నీతిప్ర • సిద్ధిచేత
రంజిల్లు నేరెడ్డి • ప్రబలార్జునఖ్యాతి, రణముచే సత్వధా • రణముచేత

తే. నతఁడు చెన్నొందువిశ్వంభ • రాధినాథ
బంధురాస్థాన శుంభత్ప్ర • బంధసత్క
వీంద్రజిహ్వాగ్రనృత్యన • మిత్థసుగుణ
పాళి కాచయ యెల్లభూ • పాలమాళి. 101

సీ. ఇందునిలోఁ గందు • కిత్సంజ్ఞ గావించి, వినువాకతను నభివృద్ధి చూపి
పాలమున్నిటికిఁ • బ్రకృతిభావము చెప్పి, బలునికిఁ బూర్వరూ • పంబు దెల్పి

[illegible]రాణివేణిపై • నాదేశమై నిల్చి • యహిరాజునకును బ్ర • త్యయము నేర్పి
[illegible]ము రాజ మౌళికిఁ • బరఁగూప మొసఁగించి, స్వర్ధునిపై సను • స్వార ముసిడి

తే. కామి నేనికులాధీశ • కాచరెడ్డి
వసుమతీనాథు నెల్లభూ • వరునిధవళ
సాంద్రతరకీర్తి భామినుల్ • శబ్దశాస్త్రి
సరణు లందండ తెలుపుచు • జగతి నుండె. 102

ఉ. ఏర వనావనీశ? పని • యేమి సురేశ్వర? నేఁడు కల్పక
ద్రుమ...పుష్పములు దొరుఁగు • కారణ మేమి? సహస్రనేత్ర వి
ధారుణి నెల్లరెడ్డిఘను • దానగతుల్ విని యద్భుతంబు గం
దారు శిరంబు లూఁచినక • తంబున రాలెను జిత్తగింపవే. 103

సీ. స్వాంతక్షేత్రాచ్ఛ్రో • మంతయు వశముగాఁ, బాపకోపతృణంబుఁ • బాఱ దున్ని
జ్ఞానసుజ్ఞానబీ • జంబులు వెదపెట్టి, సద్గురుకరుణార • సంబు నించి
యసృతాళివర్గంబు • లనెడుకలుపు దీసి, వరగుణజనులఁగా • వలులఁ బెట్టి
సిద్ధరామేశ్వర • సిద్ధపూజ ఫలింప సుకృతధాన్యంబు రా • సులుగఁ జేసె

తే. నౌర బిక్కనవోలిపు • రాధినాథ
కాచవిభు నెల్లరడ్డిభూ • కాంతుఁ డెలమి
భవ్యసుల్తాన్ మహమ్మదు • పాదుషాహి
కలములోపలఁ గన నింత • కాఁపు గలఁడె. 104

సీ. శ్రీమహేశ్వరభక్తి • చిత్తుఁ డౌటయె కాదు, సకలపురాణవి • జ్ఞానశాలి
సకలపురాణవి • జ్ఞాని యౌటయె కాదు, ఘనతరదానవి • ఖ్యాతమూర్తి
ఘనతరదానవి • ఖ్యాతుఁ డౌటయె కాదు, సాహిత్య సౌహిత్య • చతురవర్తి
సాహిత్య సౌహిత్య • చతురుఁ డౌటయె కాదు, సలలిత కవితావి • శారదుండు

తే. ననుచు నుతి కెక్కె సకలదే • శాధిరాజ
రాజదాస్థానములయందుఁ • బ్రౌఢి మెఱసి
కామినేని కులాంభోధి • కల్పశాఖి
యెల్లరడ్డి వసుంధరా • వల్లభుండు. 105

క. ఎల్లారెడ్డి నరేశ్వరు, నిల్లాలాపోచమాంబ • యెన్నిక కెక్కున్
వాల్లభ్యమహిమ గంగా, కల్లోలిని యనఁగ భువన • గణ్యస్ఫురణన్. 106

సీ. మఱికల్మి శ్రీకాంత • మతి భారతీకాంత
పుడమి నెల్లారెడ్డి • పోచమాంబ
తాల్మిని భూకాంత • దయను శచీకాంత
పోల్ప నెల్లారెడ్డి • పోచమాంబ
రూపున రతికాంత • రుచిని సంజ్ఞాకాంత
పొసగ నెల్లారెడ్డి • పోచమాంబ
కళను శ్యామాకాంత • ఘనత సుమాకాంత
పోలుచు నెల్లారెడ్డి • పోచమాంబ

తే. శౌరి లోకేశుఁడును దాన • వారి విష్ణుఁ
డసమశరుఁడును మిత్రుండు • నట్టిరాజు
రాజశేఖరుఁ డగునెల్ల • రడ్డిరాణి
భూరిసద్గుణనికురుంబ • పోచమాంబ. 107

చ. హరపదభక్తియుక్ మగని • యానతి మీఱమి • బంధురక్షణ
స్ఫురణయు నిందుతాల్మియును • బుద్ధియు నన్నముఁ బెట్టుమార్గముం
గరుణయుఁ గల్గిమించు నిల • కాంతలలోపల నెల్లరెడ్డిభూ
వరుసతి పోచమాంబ మృదు•వాక్యకదంబ నయాగజాంబయై, 108

మ. అనసూయాసతి యత్రివల్లభశిద • త్త్రాత్రేయదూర్వాసులం
గనుచందంబునఁ బోచమాంబ యెనయం • గా నెల్లరెడ్డీంద్రుచే
తను ధన్యుం డగువిశ్వనాథనృపు వం • తేక ముత్తమశ్మాధవుల్
జినకామక్షితినాథుఁ గాంచి సిరులం • జెన్నొందు నుర్వీస్థలిన్, 109

వ. ఇవ్విధంబున నాచంద్ర తారకంబుగ వర్ధిల్ల మద్వంశావతారంబు విస్తారంబుగ నభివర్ణించి మద్వంశరక్షణుం డగుసిద్ధరామేశ్వరస్వాముల మత్ర్పబంధంబునకు నాయకునిఁగా ననుసంధింపం దలంచి యభినుతించెద. 110

సీ. అరుగకుండెడినట్టి • యరద మయ్యరదంబు
వెస మోచి యున్నట్టి • విల్లు విల్లు
చుట్టు దిమ్మరునట్టి • చక్రముల్ చక్రముల్
నమరుచిల్వల దొర • నారి నారి
కొడిఁది దాయాది యా • కరికరి తగ మోయు
చరియించు చున్నట్టి • శరము శరము

చతురత్వమునఁ గన్న, సారథి సారథి
చదువు లశ్వములుగాఁ • బొదలుఁ బొదలు

తే. నెలమి బలమునఁ జలమునఁ • గెలిచినాఁడ
వయ్య మిత్రపౌఢిమన్నుతుల్ • చెయ్యఁ బోలె
నంబు మహాగర్భునకు నైన • హరికి నైన
నాశధవళాంగ సిద్ధరా • మేశలింగ. 112

సీ. ఒకపోల నత్రినేత్రోద్భవాంచితరేఖ, యొక్కప్రక్కముత్యాల • నొనరుసేస
యొకక్రేవ దేవనా • యకలోకవాహిని, యొకచెంతఫుల్లికా • ప్రకరదామ
మొకదండఁ బుండరీ • కోజ్వలాజినఖండ, మొకపజ్జ వెన్నెల • నొరయువలువ
యొకదారి మారత•నూద్భవాద్భుతభూతి, యొకవంకఁ జందన • ప్రకటపంక

తే. మలరునీయర్ధనారీశ్వ • రైకవేష
మాత్మలో నిల్పి భావింతు • సహారహంబు
కరధృతకురంగవృషభేంద్ర • వరతురంగ
శ్రీశివిమతాంగ సిద్ధరా • మేశలింగ. 112

షష్ఠ్యంతములు

క. ఈదృగ్విధవివిధగుణ, హాదిమర్యాభునకుఁ గామిరెడ్డికృతశ్రీ
మేదురవైభవనిహితా, హ్లాదితపరపూరితోల్ల • లద్భాభునకున్. 113

క. శరణాగతహితకరుణా, భరణునకుం గామిరెడ్డి • పరిచితఘనా
పరిణాగారవిహరణ, స్ఫురణునకు భువనభవన • బుధశరణునకున్. 114

క. మిత్రసుధాకరపావక, నేత్రునకును రెడ్డి • నృపహృదయవనీ
చైత్రునకును గేహీకృత, గోత్రునకును దేవతారి • కులజైత్రునకున్. 115

క. హేమాద్రివిహారునకును, గామారెడ్డిక్షితీశ • కల్పితవిలస
త్సోమదివసాన్నసత్రను, ధామితనైవేద్యమద్ర • సాహాయునకున్ 117

క. రంగత్కామారెడ్డిప, రేంగితగస్వాంతజలజ • భృంగంబునకున్
శృంగారోజ్జ్వలగిరిజా, లింగన సుఖసిద్ధరామ • లింగంబునకున్ 118

వ. సద్భక్తిసమర్పితంబు గా నా యొనర్పం బూనినశివధర్మోత్తరం బనుమహా ప్రబంధోత్తమంబునకుం గథాక్రమం బెట్టి దనిన. 119

కథాప్రారంభము



ఉ. తారకశైల మందిరునిఁ • దారకనామునిశాటదర్పసం
హారుని దేవతావనవి • హారునిదీపితచాపనైపుణో
దారునిఁ గ్రౌంచపర్వతవి • దారుని దారుణపాపదూరునిన్
మారుని వైరి గాంచినకు • మారుఁ గుమారునిఁ గాంచువేడుకన్.

సీ. అభ్రంకషం బైన • యలవింధ్య శైలంబు
గ్రుంగఁ ద్రొక్కినముని • పుంగవుండు
కడిమిని జలరాశి • పుడిసెడు లోనికిఁ
దగ గ్రహించినజడ • దారి ఱేడు
నాకంబునకుఁ నేఁగు • నహుషభూపతియహం
కృతి గుంచి మించిన • ఋషివరుండు
కడుపులోపలఁ జొచ్చి • వెడలువాతాపిని
జీర్ణింపఁ జేసిన • స్థిరయశుండు

తే. పరఁగ వాల్మీకివరతంతు • వామదేవ, కలహభోజనకశ్యప • కపిలకణ్వ
గర్గగాంగేయ గౌతమ • గాలవాది, గణ్యమౌనివరేణ్యుండు • కలశజుండు. 121

సీ. మంజులస్ఫటికాక్ష • మాలికావలయంబు, కర్ణశష్కులినిబాం • కముగ వ్రేలఁ
బుండరీకాజిన • ఖండకౌశేయంబు, కలితకరాగ్రభా • గమున మెఱయ
గాంగజలాభంగరంగన్మణికమం, డలువుహస్తమున రు • టంబుఁ జూప
రుద్రాక్షచయభూతి • ముద్రాకలాపముల్, సర్వాంగములకుఁ దేజంబు నెఱప

తే. వేదశాస్త్రపురాణక • విత్వతర్క
వేత్తగురుశిష్యవర్గముల్ • వెంట నంట
భవ్యసంతోషమునఁ జింత • వదలి భక్తి
బొదల శివుజిత్తమున నుంచి • కదలి చనియె. 122

క. చని కాంచె నఘవిదారున్, ఘనవిక్రమహారుని విమల • కరుణాధారున్
వినుతకళావిస్తారున్, మునిచిత్తాగారు సుగుణ • ముఖ్యకుమారున్. 123

క. వచ్చిన కలశజుఁ గనుఁగొని, హెచ్చినప్రేమంబునితన • హితమతితో వా
క్రుచ్చి మణిపీఠమున నిడి, మచ్చికనాతిథ్యమొసఁగి • మఱి యిట్లనియెన్. 124

సీ. కుశలమేనికిఁ నీ • కులపద్మ మణికిని, సందంబులే తాప • క్రమంబు
లాటంకములు లేక • యహరహంబును మీకు, జరుగుచున్న వె పెక్కు • సవనతతులు
శివపురాణకథావి • శేషప్రసంగముల్, పచరింతురే మీరు • ప్రతిదినంబు
జపతపస్స్వాధ్యాయ • సంధ్యలిచ్ఛావృత్తిఁ, జలుపుదురే యుటఁ • జములయందు

తే. సతత షట్కాలశంభుపూ • జామహోత్స
వములు గడపుదు రే ప్రొద్దు • ప్రకటభక్తి
హోమధేనువు కడు లెస్స • యున్నె మీకు
దైత్యబాధలు లేవు గ • దా మునీంద్ర.

వ. అని యానతిచ్చుటయును. 128

ఆ. శైవభక్తిధరుని • శాంతిని శాంతుఁ గు, మ్మారుశివుని సత్కు • మారు శూరు
బాహుబలవిహారు • బకపర్వతవిదారుఁ, బలుకు గూర్మి తేనెఁ • జిలుక బలికె. 129

క. తారక శైలని కేతన, తారాధిప తారహార • తారసుధావి
స్ఫారయశో ఘన భీకర, తారకహర శంకరావ • తారకుమారా. 130

తే. అనఘ మీ పదర్శనము వల్ల • నంత్యజుండు
నమరపురవాసియై యుండు • నందునుండి
మగిడెనేనియు సప్తజ • న్మములవాఁడు
విప్రుఁడై పుట్టుఁ దథ్యము • శ్రీతలమున. 131

వ. అది కారణంబున. 132

తే. అఖిలభూతాధినాథవి • ద్యాసనాథ
ఘనదయాళుండ వీవు ని • క్కముగ సర్వ
హితము ధర్మంబు విన నాకు • హితము వేడను
వేడ్క సంక్షేపముగఁ బల్కు • వే మహాత్మ. 133

తే. శైవశాస్త్రరహస్యముల్ • సకలకర్మ
ధర్మములు మున్ను కరతలా • మలకములుగ
శైలకన్యకు దారక • శైలభర్త
దెలిపె నట నీవు వినఁ దేట • తెల్లముగను. 134

వ. దేవా మున్ను కొన్నిధర్మంబులు నీచేత వినంబడి కొన్ని వినంబడ కున్నవి. లోకోత్కృష్టంబు లగుశివునియందలి ధర్మంబు లేప్రకారంబులు? శివునివచనం బెటువంటిది? శివుం డేవిధిచేత లింగాకారంబునం బూజితుండై యేచందంబునఁ బ్రసన్నుఁడగు? అదియునుం గాక నఖిలదానంబులయందు విద్యాదానంబు శ్రేష్ఠం బని తత్త్వజ్ఞులు చెప్పుదురు. అదియు నిష్ఠాగరిష్ఠులకుం గాని యన్యవర్ణంబుల కశక్యంబండ్రు. తచ్ఛ్రితపుణ్యంబు సర్వవర్ణంబులకు నేకర్మంబు లొనర్చిన లభించు నుపాయం బేది? దానంబు లెన్నివిధంబులు? అందు విద్యాదానం బుత్తమం బని చెప్పుదురే? ఏకర్మంబు నొనరించి యమ్మహీస్థలి గృహస్థు లగువారు భాసురం బగు సురలోకం బనుభవించి క్రమ్మఱ వారలు పుణ్యంబులు క్షీణంబు లైన మర్త్యలోకంబున జనియించి శాంకరయోగం బేప్రకారంబున నేఱుంగుదురు? వెండియుఁ గర్మయజ్ఞంబును, తపోయజ్ఞంబును, స్వాధ్యాయంబును, ధ్యానయజ్ఞంబును, జ్ఞానయజ్ఞంబు ననెడి పంచయజ్ఞంబులు మహాయజ్ఞంబు లండ్రు. తత్పంచయజ్ఞంబులయం దుత్తమం బెయ్యది యని చెప్పుదురు? తదాచరణనిష్ఠాగరిష్ఠులకు నేఫలంబులు సిద్ధించు? ధర్మాధర్మ ప్రభేదంబు లెన్నివిధంబులని చెప్పుదురు? తత్సాధనంబులు, తదాత్మకంబు లైన మార్గంబు లెవ్వి యండ్రు? స్వర్గనరకములయందు సుఖదుఃఖంబుల ననుభవించి భుక్తశేషకర్మంబులచేత ధరావలయంబున జనియించిన మర్త్యసందోహములందు నేచిహ్నంబులు దోఁచియుండును? గర్భాది దుఃఖబాహుళ్యంబునం బుట్టొంది ధర్మాధర్మ సముల్లోలసంకులం బగు నపారసంసారసాగరంబు మర్త్యు లేప్రకారంబునఁ దరింతు రని విన్నవించుటయు నతని సముచిత ప్రశ్నంబులకు హర్షంబునుం బొంది సకలధర్మార్థభాసురుండును, భక్తవత్సలుండును గావునఁ బ్రసన్నుండై. 135

క. హరునికుమారుఁడు తారక, హరునికుమారుండు శివున ◆ కభివందనముల్
దరహాసితము తన ముఖాస్యాం, బురుహమున నటింపఁ జలిపి ◆ మునికిట్లనియెన్. 136

ఉ. ఓమునిచంద్ర! కుంభజ! సముజ్జ్వల తాపసకోటిలోపలన్
సోమపదాబ్జ భక్తిఁ బరిశుద్ధియు బుద్ధియు సత్ప్రసిద్ధియున్
నేమము గల్గి మించితివి ◆ నీదుచరిత్రము లుర్విపాత్రముల్
తామరచూలికైనను ద ◆ లంచ తలంపఁగ నీమహత్త్వముల్. 137

క. నీ వడిగిన ప్రశ్నంబులు, భావింపనపూర్వములు శు ◆ భప్రదములు స
త్కైవల్యసాధనంబులు, శైవాగమశేఖరములు ◆ శంభుప్రియముల్. 138

క. శివుఁడే దైవము వెండియు, శివభక్తులె పుణ్యపరులు • శివనామం బే
శివ మొసఁగుమంత్రరాజము; శివశాస్త్రవిధిజ్ఞులకును • చింతింపంగన్. 139

క. శివకథలలోన నరకా, ర్ణవతారక మగుచుస్వః • రమముక్తిదమౌ
శివధర్మోత్తరమనఁగా, శివశాస్త్రము వెలయుచుండు • శివుఁడు వచింపన్. 140

మ. భవరత్నాకరయానపాత్రము మహా • పాపౌఘగోత్రావళీ
పవి తాపత్రయమత్తదంతిపటలీ • పంచాస్యడింభంబు త
చ్ఛివధర్మోత్తర మొప్పు నప్రతిమమై • త్రిన్ సర్వలోకంబులన్
శివశాస్త్రంబులయందు శైలములలో • శ్రీకాంచనాద్రింబలెన్. 141

సీ. శ్రద్ధాప్రథమములు • సకల ధర్మంబులు
శ్రద్ధయ మధ్యాంత • సంస్థితంబు
శ్రద్ధ నిష్ఠాప్రతి • ష్ఠలు సర్వధర్మముల్
శ్రద్ధయ స్వర్గమో • క్షములు శ్రద్ధ
సచరాచరంబైన • జగమంతయును శ్రద్ధ
విరహితంబైనను • విశ్వమొసఁ
బ్రాణ మిచ్చిన నైన • ఫలము లేశంబును
పక్కదు శ్రద్ధావి • ధమునఁ గాని

తే. యాథ్యయగు శ్రద్ధచేఁ గొంచె • మధికమగుచు
జగతి శ్రద్ధామయము లగు • శైవధర్మ
మర్మములు సూవె నిఖిలధ • ర్మములకెల్లఁ
గాన శ్రద్ధయ మఱి సర్వ • కారణంబు. 142

క. శ్రద్ధాగమ్యుం డభవుఁడు, శ్రద్ధాభిధ్యేయుఁ డఖిల • జగములయందున్
శ్రద్ధాపూజ్యుఁడు కావున శ్రద్ధావంతుండు సుఖము • సమకొన నుండున్. 143

షడక్షరిమహాత్మ్యము



సీ. అల్పాక్షరం బయ్యు • నధికార్థమునొసంగు, నానాశబ్దంబు మోక్షప్రదంబు
సందేహరహిత మాజ్ఞానిశ్చితము దృఢం, బర్థసిద్ధియును శి • వాత్మకంబు
సకలలోకాధారం • బకము దివ్యంబును, సన్మంత్ర మఖిలార్థ • సాధనంబు
గంభీరతరవాక్య, గము నిశ్చితార్థంబు, శాశ్వతంబై నజ్ఞ • నేశ్వరంబు

తే. సుఖము ఖోచ్చార్యమాణమై • సొంపుమీఱ
నాది సర్వజ్ఞుఁ డీశ్వరుఁ • డానతిచ్చె
దేహులకు నెల్ల నాత్మసం • దేహ మెడల
నఖిల మంత్రాధికంబు ష • డక్షరంబు. 144

వ. అది యెవ్విధం బనిన. 145

ఆ. సర్వవిద్యలకును • సద్బీజ మోంకార
మది గుణత్రయైక • మగుచు వెలయు
మంత్ర మాద్య మగుచు • మహి నొప్పు నెప్పుడు
వరుస నోన్నమశ్శి • వాయ యనఁగ 146

క. శ్రుతిసమ్మత మీమంత్రం, బతిసూక్ష్మం బయ్యు నెఱుఁగ • నగు బహ్వర్థ
స్థితిచేఁ దద్వటబీజము, గతి నానాశాస్త్రములను • గణుతి యొనర్పన్. 147

క. ఓ మిత్యేకాక్షర మను, నీమంత్రంబందు నభవుఁ • డెపుడు వసించున్
స్వామి గుణాతీతుఁడు వి, ద్యామయుఁడును సర్వగతుఁడు • తథ్యం బరయన్.

సీ. అమితమహాపాత • కమదేభములకు హ, ర్యక్షడింభంబు పం • చాక్షరంబు
ఘనవిపద్గాఢాంధ • కారంబులకుఁ గర్మ, సాక్షిబింబంబు పం • చాక్ష ంబు
సంసారసారవి • స్తారాద్రులకు వజ్ర, కౌక్షేయకంబు పం • చాక్షరంబు
తాపత్రయోదగ్ర • దావానలములకు, నంభోధరంబు పం • చాక్షరంబు

తే. మోక్షలక్ష్మీప్రదంబు పం • చాక్షరంబు
హరునకును బ్రాణపదము పం • చాక్షరంబు
వేదశాస్త్ర పురాణాది • విద్యలందు
నతిరహస్యంబు తెలియఁ బం • చాక్షరంబు. 149

క. పంచాక్షర మీమంత్రము, పంచాస్త్ర మదాపహార • బలయుతుఁ డగునా
పంచముఖుం డేదైవము, పంచమహాభూతమయుఁడు • పరికింపంగన్

వ. వెండియు ముని వేదండాభిమంత్రం బసందిగ్ధంబు సుజ్ఞానసిద్ధం బశేషార్థప్రదాయకంబును నై విస్తరిల్లు నందు నోంకారంబున గుణత్రయాతీతుండును సర్వజ్ఞుండు నగు శివుండుండు సూక్ష్మంబులు నేకాక్షరంబులు నైన యీశానాది బ్రహ్మంబులు పంచాక్షర మంత్రవర్ణంబులయందు యథాప్రకారంబునం బ్ర

ప్రకాశింపుచుండు, నాషడక్షర మంత్రంబునందుఁ బరబ్రహ్మతనుండయినశి వుండు శివరూపాత్ముండై యుండు, వాచ్యవాచకభావంబున సాక్షాత్స్వభావం బున నుండు నప్రమేయుఁ డగుటంబట్టి వాచ్యుండు శివుండు తన్మంత్రంబు వా చకం బగుచుండు. ఆరెంటియందు సదాశివుండు దా ననాదిస్థాయై యుండు. 151

క. [illegible] మనెడుఘనతర, వారాశి యనాదియగుచు • వర్తిలుకతనన్
నాకశైలనివాసుఁడు, నారెంటి కనాది యగుచు • నది విడఁజేయున్. 152

క. భోగులకు నౌషధంబు వి, భాగింపఁగ శత్రు వగుచు • భాసిలుగతి ను
ద్యోగింప నాజవంజవ, భోగములకు వైరి భోగి • భూషణుఁ డరయన్. 153

క. శివుఁడను నట్టి లోకం, బవిరళతఁ దమోభిభూత • మై కానఁబడున్
రవికి తమోభిభూతంబై, భువనరుహాప్తుండు లేని • భువనముపోలెన్. 154

తే. కుంభసంభవ యది గాక • శంభుఁ డభవుఁ
డజుఁ డనాదియుసర్వజ్ఞుఁ • డతులముక్తి
హేతుకుండును బరిపూర్ణుఁ • డిలస్వభావ
సిద్ధుఁడును జ్ఞానభాసక • సిద్ధయశుఁడు. 155

సీ. ధన్యపంచాక్షరీ • పఠనంబు కలిగిన, వేదశాస్త్రపురాణ • విద్య లేల
మహితపంచాక్షరీ • మహిమంబు సమకూఱి, మఱిసప్తతంతుక • ర్మంబు లేల
భూరిపంచాక్షరీ • పుణ్యంబు సిద్ధింప, వర్ణితక్షేత్రసే • వనము లేల
మంజుపంచాక్షరీ • మంత్రంబు దొరకిన, గంగాదినదులందుఁ • గ్రుంక నేల
తే. గరుడగంధర్వసిద్ధకి • న్నరసుపర్వ, సర్వమునులకు. దగ నతి • శయులు సుమ్ము
సిద్ధపంచాక్షరీమంత్ర • సిద్ధబుద్ధి, బద్ధభక్తులు నగుశివ • భక్తు లెపుడు. 156

క. ఇహపరసాధన మగుచును, బహుభాగతులం జెలంగు • పంచాక్షర మా
యహరహము కామధేనువు, మహిఁ దన్మహిమంబుఁ బొగడ • మనుజులవశమే.

తే. అతని కమ్మంత్ర మభిధాన • మగుచుఁ గుంభ
జన్మ యభిధేయ మయ్యెను • జర్చ సేయ
నట్టిమంత్రంబులకు రెంటి • కధిపుఁ డెందు
శివుఁడె యుత్కృష్టుఁ డెంచంగ • సిద్ధ మరయ. 158

తే. మంజులామ్నాయశైవాగ • మములనడుమ
నుండు నెపుడు షడక్షరం • బొప్పు మిగుల
నది మహామంత్ర మతిశయం • బగుచు జగతి
యందుఁ బంచాక్షరం బుండు • నండ్రు బుధులు. 159

శా. మానిశ్రేష్ఠషడక్షరం బగుమహా • మంత్రంబు ముఖ్యం బగున్
దానిం బోలెడుమంత్రరాజములు శా • స్త్రంబుల్ పురాణంబులున్
నానాభంగుల నెంచ లేవు భువిలో • నందన్మహామంత్ర మ
త్యానందంబున నేమహామహులనన్ • స్వాంతస్థమై యొప్పెడున్. 160

ఆ. అతని కఖిలమంత్ర•తతులేల బహుళశా, స్త్రంబులేల పెక్కు • చదువు లేల
వరుసనోం నమశ్శి • వా యేతిమంత్రంబు, నిజహృదంతరమున • నిల్పనేని. 161

క. మును విద్యాస్థానంబులు, ఘనశైవాగమము లెన్ని • గల వన్నియుఁ ద
ద్వినుత షడక్షరిమంత్రం, బునకును భాష్యములు సుమ్ము • మునికులవర్యా. 162

ఆ. వరుస నోం నమశ్శి • వాయేతివాక్యంబు
హరునివాక్య మది ష • డక్షరంబు
సరణి దెలియ నదియ • పరమశివజ్ఞాన
మదియె పరమపదము • మదిఁ దలంపఁ. 163

క. తిలకింపఁగ విధివాక్యం, బులు శైవాగమము లెంచ • మును పరమార్థం
బులు గాని యర్థవాదం, బులు గావు శివాత్మకములు • మునివర వింటే. 164

క. శంభుని యాచారంబులు, దంభములని యేనరుండు • దలఁచుచు నుండున్
గుంభజ యానరుఁడు మహా, కుంభీపాకంబులోనఁ • గూలుం జుమ్మీ. 165

క. శంకరుఁడు భక్తలోకవ, శంకరుఁ డద్దేవుపలుకు • సత్యమటని హృ
త్పంకజమున నెవఁ డుంచును, బంకము వెడల నతఁడు శివ•పదమున నుండున్.

క. పరిపూర్ణుఁడు సర్వజ్ఞుఁడు, పరమేశ్వరుఁ డెట్లు పల్కు • పరికింప మృషల్
గురుసర్వదోషరహితుఁడు, పరమార్థం బతనిపల్కు • పరమమునీంద్రా. 167

చ. ఘనమగు దోషరూపమునఁ • గన్పడువస్తువ దేదియుండుఁ దాఁ
గనఁగ స్వభావతన్ వెలయుఁ • గా నది యెంతఫలం బ• దెంతపు

...న్యనియతి దానిసర్వము మ • నంబునఁ దెల్సినమేటి యెట్టిచో
...బలుకఁడు మృషావచన • ముల్ వివరింపఁగఁ గుంభసంభవా. 168

క. రాగాజ్ఞానాదులతో, యోగము లగుదోషతతుల • యోగి మునుంగన్
...డము గల్గుటఁ గ్యాఁడు, వేగన నన్మతము లెపల్కు • విమలచరిత్రా. 169


క. ఆరాగాది గుణంబులు. గౌరీశ్వరునందు లేవు • కావునఁ దెలియం
...బుగ దేల పల్కెడి, మీఱినసర్వజ్ఞుఁ • డతఁడు మృషలు మునీంద్రా. 170

ఆ. సకల దోషహారుఁడు • సర్వజ్ఞుఁడైనట్టి, యభవుపల్కు తథ్య • మది పవిత్ర
మది యసంశయంబు • నదిప్రమాణముగాన, చెలఁగి చిత్తమునను • జేర్పవలయు.

ఆ. బుధులు శివునివాక్య • ములు మహావిశ్వాస, కలన నిజములనుచుఁ • దలతు రెపుడు
బోనఁగ పాపపుణ్య • ములు తదవిశ్వాస, పరుఁ డధోగతులను • బడు నిజంబు.

వ. మునీంద్రా! విను మింక నొక్క యతిరహస్యంబుఁ జెప్పెద నని రుద్రకుమారుం డగు కుమారుండు లోపాముద్రాధినాథున కిట్లనియె. 173

గురుని మహాత్మ్యము



సీ. పదిలుఁడై కైలాసపతి మానసంబున, నతిభక్తి జపియించు • నతఁడు గురుఁడు
శైవశాస్త్రార్థ • సరణి వక్కాణించి, యతిశయంబుగఁ దెల్పు • నతఁడు గురుఁడు
మహితపంచాక్షరీ • మంత్రరహస్యంబు, ప్రతిభతో బోధించు • నతఁడు గురుఁడు
బౌద్ధచార్వాకాది • పాషండమతములు, న్నతశక్తి ఖండించు నతఁడు గురుఁడు
తే. గురుఁడు వివరింప దేవతా • గురుఁడు సుమ్ము
గురునికన్నను మఱియధి • కుండు లేఁడు
వసుధఁ జర్చింపనాస్తి త • త్త్వం గురోఃప
రం బటని పల్కునీతివా • క్యంబు స్మృతుల. 174

తే. అక్షరం బైన యట్టిష • డక్షరంబు
దెలుపుగురుఁ బూజసేయంగ • వలయు భూమి
రమణుఁ డర్థిపనోపకా • రంబు కొఱకు
నాత్మ సంపత్సమృద్ధికై • యహరహంబు. 175

ఉ. సోమకళాధరుఁ హరునిఁ • జూపుమహత్త్వము గల్గుతద్గుణ
స్వాములు సర్వలోకములు • సౌఖ్యములంది చెలంగునట్లు గా
భూమిపతిం దయాళుగుణ • భూషణు సంచితదానశాలిఁ గా
దా మృదుధర్మముల్ దెలిపి • ధర్మనియుక్తునిఁ జేయు టొప్పగున్. 176


క. ఆ రాజుని యోగంబున, ధారుణిఁ బ్రజలెల్ల ధర్మ • తత్పరులగుచున్
మీఱుదు రీశ్వరభక్త్యా, ధ్యాసులు గుణవాసు లగుచు • దానులు నగుచున్. 117

క. రాజేధర్మముఁ బూనిన, భూజనములు నట్లె నడువఁ • బూనుదురు యథా
రాజా తథా ప్రజా యను. ధీజనవాక్యములు జగతిఁ • దేటపడంగన్. 178

క. ఏయేధర్మంబులయెడఁ, బాయక వర్తించు నృపతి • ప్రజలాలాగే
యాయాధర్మంబులయెడఁ, బాయరు నియమమున నైన • భయమున నైనన్.

తే. పూర్వయుగమున నృపతి సం • పూర్ణ ధర్ముఁ
డన్య యుగములయందు నే • కైకపాద
విగత ధర్ముండు రాజు భా • వింప నాల్గు
యుగములను భూమిజానికి • యొప్పనెంచ 180

రాజపరిశంస



సీ. ధర్మజ్ఞుఁడైన రాజు • ధారుణీప్రజలెల్లఁ, దించి న్యాయమునఁ బా • లింపవలయుఁ
బాలించెనేని తత్ప్రజలు ధర్మాత్ములై, మదనారిఁ బూజింతు • రనిశభక్తిఁ
బ్రజలఁగలించు భూ • పాలుండు ధర్మార్థ • కామంబులనయత్న • గతులఁ గాంచుఁ
బ్రజలొనర్చినయట్టి • పాపపుణ్యంబుల • ఫలముషష్ఠాంశ మా • పతి భుజించుఁ

తే. గావున నధర్మవర్తనులు • గాకయుండ
ధర్మవర్తనులఁ జేయంగ • దగును నృపతి
ప్రజకుఁ దనకును మఱియు నిహ • పరము లబ్బుఁ
దా విచక్షణుఁడై నేర్పు • దాల్చెనేని.

తే. ధర్మమార్గంబు లేశంబు • దప్పకుండ
దేశికుఁడు రాజునకు నుప • దేశ మిడిన
మహీపాలుఁ డనుకంప • నవని యేలఁ
బ్రజలు ధన్యాత్ములగుదురు • పారికాంక్షి. 183

క. నానోపాయంబులచే, భూనాథుఁడు మూర్ఖుఁడైన • బోధింపఁ దగున్.
మానిని గురుఁడు భయమునఁ, బూనిక బోధంబువలనఁ • బుణ్యము వేఁడున్.

వ. వెండియు భూమండలేశ్వరుండు మహాధాత్ముండైన నిర్మలధర్మమర్మజ్ఞునిఁ గా బో
ధించుటకై జనియించిన యాచార్యుండు మంత్రౌషధ నిధిక్షేత్రబీజమూలాసన
కయు లష్టాంగపాదంబు లని పలుకుదు రయ్యష్టాంగభేదంబులచేఁ గామార్థభ
రితుం డైన క్షితిపాలు నొయ్యనొయ్యనఁ గ్రమక్రమంబున ధర్మమార్గ నర్త
నుంగా శివపాదపద్మధ్యానాభిరతుం జేయనగు నట్లు చేసిన నట్టిమహానుభావుం
డు లోకానుకంపనుం డగుసద్గురుం డని యెంచంగ నొప్పు నుతియును. 184

తే. ఘోర సంసారపంకమ • గ్నుని నృపాలుఁ
బార్వతీనాథ సుజ్ఞాన • పాణిచేత
దరికిఁ జేర్చిన సద్గురు • వరుఁడు దక్కఁ
గొండియన వేఱ కలఁడె భూ • తలమునందు. 185

క. అజ్ఞానవహ్నితప్తుని, సుజ్ఞానామృతముచేత • సుస్నాతునిఁగాఁ
బ్రజ్ఞ నొనర్చిన గురుమణిఁ, దజ్ఞుండై నృపతి పూజఁ • దనుపఁగవలయున్. 186

క. పరమజ్ఞానప్రదమును, బరకీయము నైన సత్య • భాషణ మర్థ
స్ఫురణమున రాజ్యమహిమను, బరికింపఁగఁ బొందరాదు • పరమమునీంద్రా.

క. శ్రీవాగపవర్గసిద్ధికి, నుదితంబగు మునులచేత • నొగి నే వాక్యం
బది యు సుభాషితమనుచును, బదిలంబుగ నెఱుఁగఁదగును • బరమమునీంద్రా.

ఆ. ద్వేషరాగకామ • తృష్ణానృతక్రోధ, భంగి ననుసరించు • పలుక దెద్ది
యది యనిరయ హేతు•వగుటచే దుర్భాషి, తం బనంగఁ జనును•దాపసేంద్ర. 189

తే. దుష్టసంసార దుఃఖహే • తుకర మైన
నరయ కజ్ఞానరాగవా • క్యంబు లతిత

మైన మృదు వైనఁ గమనేర్పు • లలవడంగ
బలుకుచుండిన దాన నే • ఫలము లేదవు.

శా. ఏవాక్యం బిల రాగదోషరహితం • బేవాక్య మత్యంతధ
ర్మావాలంబును నై వినంగ ఘనపు • ణ్యం బొప్పఁ జేకూరుచుం
డావాక్యంబు విహీన మైనను సమ • స్యత్రిప్తి శ్రేయస్కరం
బై వేద్యం బగుచుండు నెప్పుడు మునీం • ద్రా యెల్లలోకంబులన్. 191

ఆ. పరమశైవధర్మ • పథ, మర్థసద్గ్రంథ, సంస్థితంబు వేద • శాస్త్రభారం
తాదిబహుపురాణ • వాదనూయుక్తిణ • కరము సుమ్ము తెలియఁ • గా మునీంద్ర.

తే. మూఢ చేతస్కులకు బుధ • ముఖ్యులకును
బుత్రదారాది సంసార • మును సమస్త
శాస్త్రసంసారమును నీతి • సరణి దెలియ
భూరియోగానుభవవిఘ్న • కారణములు. 193

క. ఇది సర్వము దెలియంగను, జదివెద నని మదినిగోరి • జనుఁడెవఁ డైనం
దుదిగను వర్షసహస్రము బ్రదికినచో సకలశాస్త్ర • వారిణుఁ డగున్. 194

తే. మనుజుఁ డక్షరమాత్రంబె • మది నెఱింగి
చదువు లన్నియు మొదలనే • చదువఁబెట్టి
దేహ మస్థిర మనుచు సం • దేహ ముడిగి
మోక్ష మార్జింపఁ జాలయు నో • మునివరేణ్య. 195

ఉ. ఎవ్వఁడు పారలౌకిక స • మీహిత హేతుకపుణ్యభారమున్
నివ్వటిలంగఁ దాల్చుటకు • నెమ్మినశక్తుఁడు తజ్జనుండు తా
మవ్వపుఁ బండితుండును స • మర్థుఁడు నైనను వానివిద్యయుం
బ్రవ్వేడివానియర్థము ని • రర్థకముల్ పరమార్థ మెంచినన్. 196

తే. శక్తుఁ డై యుండి యెవ్వఁడ • శక్తుఁ డేనిఁ
బండితుం డైన మూర్ఖని • పలుకఁ జలయుఁ
ననుభవమువల్ల రక్షించు • కొనని యట్టి
వాని సత్కృముఁ జలపల్కు • వలె మునీంద్ర. 197

౫. వేడుక నెవ్వఁడేని మది • వేకశివాంఘ్రిసరోరుహద్వయిన్
వాడిఁ భక్తిభావముతఁ • గుల్ఫడఁ జేసెన నంచుఁ బ్రేమతో
వీడని విఘ్నఁ బెంపు పరిభ • వింప ననారతముం దలంచునో
వాఁడు తపస్వివాఁడు శుచి • వాఁడు జితేంద్రియుఁ డెంచి చూచినన్.

౬. మానుగ నెవ్వఁడేని యను • మానము సేయక మేరువంతప్రైఁ
డైన సమస్తభూవలయ • మైనను గొంకక తెచ్చి యిచ్చినన్
దా నియమంబుఁ బో విడిచి • ధర్మపదంబును ద్రొల్ల కుండెనా
వానికి దీక్ష నియ్యఁ దగు • వచ్చి గురుండు గురుప్రభావుఁడై

౭. శివశాస్త్రము నెవ్వఁడు విను, శివశాస్త్ర మెవఁడు నోదువు • శివపదమున
నివసించు నటులు కాదే, నివసించును నరకమందు • నిశ్చయ మనఘా

౮. శివశాస్త్రము మహామహోదివితి, శివలింగార్చనవిధంబుఁ • జెప్పెద నింకన్
వివరించి వినుము ముక్తికిఁ, దవిలిన సోపానపథము • తాపసవర్యా.

శివలింగార్చనవిధము



శా. గోసంభూతమహాంగిధన్యతదుచే • గోరాజవాహుంపు పి
న్యాసప్రోక్షిత లింగముం దును సదా • ధ్యారాధితుం డై దయం
దా సంతోష విశేషచిత్తమున భ • క్తశ్రేణికిన్ శ్రీమతన్
వాసిన్ మీఱఁ బ్రసన్నుఁడై యొసఁగుఁ దా • వల్యంబమూల్యంబుగన్

సీ. అతులగోశృంగద్వయచ్ఛలంబున భోగ, మోక్షముల్ చూపుఁ బత్యక్ష
లాలితవాలచామరమునఁ బాప, రాశి మక్షికలఁ బాఱంగఁ జో
సంజాత బహువత్స • జాతకైతవమున, నీప్సితార్థము లర్థి • కిచ్చు చుండుఁ
తపరోధనపయోధారామిషంబున, వితతసంపత్సుధా • వృష్టి గురియు

తే. సు సమృద్ధార్థకారణ • పాలు ముక్తి
[illegible] • లట్టి శ్రేయ
జగతి [illegible] కారార్థ • మొగి జనించె
గోవు లంభోరుహాక్షుని • గోవు లనఁగ.

వ. వెండియు మునీంద్రా! తొల్లి లోకోపకారార్థంబు దేవతా సంతర్పణముకొఱ
కు శేషభూషణాభిషేకంబునకుం గాఁ బురశాసనుశాసనంబునం గైలాసపురి
కాఁపురంబు విసర్జించి గోపంచకంబు భాసురసురాసురు లమందమందరంబు
కవ్వంబును సర్వీకర సార్వభౌముం దరిత్రాడుఁగా సంధించి సింధురాజం బగు
సుధాంభోధినిధానంబు బాహాబలంబు చలంబుఁ బ్రబలంబుగా మథియింప నం
దు నందయు, భద్రయు, సురభియు, సుశీలయు, సుమనసయు, ననెడి నామం
బులం బ్రభవించి ధరాతలంబునం దల్లుల చందంబున భాసిల్లుచుండెఁ దద్ధేను
పంచకంబు విమలాంగంబులవలన గోమయంబును, గోరోచనంబును, గోమూ
త్రంబు, క్షీరంబు, దధియు, ఘృతంబును జనియించెనవియె షడంగంబు లనం
బరఁగె. అవి సర్వసిద్ధికరంబులును, సర్వభోగ మోక్షదంబులును, సత్పవిత్రం
బులు నగుచుండె. ఈషడంగములలోని గోమయంబువలన సదాశివప్రీతికర
ముగ బిల్వమహీరుహంబు జనియించె. అయ్యనోకహము పద్మవాసినికి నివా
సంబయ్యెఁ గావున శ్రీవృక్షం బనం బరఁగె, వెండియుఁ దద్గోమయంబువలన
బీజయుక్తంబుగా నుత్పలంబులు సారంబు లగుసారసంబులుం బ్రభవించె. మఱి
యు గోరోచన యమూల్య కైవల్యప్రదయు, ననిర్వాచ్య మంగళదాయకి
యు, నగణ్యసంపత్సమృద్ధికారిణియు నయ్యె. గోమూత్రంబువలన బంధురసు
గంధపాణింధమం బైనగుగ్గులుభూరుహంబు శర్వాది సుపర్వులకు నాహారంబు
గఁ బ్రభవించె. క్షీరంబులును జగంబులకు బీజంబు లనం బరఁగె; దధియు స
ర్వమంగళార్థ సిద్ధికొఱకు జనియించె, ఘృతంబువలన సుధాంధులకుఁ బ్రియం
బైనసుధారసంబు సంభవించె నటు గావున. 204

సీ. దధిపయోఘృతముల స్నానం బొనర్చియు, స్వచ్ఛజలంబులను మజ్జనంబుఁ జేసి
తదనంతరంబు శీతలజలంబుల ముంచి. భవ్యగోరోచన పంక మలఁది
పద్మోత్పలముల బిల్వములనుబూజించి, యాజ్యగుగ్గులుధూపమ్మారల నిచ్చి
పాయసదధ్యన్న భక్ష్యాదిమహిమల, నైవేద్యము సమర్పణంబుఁ జేసి

తే. సత్ప్రదక్షిణబహునమస్కారములను
పాహి మాం మితి నుతులు నిబ్బంగిఁ బొంగి
యంగజారాతిఁ బ్రీతి షడంగవిధుల
నర్చనము సేయ నొప్పెసం యమివరేణ్య. 205

క. ఈకరణి నిందుశేఖరు, శ్రీకంఠుని భక్తిఁ బూజఁ జేసినయతఁ డ
స్తోక దయామయుఁ డగుటను, బ్రాకటముగురీతి సహామునఁ బరమునొసంగుఁ.

క. కావున షడంగవిధులన్, భావమ్మునడు కాళగళుసం బురమర్దను గా
కేవల్లభుం బూజింపం, గావలయు న శైవధర్మ కలన ప్రౌఢిన్. 207

ఉ. ఆవయ శంభుపూజ నము • దారతం జేసినపుణ్యమూర్తి నం
నారవయోధ ... కనుం • జాతురి నిర్వదియొక్కజన్మలన్
శ్రీసించి ... మీఱంగ జ • నించి తుదిన్ సురరాజుపోలం బెం
పారగి నుండి తాం జను ను • హత్తర శైవపదంబు గాంచగన్. 208

ఆ. శేసులుకానిభృత్య • జనుల నియోగింప
భవుని పూజకొఱకుం • బనులం జేసి
... హికంబు గాంచి • యామీఁద విభుం గూడి
నిండుమహాళి పోల • నుందు రెలమి. 209

ఉ. గాలశశాంక మౌళిపర • భక్తుఁడు భోగము లెల్లం గాంచి భృ
త్యాళియు హాళితోం గొలువ • నంతటం బుణ్యము లెల్లం జెల్లినం
గాలవశంబునన్ మగుడ • గహ్వరికిం జనుదెంచి యేకభూ
పాలుం డై ధరాతలముం, బాలనమోలిని జేయు నెప్పనన్. 210

ఆ. భవునిపూజకొఱకుం • బత్రపుష్పాదులం
బాదుకొల్పునట్టి • పాదపములు
శివునికోవు లెలమి • శివపదంబున కేఁగు
సంశయంబు వలదు • సంయమీంద్ర. 211

ఉ. ఏజనుం డాజనంజవన • మీహితనిష్ఠం బ్రతిష్ఠమీఱంగాం
బూజితుం డైనశంకరునిం • బూని వహించుచునుండి శంభునిం
దాజయ మొప్పం జూచినము • దంబును బొందుచు విన్నం బన్న గా
నాజనుం డొందు ముందు మఱి • యాగఫలం బఖిలంబు డంబుగన్. 212

సీ. అర్చితుం డైనమహేశ • దేవు నెవ్వండు
దర్శించు నతం డఘ • తతులం బాయు
హర్షంబుతో నెవ్వం • డభవున కిల స్తోక
మొక్కు నతం డుండు • రుద్రపురిని
విధిచేత నెవడుమా • విభుం బూజ జేయంగం
గనునతం డటం గాంచుం • గ్రతుఫలంబు

శివధర్మ మొవఁ డర్థిఁ • జేయునతండు త
చ్ఛివవాక్యఫలము లా • ర్జించి పొందు

తే. సకల శివభక్తులును జేయు ధ్యానపూజ
నానుకృతమైన తపమున • కాత్మ నెవ్వఁ
డర్థి సంతోషమును బొందు • నట్టిజనుఁ
డ న్ని ఁటలలోచనుండు ప్ర • సన్నుఁ డగును.

క. వివిధజనసేవితం బగు, శివపుణ్య మహింసకంబు • శివపదము సదా
తివిరిసమయత్రయంబును, దవిలి యునూథవునియందుఁ•దద్దయునుండున్. 214

క. ఈవిధమున శివధర్మము, దా విశ్వాసంబువెలయఁ దాత్పర్యముతో
సేవింపఁ డనుమోదించును, వారిరిఁ దత్ఫలముతండ • వశమ్ముం బొందున్. 215

క. శివుఁడు వచించినధర్మము, లవి యసదృశగతుల శివుని•యర్చనల సదా
వివిధఫలంబులొసంగును, దవిలి యనూత్మములు కీర్తి • నములు మునీంద్రా.

క. అని శివుఁడు తనదుధర్మము, లనుపములుగాఁ దెలిపె • నద్రిజకనుచున్
మునికిఁ గుమారుఁడు చెప్పిన, విని విద్యాదానఫలము•విధమెట్లనినన్. 217

శా. కామారఘ్నధరాధినాథమణిర • త్నాదర్శ దక్షాధ్వరో
ద్దామప్రాభవదాన దానవరిపూ • స్యద్బాణ బాణాసుర
శ్రీమద్ద్వారనివాస వాసవముఖా • శ్రీణామరశ్రేణికా
ధీమత్కిన్నరసిద్ధసాధ్యవినుతో • దగ్నప్రతాపాశయా. 218

క. మగుడశైలరాజసరసా. భరణా కనకాద్రిచాప • బ్రహ్మాదినుతా
కరిచర్మవసన దినకర, వరదా ఘనకామిరెడ్డి • వసు ధేశనుతా. 219

తో. టకము, హరిబాణయుతాబ్ధిమ • హాశరధీ, తరుణాంఘ్రియుగార్చక • దాశరథీ
భరితాఖిలలోకకృ • పాశరధీ. హరిదభ్రదురంతమ • హాసరిధీ. 220

గద్య. ఇది శ్రీబిక్కనోలిపుర ప్రసిద్ధ, సిద్ధరామేశ్వర కరుణాలబ్ధసారస్వత వికస్వరో
భయ భాషాకవితావిశేషపోషితనవరసప్రబంధసంధానసూత్ర దాచుళ్లగోత్ర
పవిత్ర సకలబుధాధార రాచాన్వక్షీరుమార గురుభక్తికశాధారేయమల్లారెడ్డి

శివధర్మోత్తరము

నామధేయ విరచితంబైన శివధర్మోత్తర మహాప్రబంధంబునందుఁ గుంభసంభవుం డా శంభుసన్నిధికింజని శైవధర్మంబు లడుగుటయు నతండు శివశాస్త్రం బయినం శివధర్మోత్తరం బుత్తమ మని యానతిచ్చుటయు, శ్రద్ధాప్రశంస ప్రణవపంచాక్షరీ మహాత్మ్యంబును, శివవచన ప్రామాణ్యంబును. గురుమహత్త్వ సూచకంబును, శివలింగార్చనా విశేషంబును షడంగవిధిపూజాప్రకారాది కథనంబులు గల ప్రథమాశ్వాసము.





శ్రీ

శివధర్మోత్తరము.

ద్వితీయాశ్వాసము.



శ్రీమద్భక్తజనావళీ
ధామస్థిరకామిరెడ్డి ధరణీశ్వర ర
క్షామహితహృదయగిరిజా
రామాప్రాణేశ సిద్ధరామమహేశా.

ఆ. అవధరింపు కలశ•భవునకు భవుని కు, మారుఁ డైనయలకు•మారుఁడనియెఁ
బలుకుఁగూర్మిదేనె•చిలుక విద్యాదాన, మహిమ లతులవాక్య•మహిమ వెలయ.

క. మహనీశ్వర విశ్వంభర, దానంబులలోన ఘనని•దానము విద్యా
దానము రుద్రాత్మకమై, తా నెగడును దానములకుఁ•దలకట్టగుచున్. 3

తే. దానిదానంబు మఱిమహా•దాన మండ్రు, సర్వదానోత్తమంబునుఁ•సర్వసిద్ధి
కరము నిర్వాణకరమునై•కరము మెఱయుఁ, జెప్పఁదగునది శివభక్త•శిష్యులకును

వ. మునీంద్రా! శివవిద్యానుసరణంబున నది విద్యాదానం బనం బరఁగె వెండియు

సీ. అలవిద్య యనవద్య•మై యొప్పు నావిద్య, సంస్కృతప్రాకృత•సరణి నైన
దేశభాషలనైన•దేశికుం డుపదేశ, మొసఁగంగఁ దగుశిష్య•విసరములకు
వారల స్వసయంత•వారలం జేసినా, యాచార్యమణి యన•నతఁడు వెలయు
భువనప్రపూర్ణుండు•శివునకుంబలె దేశి, కునకు నంతము లేదు•ఘనుఁడు గాన

తే. శివునియష్టగుణైశ్వర్య•సిద్ధి వడయు, శైవవిద్యాప్రదానసం•స్కారమహిమఁ
గీర్తి సుకృతము లధికలక్ష్మియును గల్గి, గురుఁడు విలసిల్లు దేవతా•గురునిగరిమి.

తే. శైవవిద్యారహస్యంబు•సాంతముగను,
దెలియ కేవఁడైన గురుఁ డుప•దేశమిడిన
యట్టియజ్ఞానిపాపాత్ముఁ•డరయఁ బుణ్య
గతికిఁ బెడఁబాసి యలయధో•గతికి నరుఁగు.

సీ. కాలవశంబునఁ•గడునష్టమై ప్రమా, దమున న్యూనాతిరి•క్తంబు నగుచు
బోధదుర్లిఖితమై•పునరుక్తమై వ్యర్థ, పదగతి నసంగత•పాఠ మగుచు
నజ్ఞానదుర్విచా•రాచార్యవిదితమై, స్వల్పబుద్ధులచేతఁ•జదువఁబడుచు
నరవిఁ బూర్వోత్తర•సంగతికిని రాక, పూర్వసిద్ధాంతవి•రోధ మగుచు
తే. ఛందములఁబాసి శబ్దార్థ•సరణి వదలి,యచ్చటచ్చట నష్టశ•బ్దాదిదోష
శస్తమైనశివజ్ఞాన•పుస్తకంబు, నిండుమతి వేడ్కఁ దెలుపు•నతఁడు గురుఁడు. 8
క. పరతత్త్వ శైవవిద్యా, పరమేశ్వరుఁ డనఁగ నతనిఁ•బలుకఁగనొప్పన్
బరికింప నతనిమహిమము, బరమేష్ఠికి నైన వశమె•ప్రస్తుతి సేయన్. 9
క. శివుఁడె గురుం డగు గురుఁడే, శివుఁ డగు భేదములు లేవు•శివగురువులకున్
శివుఁ డెల్లప్పుడు గురువుల, శివకర మగుమానసములఁ•జెలఁగి వసించున్. 10
క. ధనికులు విద్యాదానము, దనరంగాఁ బుస్తకాశ్రి•తముగా వ్రాయిం
చిన శివభక్తుల కిల ని, చ్చినశాస్త్రోక్తఫలము•సిద్ధించుఁ దుదన్. 11

మ. శివునిన్ విద్యయు దేశికోత్తమునిఁ బూ•జింపంగ నెంచం దగున్
శివుఁడున్ విద్యయు దేశికుండు సముత్రై•సృష్టిన్ విజృంభింపఁగా
శివునిన్ విద్యయు దేశికోత్తమునిఁ బూ•జింపంగఁ దుల్యంబుగా
శివుఁడున్ విద్యయు దేశికుం డొసఁగు సం•సిద్ధిన్ ఫలం బెప్పుడున్. 12
వ. మునీంద్రా! విద్యాదానంబునకు సర్వంసహాభాగంబు సమస్థలంబు సకలదోష
రహితంబుగా నవలోకించి శుంభద్రంభాస్తంభ సంభావితచతుః స్తంభశోభితశా
తకుంభ కుంభగుంభిత సముత్తుంగశృంగంబును, గమనీయ చమరికావాల స్థూల
ముక్తాహారవారహీర దర్పణచిరత్న రత్నసాలభంజికా పుంజమంజులంబును,
ప్రఫుల్లమల్లికాహల్లకేందీవరదరారవింద కుందకందుక సందోహసముద్దీప్తం
బును, వాచాలఘంటాజాలవిలోలదుకూలపతాకానేకతోరణ బుద్బుదార్ధ
చంద్ర సాంద్రంబునుంగా నిర్మించి సుగంధబంధుర గంధ గోమయతోయపరి
షేచనంబైనతదభ్యంతరంబునం దష్టహస్తపరిమాణంబును, గాదేని చతుర్హ
స్తపరిమితంబుగా నైనఁ జతురశ్రంబుగా మంటపంబు నిర్మించి తదభ్యంతరాళం
బునఁ దదూర్ధ్వంబున సితపతాకావితానవితానంబులు కట్టి, కింకిణీసంకులంబు
లుగాఁ దోరణంబులునిర్మించి తదంతరాళంబున సితచూర్ణంబు చేఁబద్మాభిరామం
బుగఁబద్మంబు నిర్మించి తద్బహిఃప్రదేశంబులం బంచవర్ణ చూర్ణంబులవర్ణంబులు

దీర్చి, తత్కోణంబుల ధవళారవిందముఖోదరంబులుగా నీరప్రపూర్ణకుంభం బులు నిలిపి తదంతికమున సుధాశుభ్రవిభ్రమంబు లగు యవశాల్యంకురసంకు లంబులుగ బహువర్ణకుసుమభాసురమృత్కలశంబులు నిల్పి తదభ్యంతరాళంబున దంతావళదంత నితాంతరచితంబును, గాంచనాంచితచిరత్నరత్న ప్రయత్నం బును, దుకూలాస్తరణాన్వితంబు నగుతద్విద్యాసింహాసనంబు నిర్మించి యందు లిఖితంబు లగుపుస్తకంబు లునిచి, కర్పూరకస్తూరికాకుంకుమసంకుమదపంక సంకరసుగంధబంధురపుష్పాక్షతంబుల నలంకరించి దుకూలంబులు సమర్పించి, త్రరుష్కాగరు సితచందనగుగ్గులుకర్పూరాదిపంచవిధధూపంబు లొసంగి, గో ఘృతకర్పూరనీరాజనంబును, బాయసాపూపసూప గోఘృతశాల్యోదన బహు విధశాకపాకదధివ్యంజన ముఖ్యసౌఖ్యహృద్యానవద్యనైవేద్యంబు సమర్పించి, ప్రదక్షిణపూర్వకంబులుగా సాష్టాంగనమస్కారంబు లొనర్చి, ముకుళితకరకమ లుండై తత్సమీపంబునం బ్రసూనవాసనావాసితభాసురావాసంబు మిత్రాలం కారకారణంబుగ నిర్మించి తనయాచార్యవర్యుని సువర్ణపీఠమధ్యంబున నలం కృతునింగా నాసీనుం జేసి యగ్గురుని హరునింబోలె షోడశోపచారంబులం బూజించి తదీయపాదారవిందంబులకు వందనంబు లొసంగి యమ్మహాదేశి కోత్తమునిచే శివజ్ఞానంబునకు ననుజ్ఞాతుం డై శ్లోకపంచకంబు లేఖంబునందు లిఖియించి వెండియు.

ఉ. దుందుభినిస్వనంబులును దూర్యరవంబులు నృత్తగీతముల్
వందిజయధ్వనుల్ విబుధవర్యశివంకరవేదఘోషముల్
తుందిలభంగిఁబొంగి దిశలున్ నభమున్ ధర నిండి యుండఁగా
నిందుకళాధరున్ ద్రిజగదీశు నుమేశు మదిం దలంచుచున్. 14

క. పుణ్యాహము గావించుచుఁ, బుణ్యాత్మకుఁ డిందుమౌళిఁ బూజించుచు నై
పుణ్యంబున దీవించుచుఁ, బుణ్యాంగన లెల్లఁ జూచి పొగడుచు నుండన్. 15

సీ. తదనంతరంబు ముందర షడ్రసాహార, ముల గురుస్వామిఁ దృప్తునిఁగఁ జేసి
యామీఁదద్విజబాంధవాశ్రితహితపుత్త్ర, హితసుతానుజపత్నియుతముగాఁగఁ
బాయసాపూపసూపఘృతాన్నబహుశాక, దధులతోఁ దాను భుక్తంబుఁ జేసి
యారాత్రి గణబలి యాచరించి వినిద్రుఁ, డై బ్రహ్మచర్యవ్రతైకనిష్ఠ

తే. శయన మొడలించి మఱియధశ్శయనుఁ డగుచుఁ, దారకాచలకృత్తకేళిఁ దారకేశ
మౌళిబ్రహ్మాదిదేవతామౌళి శూలిఁ, బూజసేయంగ వలయు నభూవరుండు.

మ. అమరంగా మఱునాఁడు హస్తయుగవిద్యామండలం బుంచి యం
బురుహాద్యక్షతగంధశస్త్రితతులం బూర్వప్రకారంబులన్
హరునింబోలె నలంకరించి శివవిద్యామంటపాగ్రంబుపై
శరణ్యాంతం బిడి యందుఁ బుస్తకముఁ బూజల్ సేయు నాయం బగున్. 17

సీ. అధికసూక్ష్మములుగా నధికంబులును గాక, విసరములో నాకుంచితవిశేషములుగ
వర్ణములు పడక హ్రస్వంబులు దీర్ఘములు, సమములై మాత్రలు చెడక యమర
పంక్తులత్రోవ లేర్పడఁగ ఛందోభంగ, ములు గాక యచ్చుసాల్లుల నెఱింగి
సందిగ్ధములు గాక సంధులఁ గలయిక, సొలు సొంపుమీఱ శాస్త్రపుస్తకంబు
తే. లాలితము లైనముక్తాఫలంబులేర్చి, కూర్చి తీర్చినగతిఁ గ్రొవ్వలు గ్రుచ్చినట్లు
నందినాగరిలిపులచేఁ బొందుపడగ, వ్రాయనగు లేఖకులచే లిఖింపవలయు. 18
క. ఈవిధమునఁ బ్రతిదినము మ, హావైభ మొల్లసిల్ల ననుదినమునిష్ఠా
ప్రావీణ్యంబునఁ బూజలు, గావించుచుఁ దిగిచి ఘనశుకము వ్రాయఁ దగును. 19
తే. ప్రతిదినం బిట్లు నేర్పుతో వ్రాయుచుండఁ
బూర్ణ మైనంతశివ శాస్త్రపుస్తకంబు
పూర్ణవైభవలీల నపూర్వమహిమ
శివుని వహ్నిని గురునిఁ బూజింపవలయు. 20
ఉత్సాహ. డంబుగా నవార్యతూర్యడమరుమర్దలాదివా
ద్యంబులుం గరంబు మ్రోయ దాళనృత్తభేదగా
నంబు లుల్లసిల్ల భోజనంబు మాని పూని తో
రంబు గాఁగ రేయి జాగరం బొనర్ప నొప్పగున్. 21
క. వేడుకతోఁ జంద్రకళా, చూడామణికథలచేత శ్రుతిఘోషములన్
గ్రీడాయంత్రాదులచే, నీడితబహువైభవంబు లింపు జనులారన్. 22
తే. నాటియుండినభక్తితో నాఁటిరేయి
నాఁడు భాసిల్లఁ గడిఁది మఱ్ఱాఁడు పూని
మానవేంద్రుఁడు విద్యావిమాన మొకటి
తనరఁ గల్పింపవలయు నెంతయును మెఱసి 23
వ. ఆశివవిద్యావిమానం బనవద్యంబై ప్రద్యోతనబింబంబు వలెబు విలంబింపఁబడుచా
ష్టమ త్రితయభౌమ పరిమాణంబులతోఁ బంచహస్తపరిమితంబుగా సమితంబు
లగుచారు దారువంశంబులచే ననల్పం బగుపుష్పకకల్పకంబుగాఁ గల్పించి కన
త్కనకవినూత్న రత్నఖచితంబును, నితాంత దంతిదంతాక్రాంతంబును గల
ధౌత విచిత్రచిత్రరచితంబును, గంచుకాంచితబహుపట్టవస్త్ర విస్తీర్ణంబును,
నుభయ పార్శ్వ చర్మనిబంధనంబును, నగు శివజ్ఞానపుస్తకంబు దాను
పరిభాగంబున నుంచియైనను గాదేని శుంభత్కుంభికుంభస్థలంబున నైనసం
దంబుగాఁ బొందించి గంధపుష్పాదిషోడశోపచారంబు లనుపచారంబులుగా శా
స్త్రోక్తప్రకారంబులం బూజించి తానును బరిధౌతశుభ్రవిభ్రమాంబరగంధపు
ష్పభూషణంబుల నలంకృతుండై పుణ్యాహవాచకపురస్సరంబుగా నికేతన దేవత
ల నర్చించి వివిధకళాకలాప పరిస్ఫుటతరాంగుళి శాంకరకథామృతాస్వాదన

రసజ్ఞు లగురసజ్ఞ శివవిద్వద్బాంధవ హితపురోహితాశ్రిత సుతపితాభ్రాతృసో
దర సాదరభృత్యామాత్యు లిరుగెలంకుల గొలగొలంగొలిచిరాఁ దదీయపురో
భాగంబునం బౌరజనంబులతో జనవిభుండు నడుచునప్పుడు ససంభ్రమంబును
సకౌతూహలంబునుగా బలులగుసముద్భటవీరభటులు తద్విమానంబు సమా
నంబుగా నడపునెడఁ బంచమహావాద్యనిస్వనంబులును, భాసురభూసురాశీ
ర్వాద వేదఘోషంబులును, బుణ్యాంగనా మంగళాచరణ విరాజమాన నీరా
జనాజనిత వైభవంబులును, పంచమహాధూపా ప్రతిమంబును జలప్రపూర్ణశాత
కుంభకుంభంబులును, వంది బృందమాగధయూథజయజయధ్వని కలకలంబు
లును, నంగనాభంగుర సంగీతభంగీతరంగిత ప్రసంగంబులును జామరగ్రాహిణి
కరమణికంకణ క్రేంకారనాదంబులు, ధవళశంఖనినదంబును, గంధసింధుర గ్రైవే
యక ఘంటాఘణంఘణారవంబులును రంగత్తురంగాభంగ విశేషప్రసంగ హే
షారావంబులును నొక్కపెట్టున సంభోనిధిధ్వానంబు ననుకరించుచు దశదిశాకా
శావకాశంబు ప్రతిధ్వానంబులీన సకలదేశసమాగతులు ధవళచ్ఛత్రపతాకానీకం
బులు ధరియింప రాజమార్గంబున వచ్చునప్పుడు మహీపాలశేఖరమందిరంబున
కుఁ బ్రదక్షిణంబుగా నేతేర నెడనెడ శాస్త్రోక్త ప్రకారంబున గంధఫలాక్షతల
సర్వతోముఖంబుల బలి యొనర్చుచు, నిత్తెఱంగున ననంగభంగప్రాంగణమంది
రంబునొందించి దివసత్రయంబు లచట మహామహోత్సవంబు లొనర్చి యయ్యె
డ నెయ్యంబున శివభక్తియుక్తులగు బ్రాహ్మణులకుఁ బ్రతిగృహంబుల భోజనంబు
లిడుచుఁ దద్వాసరంబునం బాదపచ్ఛేదనంబును హింసాకర్మంబులు మాని యా
చార్యవర్యుల నాచారపూతంబుగఁ బూజించి తదనుమతంబున భాసురగోభూసు
రాధిపులకు రాష్ట్రంబునకు శ్రేయస్సాధనంబుగ ఛందోలక్షణవిశారదుండును
మృదుమధుర వచనరచనానిపుణుండును, గాంధర్వవిద్యావిదగ్ధుండును నగు వాచ
కోత్తముం డొక్కయధ్యాయంబు పఠియింప నప్పుడు గురువరుండు తచ్ఛాంతిపా
నీయంబులు రాజును సభాసదులనుం బ్రోక్షింప యాచార్యవర్యులకు సుధామధు
రాహారంబున దక్షిణాపూర్వకంబుగాఁ బరితృప్తిం బొందించి తాను నచ్చో
టసకలజనభాజనుండై భోజనంబు గావించి శివకథావినోదంబులం దవిలి సుఖియై
యుండుట కర్జంబు.

క. ఈజాడ జాణచేసిన, రాజునకును మర్త్యులకును రాష్ట్రంబునకున్
దేజంబు మోక్షమార్గము, రాజిల్లును సంశయంబు రాదు మునీంద్రా. 25

సీ. గదములు ముందుగఁ గదలు శీఘ్రంబున, మారిసంకటములు మందటిల్లు
పాపంబు లన్నియుఁ బాసి నాశము లగు, గ్రహవేధ లెల్లను గట్టువడును
విఘ్నంబు లెంతయు విఘ్నంబులై చెడు, దుర్భిక్షదోషముల్ తొలఁగి పోవు
సభియాతివరులు సశ్యంబులై చనుదురు, బహువిధంబులయీతి బాధ లడఁగుఁ

తే. పుత్రపౌత్రాభివృద్ధిచే నొందలి ప్రజలు
తారు బంధులుం దామరం దంపరగుచు
సిరుల మెఱయుదురధిపుతోం గరము మీఱి
యభవుపుస్తకదానపుణ్యంబు మహిమ. 26

సీ. శాస్త్రోక్తగతి శివజ్ఞానపుస్తకము భూ, పతి దానమొసంగి తత్ఫలము నొందు
నన్యుం డేనరుం డైన నాపుస్తకము భక్తి, దాన మిచ్చినం గాంచు దానఫలము
నెమ్మి నివ్విధి చేసి నిఱుపేద యైనసం, పన్నుం డై తద్దాన ఫలము నొందు
మైత్రిచే నెవ్వండు మానితపుణ్యుం డై, మెఱంగువాం డొందుం దత్ఫలము వేగ

తే. సభవ విద్యాప్రదానవిద్యావినేత
యెన్ని పుస్తకవర్ణంబు లన్ని యుగస
హస్రసంవత్సరములు సంయమివరేణ్య
పురహరుని ప్రోలి కేఁగి క్రాంపురముం జేయు. 27

క. మును పదితరములవారిని, వెనుకను బదితరములందు వెలసినవారిన్
మును స్వర్గస్థులం జేయుచు, వెనుకను దా రాజమౌళి వీట వసించున్. 28

మ. తతవిద్యాధిక దాత చారు కరుణా దాక్షిణ్యసంధాత భా
సితవిజ్ఞానవిధాత నేత యగుచున్ శ్రీమంతుండై శాంతుండై
సతతానూనవిమానయానుం డగుచున్ సర్వజ్ఞుండై ప్రాజ్ఞుండై
కృతపుణ్యుండు ద్వితీయశంకరుం డనం గ్రీడించు నశ్రాంతమున్. 26

తే. తల్లిదండ్రులు పుత్రులు ధర్మపత్ని
హితులు భృత్యులు నిజపురోహితులు వెంట
నంటి రానంటం బోవు ముక్కంటిపురము
మహితవిద్యాప్రదానధర్మంబు కతన. 30

క. దానవరిపులకు గిరిజా, జాని యె విభుం డైనయట్లు జగతీస్థలిన్
దానముల కెల్ల విద్యా, దానమె వివరించి తెలియం దలక ట్టయ్యెన్. 31

సీ. ఈవిధంబున నెవ్వం డేని శివజ్ఞాన, పుస్తకం బతులితపుష్పరాజి
రాజితం బైనట్టి రాజశేఖరమంది, రమునం బొందించి యర్చన యొనర్చి
నలలితాషాఢవైశాఖమాసంబులం, బూర్ణిమాతిథుల సంపూర్ణభక్తి
రాజిల్లు చున్న నీరాజనంబు లొసంగ, భవ్యవిద్యాదానఫలము గాంచు

తే. మఱియు శైవున కెవం డేని మహితభక్తి, నలశివజ్ఞానపుస్తకం బెలమి వ్రాసి
దాన మిచ్చిన వివరింప దానఫలము, వినుము వినిపింతు నీకు నోమునివరేణ్య.

తే. ఎన్నం బుస్తకపత్త్రంబు లెన్ని యుండు,
నన్ని వేలయుగంబుల హాయనములం

బొందితోడుత శివపురంబొందియుండుఁ
గంటిభాగ్యంబట్టించు ముక్కంటికరుణ.

సీ. తతపత్త్రయంత్రసూత్రములును శరయంత్ర, తంత్రాసనంబులు
ఘనమషీపాత్రలేఖినులు తదంగంబు, లన్యంబు లుపయుక్తము
గాఁ దేని యధికసూత్రంబై నవస్తుభేదంబు విద్యాంగమేకంబ
విశ్వాసగరిమయు విత్తానుసరణియు, శివభక్తిసంయుక్తచిత్తులకు

తే. దాన మిచ్చినపుణ్యుండు దానవారి
శరునిప్పుటభేదనము నిజశరణముగను
భోగిభూషణుకడ మహాభోగమహిమ
లనుభవించుచు నుండు సంయమివరేణ్య.

తే. తాల్మి నెవ్వఁడు పుస్తకాస్తరణవస్త్రి
ఘనవితానాసనాదులు కర్మనిష్ఠ
మీఱఁగా దాన మియ్య నామీఁద ననఘ
వాఁడు కైలాసపురి నుండువాఁడు సూవె.

క. శివపుస్తకవస్త్రంబునఁ, దవిలినతంతువులసంఖ్య దాతమహావై
భవములు వర్షసహస్రము, లవిరళనిర్విఘ్నపటిమ యలరన్ గాం

సీ. ఎవఁ డన్నివస్త్రముల్ శివభక్తులైనట్టి, వారికిం బెట్టు న వ్వారి
సతఁడవిచ్ఛిన్నవిద్యాదానఫలముల, నతులితభోగసౌఖ్యముల
బాదరతూసన, ప్రావరణచ్ఛత్ర, కౌపీనశయ్యాదికములు మఱి
బాదపూజనము నభ్యంగకస్నానభో, జన దేవపూజనౌషధము
మంత్రోపకరణముల్ మఠము సమ్మార్జన, ధూపదీపంబులు

తే. ములును బుస్తకపఠనంబు మొదలుగాఁగ
భాసురతరోపచారముల్ పంచవర్ష
ములను శైవుల కేవురకలఘుభక్తి
సలుపునతఁ డొందుఁ దత్ఫలంబిల మునీంద్ర.

వ. వెండియు నమ్మహానుభావుండు విశుద్ధతరంబు లగునిరువదియొ
రి వాణిజాత్మునిపట్టణంబు నెట్టనంబుగ నిలిపి తానును గళ
త్యామాత్యహితపురోహితసహితంబుగా విరాజమాన విమ
యాంతరణిసితఘృణితారకంబుగనక్షయము లైనయనిర్వాచ్య
గంబున ననుభవించుచు సదాశివనగరంబునం గరంబు విహారిం
యునుద్విహస్తపరిమితంబుగను, దదధికంబుగనై నధరామండ
బులచే గోమయంబునం జతురశ్రంబుగ ననవద్యవిద్యామరిటప
భ్యంతరంబున సితరక్తనీలపీతాదిచూర్ణంబులచేఁ బూర్ణంబు

బద్ధంబుగాఁ బొందించి యందుపై సమూల్యసుమాల్యవితానంబు దం
బుగా మించ నిర్మించి విచిత్రవృష్ప్యవ్యాకీర్ణంబును, బ్రకీర్ణభూషణగంధసంయుతం
బును, గంగాప్రశస్తంబగు శివజ్ఞానపుస్తకంబు విశ్వాసపూర్వకంబుగ నాద్యం
తం బేకరూపంబై యొప్పఁ గ్రమక్రమంబున సఖిలలోకోపకారార్థము నాత్మ
ప్రవృద్ధియునుంగాఁ బూజించి తత్పూజాపరిసమాప్త్యనంతరంబున శివవిద్యా
చార్యవర్యుల బహురాగభోగప్రకారవివిధోపచారంబుల సర్చించి తదనంతరం
బున శేషభూషణ విశేషభక్తి భూషణసాంద్రులగు పరమయోగీంద్రులకు షడ్ర
సాహారంబులు తోరంబులుగా నొసంగి యుర్విపంబున శివవిద్యాపుస్తకం బర్థి
సర్థం బొసంగి చదివించినపుణ్యం బగణ్యవిద్యాదానఫలంబునుం బొందు నిం
దులకు సంశయంబు వల దని క్రమ్మఱని ట్లనియె. 38

సీ. జ్ఞానంబుచే శివ॰జ్ఞానపుస్తకములో
నొకపద్య మరయైన॰నుచ్చరించు
చదివించుఁ దాత్పర్య॰సరణిఁ బ్రసంగించు
వ్రాయించుఁ దాఁ బూని॰వ్రాయుచుండు
వినిపించు నొరులకు॰వేడ్కఁ దా వినుచుండు
దానిపుణ్యఫలంబు॰దాని వినుము
యిమ్మహి నంతయు॰నుమ్మాజు దానం బొ
సంగిన ఫలముఁ బొ॰సంగఁ గాంచు

తే. మఱియు నెవఁ డేని సంస్కృ॰తమార్గలిఖిత, తాళపత్రసిచిత్రపుస్తకము చర్మ
గుంఠితముచేసి శైవుని॰కొరకు నిడిన, దాన సిద్ధించు విద్యాప్రదానఫలము.

క. జ్ఞానిలిఖించినశంభు, జ్ఞానము శ్లోకంబు పలుక॰శైవున కొసఁగన్
దానం బొసఁగిన విద్యా,దానఫలం బతని కబ్బు॰దానముచేతన్. 40

క. అతఁడు సమస్తేప్సితసం, యుతమును శ్రీకరము నగుచు॰నొప్పువిమానం
బతిశయముగ నెక్కి యుమా,పతిపురి విహరించుచుండుఁ॰బ్రసిద్ధి చెలంగన్. 41

తే. అంతఁ గాలవశంబున॰సఖిలధర్మ, పాలుఁ డైసట్టిధారుణీ॰పాలుఁ డగుచు
విప్రులపైఁ బుట్టుఁ గాదేని॰వేదశాస్త్రి, వేత్తయై పుట్టుఁ దక్క నీ॰వి(ప్రు)ఁడగుచు.

సీ. రజతంబునను మహా॰రజతంబునను దామ్ర
మునఁ గాంస్యమున లోహమునను దారు
వున నారకూటంబు॰నను వంశమున నైన
దంబుగాఁ జతురశ్ర॰మంబు గాఁగ
విత్తానుసారంబు॰వెలయ విద్యాకోశ
మున కెక్క నైపుణి॰స్ఫూర్తి మిగుల

సంతర్బహిస్థలులన్నియుఁ జక్కఁగా
నవ్యసూత్రనిబంధనమ్ము మెఱయ
రక్తచర్మంబుఁ బొదివి ద్వారంబునం నిల్పి
మంజుమంజూషయొకటి రమ్యముగఁ జేసి
గంధజలములఁ గడిగి సుగంధపుష్ప
పటలనిర్మిత మైనట్టి పటగృహమున. 43

విద్యాసింహాసన మన, వద్యంబుగ నందు నిల్పి వైభవమహిమల్
చోద్యముగ వెలయ ఘనశాస్త్రోద్యుక్తంబుగను భక్తి యొప్ప దలిర్పన్. 44

౫. తదనంతరంబ వెండియు మృగమదసంకుమదకుంకుమపంకసంకలిత పన్నీరపూరకర్పూరబంధురగంధంబులచే లేపనం బొనర్చి, బహువిధవిచిత్రసూత్రపటలంబుల నాటోపంబుచేసి భాసురవాసనావాసనానాప్రసూనాభిరామదామస్తోమంబుల నలంకరించి శంఖకాహళతూర్యనిస్సాణఢక్కాహుడుక్కాఘంటానినాదంబులు వినోదంబులుగా మ్రోయ ననవద్యవిద్యాకోశం బగణ్యపుణ్యాహపూర్వకంబుగాఁ బూజించి విస్పష్టంబులుగ సాష్టాంగనమస్కారంబు లపారంబు లొనర్చి తద్విద్యాకోశగృహంబునకు విద్యాస్థానం బనునామంబుగ నష్టహస్తపరిమితంబుగ శిలాజాలంబుల నైన దిట్టంబులగునిష్టకంబుల నైన మృత్తికామయంబున నైన విస్తారదారువారంబుల నైన భాసురద్వారప్రాకారకవాటార్గళవలభీవాతాయనశోభితంబుగాఁ బతాకానీకంబులు భాసిల్ల వితానవితానంబు రాజిల్ల ధ్వజపుంజంబులు రంజిల్ల ఘంటానినాదంబులు టంకంబు లగుకింకిణీసంకులంబులు గంభీరంబులుగ బోరు కలుగ షోడశోపచారంబుల విద్యారత్నకరండంబు ఖండేందుధరుం డగుఖండపరశువునుం బోలె యఖర్వసర్వప్రయత్నంబునం త్రిసంధ్యంబు నుపచారంబులు శోభనంబులుగా నొనర్చుచు సకలదిగ్దేశసమాగతు లగుశివయోగిపుంగవుల సుధాహారంబులచేఁ బరితృప్తి నొందించు పుణ్యంబు గణ్యాకల్పితచిత్తుండై విద్యాదాన ఫలంబునుం బొంది యానందసంలీనహృదయారవిందుండై [illegible] తరంబులవారిని భృత్యామాత్యపరివారసహితంబుగ శాశ్వతైశ్వర్యధుర్యం బగుశివలోకపర్యంబునుం బొంది విషయాదిభోగవియోగి యైన యోగీంద్రునిచందంబునఁ దాను నక్షయంబు లైనసుఖము లనుభవించుచుఁ జిరకాలం బనేకభోగంబులఁ గాంచి యంత్యఁ గాలవశంబున సృష్ట్యంతంబున భూలోకంబున నేకభూపాలుం డై జనియించి యఖండమండితైశ్వర్యసుజ్ఞానప్రజ్ఞాపరిజ్ఞానుం డై యుండు నదియుం గాక శివజ్ఞానరతాత్ములకొఱకు సంతతక్షేమాభిరామంబులుగఁ బ్రస్థానసంయుతంబులును, బంచభౌమత్రిభౌమపరిమాణంబులుగ వాస్తుశాస్త్రప్రమాణంబునం గట్టించి తత్సౌధంబులకు ద్విహస్తార్ధపరిమితంబును, బరివిజృంభమాణ స్తంభఁ

బును విస్పష్టపృష్టివికారరచితంబునుగా నొకమంటపంబు నిర్మించితద్భవనంబు
కుఁజుట్టును.

సీ. పురుహూతుదిక్కునఁ•బుష్పగంధాలయం, బనలునిదిశను మ•హానసంబు
యామ్యభాగంబున•నాతిథ్యసదనంబు, కోణపాశను సమి•త్తుల శగ్మృహంబు
వారుణంబున జలా•వాసనివాసంబు, పవనదిక్కటమున [illegible]శాల
యక్షేశుప్రక్క భాం•డాగార మప్రిభా, గవహారిస్థున సప్త•[illegible]

తే. మలర నిర్మించి వానిపై•నంబుమిశ్రిత, కదళికానగములు [illegible]పంచ
పర్ణసుమభూరుహంబుల•వనులు నిలిపి, దానిపైఁ బంచహస్తమాత్రంబు గాఁగ.

క. ప్రాకారంబు విచిత్ర, శ్రీకరమై వరణములకు•శేఖరమై శో
భాకరమై ఘనతరమ్ము, గ్యాతరమై యొప్ప నిల్ప•నగు [illegible]. 47

శా. నారంగార్జునపాటలీవకుళపు•న్నాగాప్లుభల్లాతమం
దారాశోకకదంబపూగకదలీ•ద్రాక్షావటీశ్వత్థఖ
ర్జూరశ్రీఫలనారికేళబదరీ•సుద్రాక్షముఖ్యావనీ
జారామంబులు దానిచుట్టును సము•త్పత్త్యర్థకై నిల్పం దగున్. 48

వ. తత్పరిసరంబున.

సీ. పరిఫుల్లహల్లక•పద్మనీలోత్పల, పుండరీకకదంబ•మండితంబు
సారసారసచక్ర•చక్రకారండవ, కలహంసమండలీ•కలకలంబు
భృంగాంగనాభంగ•సంగీతపరిపాక, ఝంకారమాధురీ•సంకులంబు
తటముహుర్ముహురుత్ప•తద్వీచి[illegible]ఘాత, సోపానమార్గ[illegible]•శోభితంబు

తే. మారుతోద్ధూతకింధా•[illegible]
పుష్పగుచ్ఛపరాగవి•భూషి[illegible]
కమఠమీనోగ్రకర్క[illegible]
కరము కమలాకరము నిల్ప•బరగు [illegible]. 50

క. వాటికిఁ బ్రాకారంబు క, వాటస్ఫుటగోపురములు•నాటము మిగులన్
గాటమ్ముగఁ దతపరిఘా, పాటవముగ నిల్ప వలయు•భాసిలు చుండన్. 51

వ. తదూర్ధ్వప్రదేశంబున.

క. ముఖ్యంబై దిక్కులకును, బ్రఖ్యాతం బగుచు సిరులఁ•బ్రబలఁగ విద్యా
వ్యాఖ్యాసమంటపమునకుఁ, బ్రఖ్యాతి గవాక్ష మొప్ప•రచియింపవలెన్. 53

ఆ. దాని కగ్రభూమి•దానిల్ప శోభిల్లుఁ, బంచయుగ్మహస్త•పరిమితముగ
దారుఫలకములను•నాలుహస్తంబుల, నెడలు [illegible]•బొడవు [illegible]. 54

సీ. ద్వారకవాటార్గళ•స్తంభకదంబంబు, దీపితప్రాకారగోపురంబు
సదమలకుట్టిమ•స్థానసోపానంబు, మహనీయ గేహళీ•మంటపంబు

మంజులతరసాల•భంజికాపుంజంబు, పరివారదేవతా•పరిసరంబు
వితతవిటంకభా•సితకుడ్యనిచయంబు, ప్రాసాదశిఖరవి•భ్రాజితంబు
తే. బహుళవృషధ్వజతోరణ•బంధురంబు, సతులనానావితానవా•తాయనంబు
కరము శ్రీకరముగ నుశం•కరునిహరుని, సగరు గట్టింపవలె మహో•న్నతముగాఁగ
వ. అందు నీశ్వరు నుమేశ్వరు నిలిపె మఱియును.
సీ. డిండీరమండిత•పాండురాంగునిఁ గాఁగ, మృదుహాసభాసుర•వదనుఁ గాఁగ
వ్యాఖ్యానసమయవి•న్యాసహస్తునిఁ గాఁగ, కరుణాకటాక్షవీ•క్షణునిఁ గాఁగ
సేవితశిష్యప్ర•శిష్యవర్గుని గాఁగ, శాంతికి శాంతిని•శాంతుఁ గాఁగ
ననవద్యహృద్యవి•ద్యాప్రదాయిని గాఁగ, నందితపద్మాస•నస్థుఁ గాఁగ
తే. రూపమించిన సకలేశ్వ•రుని సమస్త,గురుగురునిఁ గాఁగ నిల్పంగ•బరఁగు మృత్స్న
నైన శిల నైన దారున•నైనఁ జేసి, డంబు మీఁగ నంగఁ బన్మందిరంబునందు.
వ. తదనంతరంబు పూర్వోక్తంబుగ విద్యాదానోక్త వైభవంబుల మఠంబును, దదీయపురోభాగంబునం బొంకంబుగ నలంకరించి శాస్త్రోక్తమార్గంబులఁ బంచకవ్యంబుల నభిషేకం బొనర్చి సుగంధగంధతోయంబుల జలకంబు గావించి పుష్పమంటపాధివాసునిం జేసి పన్నీరకప్పూరకహ్వార కస్తూరికాకుంకుమపంక సంకుమదచందనంబుల నాలేపనం బొనరించి దివ్యాంబరాడంబరచి రత్నరత్న కలాపజాల ప్రసూనదామస్తోమంబుల నలంకారలక్షణంబునం బూజగావించి పంచవాద్యనాదంబులు మేదురంబులుగా బోరు కలుగ నీశ! సర్వేశ! స్వామీ! యీపుష్పమంటపంబున నిందు వసియింపుము, రేపు ప్రతిష్ఠ యొనర్పు చున్నారము. భక్తరక్షణం బొనర్ప నీవ సమర్థుండ వని బహువిధంబుల స్తోత్రంబు గావించి మఱునాఁడు షోడశోపచారంబుల నర్చించి ప్రదక్షిణనమస్కారంబులు చేసి గురుస్వాములవ్యాఖ్యానం బొనర్ప నియోగించి యాచార్యవర్యుని యజమానుండు సవినయపూర్వకంబుగఁ బూజించి శివయోగీంద్రులతో భోజనభాజనంబులం బరితృప్తి నొందించి నప్పుణ్యం బగణ్యవైభవంబులు గాంచి సమస్తదురితవిముక్తుండై పితామాతృభ్రాతృసోదర పుత్రపౌత్ర భృత్యామాత్య సహితంబుగా శివలోకంబునం బ్రవేశించి దివ్యవిమానయానుండై పార్వతీజానియుం బలె సామీప్యసాన్నిధ్యవైభవుండై క్రీడించి యంతం గాలవశంబున విద్యాదానమహత్త్వంబున భూలోకంబునందు జ్ఞానయోగంబునం బొంది పరమశివలోకనివాసుండై యుండు నని మఱియు నిట్లనియె.

క. హర్మ్యనిగ్రహకర్తలచోఁ, దరులు బలీవర్దములు నుదాత్తయుఁ గూడన్
ఉరవుగ శివపురి నుందురు, పురమర్దనుఁ డిచ్చు దివ్యపురములతోడన్. 59

క. ఇందుధరగేహకర్తలు, సంబంధిసభృత్యభృత్యు•లందఱు నన్నోకదో
నుందురు పురందరునిపురి, నుందురు హాయిజనకుభక్తి•నొందుచు నెలమిన్. 60

క. శివనామంబు పఠించిన, శివభక్తులు పుణ్యపు లచటఁ జెలువలు [illegible]
శివపురిని జేరి యుందురు, శివవిద్యాజ్ఞానమహిమ శివములు వెలఁగన్.

సీ. రాగభోగము లను రాగంబుతో శంభు, నంచి [illegible] [illegible]
యతనంబునను శివా యతనస్థలంబుల, [illegible] [illegible]
గణికానికాయముల్ [illegible] నెలసిన, [illegible] [illegible]
సురపురంబునను భూసురలీల వర్తించు, [illegible] [illegible]

ఆ. [illegible] [illegible] బంచతత్వమును బొంది, [illegible] [illegible]
[illegible] నింక [illegible] భక్తులు, [illegible] [illegible].

తే. అనఘు యత్యల్ప మైన [illegible] [illegible]
మానుగా ద్వి త్రి హస్త ప్రమాణ మైన
బొనఁగఁ గట్టించె నేని యా పుణ్యమూర్తి
పురవిమర్దను [illegible] [illegible] పురము సేయు.

సీ. పురహరమందిరం [illegible] [illegible]
మము సమచతురశ్ర [illegible] [illegible]
వర్తులంబుగ [illegible] [illegible]
[illegible] నానావర్ణ [illegible] [illegible]
నొనరించి [illegible] [illegible] [illegible]
మయముగా [illegible] [illegible] సిబి
గంధాక్షతము లిచ్చి బంధుర [illegible]
దీపంబు లొనఁగి [illegible] [illegible]

తే. బాణి నీళ్లిడి తన్ముగ [illegible]
నొగి శివార్పణ మని ధార [illegible]
శిరసు ధర సోఁక మొక్కు [illegible] పరమ [illegible]
డురగ కంకణుపురిని విస్ఫురణ నుండు. 64

క. అంతటఁ గాలవశంబున, నంతకు [illegible] ల భోగ మంతయు [illegible]
నంతమున నచ్చి వసుధా, [illegible] రమున సద్ధనవంతుఁ [illegible] [illegible]. 65

క. అతఁడు వెండియు. 66

క. భూసురుఁ డై సమస్త గుణ భూషణుఁ డై [illegible] [illegible]
భాసురుఁ డై సుధీమణియు [illegible] [illegible] [illegible]
భాసవృశుండు జ్ఞానియును నై శివమండలకంబు వెండియుఁ
దా సమబుద్ధిఁ జేసి బహుధా వినియోగము నివ్వటిల్లఁగన్. 67

క. వ్యాఖ్యానసమంటపమునకు, ముఖ్యుఁడు విద్వాంసుఁ డగుచు ముద మలరంగా
వ్యాఖ్యాత యై సదాశివుఁ, బ్రఖ్యాతముగా భజించి భక్తి వహించున్. 68

క. ఈనేర్పున నెవ్వఁడు శివజ్ఞానము విను నొడువు నతఁడు నంస్కారుం డై
దానిసపమశివసౌఖ్యముఁ, బూనికఁ గని తుదకు ముక్తిఁ బొందు మునీంద్రా

క. ఘనశైవశాస్త్ర మహిమలు, వినిపించితిఁ గొన్ని నీకు వేడుక మీఱన్
విను మిఁక నొక్క విశేషము, వినిపింతు నపూర్వ మదిన వీన ప్రతిభన్. 70

తే. కరుణ విలసిల్ల సర్వోపకరణములును
గదము లెల్లను బాఱంగఁ గదుము వైద్య
జాలముల నుంచి యారోగ్యశాలఁ గట్టు
దాతపుణ్యఫలం బెంచ ధాతవశమె. 71

తే. కలితధర్మార్థకామమోక్షముల కెప్పుడు
సరణి నారోగ్య మత్యంతసాధనంబె
కాన నారోగ్యదానంబు కతన ధర్మ
మాది యైనచతుష్టయం బబ్బు నిజము. 72

తే. భూరిరోగార్తుఁ డై నట్టి బుధుని జ్ఞాన
యోగరతుఁ డైన యాశివయోగివరుని
స్వస్థులను జేసి పోషించు సదయహృదయుఁ
డలఘుతరసర్వదానైక ఫలము గాంచు. 73

క. నలువయు వెన్నుఁడు నాకులు
పాలఁతులు భూపతులు యోగముననను విఘ్నం
బులు సేయుదురఁట భోగం
బులు మనుజులు వీడనెట్ట పోషింపం టంచుఁడే. 74

పంచచామరము. సుహీనసురాదివర్ణముల్ సమస్తరోగబాధలన్
మహాత్ములైన వారిపీడ మాన్చినట్టి మానవుం
డహీనసప్తతంతులందు నందరానిపుణ్యముల్
బహూకరింపఁ గాంచు భర్గపాదభక్తియుక్తుఁ డై. 75

క. ఆకాశమునకు నంతము, నాకులు గనలేని చాడ్పున ను ధర నారో
గ్యశాల ప్రదానపుణ్యా, నీకమునకు లేదు తుదిము నీశ్వర వింటే.

ఉ. ఈగుణపుణ్య మెవ్వఁడు మహీస్థలిఁ జేయును వాఁడు గాంచు స
ద్భోగము లెల్ల నంతమునఁ బోయి మహేశ్వరు ప్రోలి వైభవం
బే గుఱి చేయుచుండుఁ దన పూర్వదియొక్కకులంబుతోడ ని
చ్చాగతి భూతసంస్తవము శంభునిదండ సభృత్యవర్గుఁ డై. 77

వ. తదనంతరంబు వెండియుఁ బ్రతిభావంతుం డగుసన్న రుచి ప్రక్రియంబు ప్రాప్తుండైన బుణ్యాశేషంబుచేరుదుర్వలన సుజ్ఞానంబు త్పన్నంబైన నాజ్ఞానమహాత్త్వంబున సంసారంబు నిస్సారంబుఁ జేసి విరక్తుండై యాత్మశేషంబు త్యాగంబు నుం బలె విసర్జించి సర్వదుఃఖవివర్జితుం డై శుద్ధాత్మయై మనసు నిలుచిముక్తుండై సర్వజ్ఞుఁడు సర్వపరిపూర్ణుండు నగునని తత్త్వజ్ఞులు చెప్పుదురు గావున భోగమోక్షంబులకొఱకు విశేషించి గోగ్యమైనవియోగిని దానోపేత చిత్తుం బొసంగి యొరులచే నొండె నతని వెంబడిపక దినదినంబు ననుగ్రహించు మని యుపచారంబులు సేయుచు నుపేక్షింపక రక్షించి స్వస్థునిం జేసిన నతనిగురుభక్తిని గురువులంబలె వీక్షించుచు నిర్విఘ్నంబున మోక్షము పొందు నాత్మన్యావిశేషంబున భవార్ణవంబు దరించునని యిట్లనియె. 78

క. మానీశ్వరశివవిద్యా, దాన మహత్త్వంబు నీకుఁ దాత్పర్యముతో
నే నెఱిగించితి నీవిధి, చే నానావర్ణజనులు చేయఁగ నెల్లన్. 79

వ. అని వెండియు నిట్లనియె. 80

క. శివయోగీంద్రులభక్తులు, భువి నెవ్వరు కలరు వారు పుణ్యము నొందన్
భవములు భవములతుదిను, ధ్వస్తశ్వరయోగి న్ను నారాధ్యుచు నెలకొన్.

క. భవనాన్న పానవస్త్ర, ప్రవిమలశయ్యాస నాదిపరికరములచే
శివయోగీంద్రులఁ బూజం, చవలెఁ మోక్షస్థులైన భక్తజనంబుల్. 82

సీ. శివయోగులకు వస్త్రభవనాదికము లిడి, సేవ నరిద్ధి నై సేయునరుఁడు
వానిపుణ్యఫలంబు మానీశ వినిపింతు, దేహాంబు విడిచి నం హాయుతిని
తరిమిడిముయ్యేడుతెరములవారితో, నుసున్ననుసన్మునివరముఁ జేరి
యచలఁ గాంతానసహస్రాదిమహాభోగ, ములు గాంచి యంచనో జ్వలితమగుచు

తే. నరుణ తేజఃప్రతీకాశమై విరాజ, మానమైన విమానము నెక్కి
కల్పకోటిశతంబు నాకవులు గొల్వ, నిండువేడుకఁ గ్రీడించు నెలమి.

ఉ. అంతట నంతమందుఁ ద్రిపురాంతకుని కెదురు బొసఁగునీరా
కాంతుని బోలుచేరి చిరకాలము నైష్ఠికబద్ధసఖ్యుఁడై
చెంతల స్త్రీసహస్రములు సేవయొసర్చఁగ దివ్యభోగము
త్యంతము గాంచి బ్రహ్మనిలయంబున కేఁగి ప్రమోదచిత్తుఁడై.

క. తావత్కాలం బచట మ, హావైభవ మలర నుండి యనంతరము గో
నీపీఠిఁ గ్రమక్రమంబున, దైవతయతకాదిదివ్య ధామస్థలులన్. 85

మ. బహుధాభోగము లెల్లఁ గాంచి యట భూభాగంబునన్ శ్రేష్ఠుఁడై
మహిదేవోత్తముఁడై జనించి బుధసన్మాన్యుండు నా యోగి సే
వ హితంబొప్పఁగఁ జేసి జ్ఞానముఁ గళావర్ధిష్ణుఁడై యోగముల్
దహీ నభ్యాసముచేసి తన్మహిమవల్లన్ భూరిసంసారముల్. 86

తే. వదలి వాఁడు విరక్తిఁ గైవల్య మొందు
నెవ్వఁ డేనియు శివయోగి కెరఁగ భక్తి
నతఁడు శీఘ్రంబ యోగంబు నధిగమించు
మహిం ద్వితీయతృతీయజన్మములయందు. 87

సీ. క్రతుదేవపూజాగ్నిగార్హ్యాదిభవధర్మ, మతిశయంబుగఁ గర్మయజ్ఞమండ్రు
చాంద్రాయణామలసంభవించినయట్టి, యజ్ఞంబు మఱి తపోయజ్ఞమండ్రు
సంస్తుత్యగతిఁ దపోజపపఠనాదికం, బతులితస్వాధ్యాయయజ్ఞమండ్రు
స్థిరముహాఙుర్మహాఙరీశచింతామహాత్వంబు, సలలితధ్యానయజ్ఞంబటండ్రు
తే. రమణ నధ్యాపనాధ్యయనములు వ్యాఖ్య
శ్రవణ చింతలు నీయేను జ్ఞానయజ్ఞ
మండ్రు గావున నీయేను నార్యులట్టి
పంచయజ్ఞంబు లండ్రు ప్రపంచమునను. 88

తే. సభ్యులెంచిన పంచయజ్ఞములలోన
జ్ఞానయజ్ఞంబు ధ్యానయజ్ఞంబు మేలు
జ్ఞానమునఁ బాసి ధ్యానంబు ధ్యానమునను
బాసి జ్ఞానంబు లేదు తాపసకులేంద్ర.

క. జ్ఞానధ్యానము లిల నే, మానవులకు జితములగును మఱి వాఁడు భవాం
భోనిధి తగ విజ్ఞాన, ధ్యానము లోడలుగఁ జేసి దాఁటు మునీంద్రా. 90

క. నానోపాధివివర్జము, జ్ఞానం బేకాగ్రమునఁ బ్రసన్నము నగుతద్
జ్ఞానము యోగాభ్యాసవి, ధానమున విరక్తునకును దక్కు మునీంద్రా. 91

క. యతనముచేఁ జంచల మగు, శ్రుతిచింతాజ్ఞాన మరయ శుద్ధమును బ్రస
న్నత వెలయదు గావున స, ద్గతియు నాసంగంగ లేదు తర్కింపంగన్. 92

ఆ. ప్రాజ్ఞుఁ డైనయతఁడు భాసురజ్ఞానంబు,
వృద్ధిఁ బొందఁ జేయు విధము నొంటు
మదిని జంత సేయ మఱి చేయఁ గ్రమముగ
వెసఁ బ్రసన్న మగును విమలమగును. 93

తే. అరయ నారంభకాలంబునందు శ్రవణ
మదిక్రియాకులమును జింత నలరు నిష్ఠ
వేళయందుఁ బ్రసన్నత వెలయఁ జేయఁ
బరుగు జ్ఞానంబు నిశ్చలభావమునను. 94

క. పూనిక రాగాదులచేఁ, బూనిన జ్ఞానంబు కలుషమును జలనము న
జ్ఞాన మఘహారము గాదది, మానుగఁ గలుషోదకంబు మాడ్కి మునీంద్రా.

క. పారముగమదిని గడు ని,స్సారము సంసారమనెడు•జ్ఞానికి జ్ఞానం
బారయ శరదంబువుగతి, సారము పర్యాయమునఁ బ్రసన్నతఁ దాల్చున్.

వ. క్షితిమీఁదనైన వారిధి తెఱంగున స్థిరం బయ్యేనేని యప్పుడు జ్ఞానం బని చెప్పంబడు
చున్నది నాదేని యుత్తరం బజ్ఞానంబు పంచయజ్ఞంబులలోన భావనామ
యజ్ఞం బుత్తమంబు రాగాదులచేఁ జెడకుండనేని యాజ్ఞానంబు మోక్షంబని
తెలియంబడు నజ్ఞానపాశబంధంబునం బట్టుండి పురుషుండు ముక్తుండగు
కావున యజ్ఞానపరిక్షయంబునం బట్టుండి జ్ఞానంబుచే ముక్తి వాట్టిల్లు దానా
వశ్యం బజ్ఞానంబు సంసారియైన పురుషుం డజ్ఞుండది కావున నాతపంబు వల
న దమంబునుం బోలె జ్ఞానంబువలన నజ్ఞానంబునకు నివృత్తియైచను. అజ్ఞానం
బు ప్రాప్తించిన రాగద్వేషంబులు పుట్టు నట్టి రాగద్వేషంబులవలన ధర్మా
ధర్మంబులు పొడవు ధర్మాధర్మంబులవశంబునం బట్టుండి శరీరాదులు ప్రభవించు
శరీరంబులు కలుగ సర్వక్లేశంబులు విజృంభించు. అట్టియఖిలక్లేశంబుల సహించు
వానికి శరీరంబు కాంక్షింపవలదు. తత్త్వబోధాతిశయంబునం గాని యవిద్య
నివర్తింపదు. అవిద్యానివృత్తివలనం గాని రాగాదులకు నాశనంబు నాశిల్ల
దు. రాగాద్యుపశమనంబువలనఁ గాని పురుషులకుఁ బుణ్యపాపంబులు క్షయిం
పవు. పుణ్యపాపక్షయంబైనయంత శరీరంబులతోడం గూడండు. శరీరంబు
లభావంబు లయినం గాని క్లేశంబులకు నాశనంబు పొడమదు. సమస్తక్లేశ
నాశనం బైనయప్పుడు ముక్తి కలుగునని వచింపంబడుఁ గావున దేహంబులకు
నఖిలదుఃఖంబులకు మూలం బజ్ఞానంబ యగుఁ దత్త్వజ్ఞానంబునం దక్క
నకిల్బిషకర్మంబులచేనజ్ఞానం బుపశమనంబు నొందదు. అజ్ఞానం బుపశమనం
బైనఁ గాని పుణ్యపాపక్షయంబు గాదు. మోక్షం బపేక్షించిన సన్న్యాసుండు
శివజ్ఞానం బనూనంబుగా నభ్యసింప వలయు వెండియు. 97

తే. వారిసంసారరీతులచే•దర్పణంబు
రంగుఁ జెడబాసి స్వచ్ఛత•నొందుకరణిఁ
జెలుశివజ్ఞానవాసనా•భ్యాసకలన
దగ్ధకర్మల మగుఁ జూవె•బుధుల కెప్పుడు. 98

క. జ్ఞానామృతరస మెప్పుడు, పానము గావించువాఁడు•పరికింపంగా
వా నేరఁ డితరకర్మ, జ్ఞానరసం బర్థిఁ గ్రోలు•సారము గామిన్. 99

క. పరమశివజ్ఞానామృత, మురుభక్తిని గ్రోలకుండి•యుబ్బున మాద్య
త్తరుణీజనతారతిచేఁ, బరితృప్తిం బొందువాఁడ•భాగ్యుఁడు కాఁడే. 100

తే. వృథశివజ్ఞానసుధచేతఁ•దృప్తిఁ బొంది
యొప్పుఁ గృతకృత్యుఁ డాశివ•యోగిమణికిఁ

తే. చిత్తజలజంబులో నున్న శివుని విడిచి,
వెలిని వసియించు వేల్పు సేవించు టెల్ల
బాణి నున్నట్టికబళంబుఁ బాఱవైచి
కడఁగి మోచేయి నాకుటఁ గాదె తెలియ. 118

తే. సర్వపరిపూర్ణుఁ డైనట్టి శర్వుఁ బూని, జ్ఞానచక్షుర్విహీనుండు గానఁ జాలఁ
డుజ్జ్వలం బైనయట్టి సూర్యోదయంబు, కష్టజరజీవుఁ డంధుండు గాననట్లు. 119

ఆ. విశ్వమయునిఁ గాంగ విశ్వేశు నెఱిఁగిన, వానిఁ బాయఁ డలభవానిభర్త
యాత్మ నున్నయట్టి యభవుఁ గానివెఱ్ఱి, తీర్థసేవ మరిగి తిరుగు చుండు. 120

క. మది నున్న తీర్థచయములు, వదలి బహిస్తీర్థములకు వర్తించినచో
మృదుకరమణి విడిచి నేడుఁ, బొదలుచుఁ గాచంబు వెదకఁ బోవుట గాదే.

తే. నిరుపమజ్ఞానసుధ్యాననిరతు లైన
వారు సేవించు చున్నట్టి వారి యెల్ల
యజ్ఞులకుఁ బాపశుద్ధ్యర్థ మైనయట్టి
తీర్థ మగు యోగులకు నదీతీర్థ మనుగనె. 122

చ. నదమలభక్తితోడ దివసంబు తపర్థము నైన జ్ఞానతా
స్పదు లగు యోగిముఖ్యులు కృపామతి నెచ్చట నుండు రాఢ్యులై
యదియె తపోవనంబు మఱి యచ్చటు నూను పవిత్రభూస్థలం
బదియె సమస్తతీర్థతలము మ్యదియె శుభదంబు కుంభజా. 123

క. ఘనతరయోగాభ్యాసము, వీసరింపఁగఁ దలఁచు వాఁడు పోయెడిగతికిన్
జన నేరఁ డెన్ని జన్మము, లొనరించిన వాఁడు తాపసోత్తమ వింటే. 124

తే. అనఘ యోగమవాక్యోక్తి మైనయట్టి
ఫలము ప్రత్యక్షము లిలఁ గాదు పార్వతీశ
భక్తి సుజ్ఞానమునఁ గల్గుగు ఫలము మిగుల
బహుళ మౌ నంగ సత్తె మఱల్పంబు సూనె. 125

క. సురుచిరమణి ధరియించిన, పురుషుండు వెగఁ బొందు ఫలముఁ బొందఁగ నేరం
డురుశిలలు మోయుచుండిన, పురుషుం డమితశ్రమంబుఁ బొందు మునీంద్రా.

తే. అనఘ యంగుష్ఠమాత్ర మైనను సరోజ
రాగము వహింపఁ దేజ మర్థంబు గల్గు
ఘనశిలలు వేలు వహింప నొక్కఫలము లేదు
జ్ఞానికిని గల్గినట్టి పరిజ్ఞాన మనఘ. 127

మ. అతికష్టంబుల తీర్థపదంబులు మహాయజ్ఞంబులును [illegible]
యుతమముల్ [illegible]

మతిమంతులో మది పిని [illegible] మ [illegible] సాక్షి
గతముగా న [illegible] కరంబు నైష్ఠిక [illegible] యోగి [illegible] బుధ [illegible] బూని [illegible].

తే. [illegible] ప్రధాన [illegible] మోక్ష [illegible], [illegible] యోగి [illegible]
బాహ్యరంగ ప్రధానమై మోక్ష [illegible] చున్న, [illegible]

వ. మునీంద్రా! [illegible] యు [illegible]
బుల కనురక్తులై బహిర్ [illegible]
గున భుజంగ [illegible] భ్యాస [illegible] జ్ఞాన [illegible]
గీంద్రులకుం [illegible] చేయు [illegible] నురక్తు
గాదు. మఱియును [illegible]
లై బహిష్కర్మ [illegible]
చార ప్రచారు లైన [illegible] యోగీంద్రులు [illegible]
యుండరు. [illegible] బొందుదు
గావున [illegible] తత్వ [illegible]
లీశ్వరుండు యోగీశ్వరుండు గాని [illegible]
దీపంబు స్వల్పంబైనను [illegible]
నంబు స్వల్పంబైనను [illegible] బొం [illegible]
హూర్తంబైన నను [illegible] ధ్యాన [illegible] తో [illegible]
నుంగాదు [illegible] జ్ఞాన [illegible] యోగి [illegible] సాక్షి [illegible]
యొనర్ప మధ్యంబున దేహం బధా [illegible] విశ్వాస పూర్వ [illegible] బు
నాచార్యసర్వ భక్తియుక్తుండై [illegible]
వంబు లనుభవించి [illegible] యోగీ [illegible]
వంశంబున జన్మించి శివయోగంబు సాధించి [illegible] బుచే
విడిచి [illegible] యై [illegible]
మధ్యమనిష్ఠా [illegible] బుచ [illegible]
ష్ఠంబున నగుచు జ్ఞాన పురుష [illegible]
గావున [illegible] లైన [illegible] యో
గంబు సాధింపవలయు నని [illegible] భావ [illegible]
భసంభవునకుం బార్వతీకుమారుం [illegible] మఱియును

[illegible] రాజ [illegible] మహాత్మ [illegible]
[illegible] రాజేదుల [illegible]
దారా [illegible] అనంత [illegible]
[illegible] నాథ [illegible]

క. లింగారాధ్యగురూత్తమ, రంగన్నిజశిష్యకామిరెడ్డిమహీభృ
త్పుంగవ హృదయాంబుజమధ, భృంగాయితదేహభవ్యవృషవరవాహా. 132

పంచచామరము. సరోజనాభపూజితాంఘ్రిసారసైకభాసురా
సురాపగాతరంగధౌతసోమసత్కళాధరా
ధరాధరేంద్రనందనీసదావిహారసుందరా
ధరాభిరామనాదసంతతప్రమోదమేదురా. 133

గద్య. ఇది శ్రీమద్విక్కనోలిపురప్రసిద్ధ సిద్ధరామేశ్వరకరుణాలబ్ధ సారస్వతవిశ
స్వరోభయభాషాకవితావిశేష పోషితసవరస ప్రబంధసంధానసూత్ర
రాచూరిగోత్ర పవిత్ర సకలబుధాధార కాచారెడ్డికుమార
గురుభక్తి కళాధారేయ మల్లారెడ్డి నామధేయ విరచితం
బైనశివధర్మోత్తర మనుమహాప్రబంధంబునందు శివజ్ఞా
నవిద్యాపుస్తకదానమాహాత్మ్యంబును, నారోగ్య
దానప్రశంసయు, శివయోగీంద్ర ప్రతిష్ఠావర్ణ
నంబును, బంచపుణ్యకథనంబునందు జ్ఞాన
ధ్యానంబులుత్తమంబు లగుటయు శివా
రాధనప్రకారంబు ననుకథలు గల
ద్వితీయాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ





శ్రీ

శివధర్మోత్తరము.

తృతీయాశ్వాసము.



శ్రీకమనీయధరాధర
కార్ముకశరవాత్స్యనేత్ర కాయమానశ్రీ
ర్మూకకాంతిభవ్యచేతః
ప్రాకారనివేశసిద్ధరామమహేశా.

ఆ. అవధరింపు కలశభవునకు, ఘనునకుమారుండు స్కందుఁ డలకుమారుఁ డనియె
ధర్మబుద్ధి శైవధర్మగతిప్రభే, దములు భవ్యముక్తిదములు సూవె.

సీ. అనఘ మఖాదికర్మానురక్తున కిచ్చిన దానఫల మిక జనకంబు
ఘనతపోధనున కిచ్చినదానఫలితంబు, మానితతత్త్వజ్ఞదానఫలము
చిరభక్తిజపిత కిచ్చినదానఫలము సాహస్రగుణశ్రీగా నైకఫలము
శివయోగి కెలమి నిచ్చినదాన మాభూతి, సంప్లవస్థాయియౌ శాశ్వతంబు

ఆ. మఱియు నల్పమైన మహనీయశంకర, ధ్యానరతున కిడ్డ దానఫలము
లవి యనంతసుఖములా బ్రహ్మకల్పంబు, లిచ్చు మెచ్చులకును హెచ్చులరయ

వ. ఎండియు విధిశ్రద్ధాపూర్వకంబుగా దేశకాలపాత్రంబు లరసి పుణ్యక్షేత్రంబు
నందుఁ గృతంబును యథాకాలంబునందు హుతంబును సత్పాత్రంబునందు
దత్తంబును జేసినవి యనంతఫలంబు లిచ్చు. తిలార్ధమాత్రం బయినపాత్ర
మెఱింగి దానం బొనర్చిన నక్షయం బగుఫలము సిద్ధించు శివజ్ఞానభవనధ
రాళధౌతంబును, శివభస్మప్రమార్జితంబు నగునది పాత్రంబులలో నుత్తమ

బగుపాత్రంబు. అదియు యపారసంసార సాగరనిమగ్నులైనవారిని మగ్నులు గాక యుండ నుడుపంబువలె రక్షించు. జ్ఞానప్లవంబు దుష్కృతార్ణవంబు వలనఁ దరియింపంచేయుఁ గావున జ్ఞానపతనత్రాణంబు పాత్రం బుత్తమంబు.

తే. ప్రాజ్ఞుఁ డజ్ఞుల రక్షించి•ప్రబలిపట్టు
లజ్ఞుఁ డజ్ఞుల రక్షింపఁ•దజ్ఞుఁ డగునె
యోడ వారాశిదరిఁ జేర్ప•నోపుఁ గాని
శిలపయోనిధి దరిఁ జేర్పఁ•గలదె యెచట. 5

తే. వేదవిదులైనయొకకోటి•విప్రులకును. భక్తి భుజియింపఁ బెట్టిన•ఫలము కలుగు నొక్క శివయోగివరున కు•ద్యుక్తితోడ, భిక్షమేమాత్రమైనను•బెట్టిరేని. 6

క. శివయోగి యెవ్వనింటను, వివరంబుగ భిక్షనొందు•వెసవానికులం బవిరళతర మగునరకా, ర్ణవ మంతయు వడిఁ దరించుఁ•బ్రతిభ చెలంగన్. 7

సీ. శివయోగి భుజియింపఁ•జేసిన యజ్ఞాగ్ని, హోత్రతీర్థఫలంబు•లొద్దవుచుండు
శాంతాత్ముఁ డగుశివ•జ్ఞాని కొగిర మిడ్డ, ఘనుఁడు మహాపాత•కములఁ బాయు
నొకశైవునకు దృప్తి•యొనర భోజన మిడు, నతఁడు సమస్త వాం•ఛితములందు
శివునిఁ జిత్తమునందుఁ•జేర్చినయోగి భు, జించిన శివుడు భు•జించు టగును

తే. మఱియు నెవఁడేని తనపితా•మాతృతిథుల
ప్రేమ శివయోగికి భుజింపఁ•బెట్టెనేని
వాఁడుముయ్యేడుతరముల•వారితోడ
శివపురంబున కేగి సు•స్థితి వహించు. 8

క. ఒసరించినయన్నంబును, మును శివు కర్పించి యగ్ని•ముఖమున వేల్వం జనుఁ గొంతకొంత గుడువ, ర్యాస కిడవలె నిదియ బుధుల•కొగి విధి యెప్పుడున్.

క. హరపావకగురువిప్రుల, గురుభక్తిని మున్నెయన్న•మొసఁగి యెవఁడు త త్పరమతి నెనుక భుజించును, ధర సాక్షాచ్ఛివుఁడు వాఁడె•తథ్యం బరయన్.

క. మృడునకు మును నైవేద్యం, బిడకెవ్వఁడుమేశభక్తి•హృదయములోనన్ విడి యాయనర్పితాన్నము, గుడుచును బాపంబు మిగులఁ•గుడుచుట కాదే.

సీ. వాణిజ్యమున సంభ•వము లైనకలుషంబు, లనృతార్జితము లైన•యఘగణములు
పంచసూనంబులఁ•బ్రాపించుపాపముల్, కృష్యుద్భవము లైన•కిల్బిషములు
వృద్ధిచేఁ బ్రబలెడి•వివిధదుష్కృతములు, రోషజాతము లైన•దోషములును
దూషణద్యూతాత్త•దురితసమాజంబు, లన్యంబు లైనయ•ంహచ్చయంబు

తే. పొలియు జనులకు శివపదాం•భోజయుగళ, నిశ్చలధ్యానసుజ్ఞాన•నిరుపమాన
నిత్యపావకపూజావి•నిద్రరుద్ర, వేషగురువర్యసేవావి•శేషములను. 12

తే. జలము సమ్మార్జనంబు స•ర్జనము వేష
ణంబు సాధకంబ సు•వనగ నివియు

పంచసూనంబు లన ధాత్రిం బరంగుచుండు
నఘదములు సంతతంబు గృహస్థులకును.

ఆ. ఈశ్వరాగ్ని గురులకిడినట్టి యన్నసై, వేయ్యములు ... వేలువేల
యెన్ని నెన్ని మెతుకులన్ని యబ్దంబులు, ... నాక ... వెలసికొండయ

సీ. ఘృతసూపములతోడ నొసయుస్నిగ్ధము ... లింపు
ధరున కిడ్డఫలమ్ము నశగుణమ్ము
నుపదంశములతోడ నోగిరం బభవున
కతిభక్తి నిడినను శతగుణములు
సాత్వికోదన మద్రి జాజా... కెలము...
సర్పించు ఫలము సహస్రగుణము
శాలినైవేద్యంబు శూలి కిచ్చిన ఫల
బంచితనయుతగుణాధికంబు

తే. మఱియుఁ గలమాన్నము ... సంగ ... విభంగు
నకు నొసంగిన లక్షగుణముల వెలయుఁ
జెలఁగి యీరీతి శాలివిశేష ఫలము
లంతకంతకు నభివృద్ధి సలరు ... 15

క. వ్యంజనయుతముగ దర్పక, భంజనునకు ... మొసఁగు ఫలము గణింపఁగా
రంజిల్లు నంతకంతకు, మంజులగతి నది ప్రవర్ధమానం బగుచున్. 16

ఆ. వరికరంబులచేతఁ బరిమళించెడు శాక, ... షడ్రసములు గాఁగ
నాగకంకణునకు నైవేద్యమిడఁ గల్గుఁ, గోటిఫలము కోటికోటిగుణము. 17

క. క్షీరాన్నం బభవునకుప, హారం బిడఫలము మఱి శతాధిక కోట్లా
మీఁదు నది శర్కరాన్విత, మైరంజిలుసేని శతశతాధిక మగుయున్. 18

ఉ. మామిడిపొండ్రతీండ్ర యగు మాధురి మీఱఁగ ఖండశర్కరా
స్తోమముతోడఁ గప్పురముతోడను శోభగఁ గూర్చి పార్వతీ
కామినిభర్తకుం బ్రియము గా నుపహార మొసంగఁ బొందుగా
నామహిమంబు దా శతగుణాధిక కోటికి సాటియై తగున్. 19

క. పరిమళ మిళితముగా న, ప్పరమేశున కిడినయట్టి పానకముఫలం
బఱిముఱి మామిడిపొండ్రం, గరమొప్పు పుణ్యఫలము గలుగు మునీంద్రా.

వ. వెండియు నఖండసుధాఖండ ఖండమండిత సుధారంభ రంభారసాలజాంబవద్రా
క్షాక్షీణబదరీఖర్జూరవారంగుచ్ఛావిస్మృమరరసవిసరసమగ్రజాగ్రత్పరిపచేళిమంబు
లైనఫలంబులు సపరిమళంబులుగా నుపహారంబు లిందురేఖాకిరీటునకు సమర్ప
ణంబు గావించిన సుగంధబంధురపానకోపహారంబులఁ గలయగణ్యపుణ్యంబు
సిద్ధించు. మఱియు హైయంగవీననవీనపరిపాచితాఖండఖండ శర్కరాసంప

ణావధ్యగ్రోదగ్రఘృతప్లుతసంజనిత మాసపిష్ట స్పష్టవిస్తృతలడ్డుక ప్రముఖ్యంబు
లగు పిండివంటలును, స్వర్ణస్వరూప సూపప్రాజ్యసంయోజ్యరాజద్రాజాన్న
పానభక్ష్యభోజ్యలేహ్యచోష్యంబు లైనబహుపదార్థంబులును, లింగాదిగుణ
మూర్తి యైనకందర్పదర్పవిభంగునకు సమర్పణం బొనర్చిన నసంఖ్యాకంబైన
ఫలం బనిర్వాచ్యం బని క్రమ్మఱ నిట్లనియె. 21

తే. అన్ని యని యిన్ని యని ధాత్రి నెన్న నేల
యింపు సొంపు జనింపంగ నీశ్వరునకు
నెంతచవులుట్ట నైవేద్య మెంత యిడిన
నంతయంతఫలం బబ్బు నంతమునను. 22

క. ఈశ్వరసన్నిభులగు యో, గీశ్వరులకుఁ గల్గుమహిమ లెన్నియు నెన్నన్
శాశ్వతముక్తిప్రదములు, విశ్వాసముతో వచింతు వినుము మునీంద్రా. 23

శా. నానాశైవపురాణపారగులు చింతాకర్మవేత్తల్ శివ
ధ్యానారూఢవిశేషమానసు లవిద్యాధ్వాంతతీవ్రాంశువుల్
జ్ఞానామానససరోమరాళములు సంసారాటవీపావకుల్
మౌనీంద్రా శివయోగిపుంగవులు శ్రీమచ్ఛంభుమూర్తుల్ ధరన్ 24

మ. ఎవఁ డత్యంతము నిష్టపైతృకమునన్ హేవాకపాకక్రియన్
శివయోగీంద్రుల కారగింప నిడినన్ సంతృప్తచిత్తంబులో
భవముల్ వాయఁ బితాళితోఁ సతఁడు నిష్పాపప్రభాశాలియై
శివలోకంబున కేఁగి యుండు నపరశ్రీకంఠుఁడై పొందుగన్. 25

సీ. శివయోగిఁ బ్రేమ దర్శించిన సిద్ధించు, సతతగంగానదీస్నానఫలము
శివయోగిఁ జేరి భాషించినఁ గల్గు నం, చితసర్వతీర్థాభిషేకమహిమ
శివయోగిపాదరాజీవంబులకు మ్రొక్క, సర్వపాపములు నాశంబు లగును
శివయోగికిని సేవఁ జేసిన నిరతంబు, శివలోకపదవి సుస్థితిని గలుగుఁ

తే. గాని శివయోగి నెవ్వఁడు పూజసల్పి
తృప్తిఁ బొందించు హరివిధాతృప్రముఖ్య
దేవతలు వానిపితృసంతతియు నతృప్తి,
పొందుచుందురు శివయోగిఁ బొగడ వశమె. 26

వానిపితృదేవతలు పూజ సల్పి, తృప్తిఁ బొందుదు రతుల ప్రదీప్తి మెఱసి
కర్షకులు ధాత్రి నాసబు గలుగుచుండఁ దృప్తిఁ బొందరె యతుల ప్రదీప్తి మెఱయ.

యోగికి తిథిదినమున విని, యోగమున భుజియింపఁ బెట్టినుద్యుక్తిని ద
ర్యోగమున నిజకులంబున, యోగీశ్వరుఁ బోలుకొనుకునొనగినతఁడు గనుఁడ్.

క. ఏమకాని యెవ్వఁ జేని తిథి వేళలఁ గాని భవానివల్లభుం
డనరఁగఁ బూజ సల్పి ప్రమదంబున యోగివరేణ్యుఁ దృప్తిచే

సిన మఱి వానితండ్రియుఁ బ్రసిద్ధికి నెక్కినను తత్పితామహుల్
పనివడి తృప్తులై చెలఁగి పాడుదు రాడుదు రెల్లభంగులన్. 2

మ. హరయోగీశ్వరుఁ డాగృహస్థుగృహమధ్యశ్రేణి కేతెంచినం
బరమజ్ఞానము కల్గి తండులముఖప్రాజ్యౌషధీవర్గముల్
పరికింపంగఁ దదీయకుక్షిఁ బడుతద్భాగ్యప్రభావంబునన్
సురలోకంబున కేఁగి గల్గెఁ దమ కంచున్ సంతసిల్లుం జుమీ. 3

తే. భక్తకోటులవిశ్వాసపథము చూచి, భక్తి వారి ననుగ్రహింపంగఁ దలఁచి
పార్వతీజాని యతిథిరూపమున వచ్చి, సంచరించును భక్తవత్సలుఁడు గాన.

సీ. అది గాన నింటికి నరుదేర నతిథికి, నెదు రేఁగి వందనం బెలమిఁ జేసి
పరిణామముగ నర్ఘ్యపాద్యాసనస్నాన,భోజనశయనముల్ పొందుపఱిచి
మలినదేహుం డైన మలినాంబరుం డైన, దూషాఢ్యుఁ డైన విరూపుఁ డైన
నీశ్వరతుల్యయోగీశ్వరసదృశుఁగాఁ, దలఁచుచు మఱియొందు దలఁపవలదు

తే. మఱియుశివయోగిహృదయపద్మమున నెప్పుడు, భాసురజ్ఞానగంధలుబ్ధమత్త
మత్తభృంగంబుఁబోలిప్రేమమునఁబొదలి, కుండలీశ్వరకుఁడలఁదుండు నెలమి.

వ. అది గావున.

క. శివయోగీంద్రుని భక్తిని, శివభక్తులు ప్రేమఁ బూజ సేయఁగ నలయున్
శివలోకంబున సాక్షా, చ్ఛివుఁ డతఁ డలశివుని బూజ సేయుట గాదే. 3

సీ. ఎవ్వరు పరమయోగీంద్రుల కెగ్గించి, దూషింతు రత్యంతదోషమునను
వార లంతమందు వారింపరానియు, ఘోరపాపములు చేయంగ నోడి
గురినధోముఖులూర్ధ్వచరణులై నరకకూ, పములదావాగ్నికుండములయందు
బడి క్రిమికీటముల్ కడు నొడల్ ఛేదింప, వెనసగ్నికీలలు వేఁచుచుండ

తే. దప్తతైలఘటంబులు తప్తవాలు, కాఖ్యయంత్రఁబులును మొదలైన వివిధ
బాధలను డస్సి నరకకూపములయందుఁ జేరి దుఃఖింతు రారవిందార్కచంబు.

శా. రారో కింకరులార భర్గగుణవర్గద్వేషకుల్ దూషకుల్
వారల్ నాపగవారు మీరు కడిమిన్ వారిండ్ల కత్యుద్ధతిన్
బోరో పోయి మదీయపాశములచేఁ బొందించి బంధింపఁ జే
కోరో నాదగునాజ్ఞ నంచు వడిఁ బల్కున్ సౌరి దూతావళిన్ 36

క. దండధరుపురిని వారల, వెండియుఁ బరితప్తులు గను ద్రేల్చుచు జిహ్వల్
ఖండింతురు చెండుదు, ర్దండత మఱిపెక్కుగతుల దండింతు రొగిన్. 37

క. హరయోగీంద్రుని నవ్విన, దురితాత్ములు మూఢజనులు తుది దుఃఖితులై
నరకములలోన వడి, బడు, దురు తథ్యము తమపిదాళ్ళతోడం గూడన్. 38

క. శివయోగినింద వినియెడి, యవివేకులు తనువు వెడల నంతము నందున్
దఫలి నిరకంబు మోచదము, భువి చనువంబాక యమునిపురి నుందు రొగిన్.

తే. యోగివర్యునియపవాద ముచ్చరించు
వాఁడు ప్రియపడి వినుచుండు వాఁడు పోయి
రౌరవంబునఁ బడు చుండు రౌర వారు
దోషు లంచును రోయ నిర్దోష సుమతి. 40

తే. పూని శివయోగిదూషణం బునకు నిచ్చ
గించుకొనువాఁడు మించి దూషించువాఁడు
వినెడు వాఁడును దూషింపు మనెడువాఁడు
సహచరుం డేవురును బాప జాతు లండ్రు. 41

వ. ఇట్లు శివయోగీంద్రపాత్రత్వంబు విచిత్రంబుగాఁ బవిత్రంబని యుదాహరింపఁ బడియె. ఇంక నొక్క విశేషంబు కలదు సావధానుండవై వినుమనియిట్లనియె. అపాత్రంబజ్ఞాన పంకనిర్మగ్నంబును, సవుణ్యాగ్రావాక్రాంతంబును, సద్గుణవిహీనంబును సనాత్మరక్షాదక్షుం బై యుండు మఱియును. 42

చ. కలశజ పచ్చికుండ నుదకంబులు నింపఁ దలంచి నింపినన్
సలిలము లింకఁ బాత్రమును నాశనమై చెడిపోవుకైవడిన్
దలఁప నపాత్రమందిడిన దానము దానము పట్టినట్టియా
ఖలుఁడు చెడున్ గణింప నటు గావునఁ బాత్రల కిచ్చుటొప్పగున్. 43

సీ. ఊషరక్షేత్రంబు లొప్పగాఁ ద్రవ్వించి, గట్టివిత్తుల మొల్వఁ బెట్టినట్లు
భస్మంబులోపల బహువిధంబులఁ బూని, విఱివిగా హోమంబు వ్రేల్చినట్లు
గహనభాగంబునఁ గళ లెల్ల విలసిల్లఁ, గా నిండువెన్నెల గాచినట్లు
సౌఖ్యహీనుం డైన షండుని వీక్షించి, కోరినామాత్రి సై కొనినయట్లు

తే. హిమధరాధరకన్యకాధీశచరణ,
సురుచిర ధ్యానసుజ్ఞానశూన్యుఁ డైన
బ్రాహ్మణునిజన్మ మరయ నిష్ఫలము సూవె
యతనికిడుదాన మదియు నిరర్థకంబు. 44

తే. లోహమయ మైన యుడుపంబు లోన నెక్కి
మూఢుఁ డబ్ధిని దానిం మునిఁగినట్లు
దాతయు గృహీతయజ్ఞాన తాపయోధి
యందుఁ బడి మున్గుదురు సంశయంబు లేదు. 45

క. తా సర్వభూతసముఁ డై, భాసిల్లుచుఁ గరుణతోడఁ బాయనిభక్తిన్
జేసినదానము ముఖ్యం, బై సత్పాత్రత వహించు సందఱుఁ బొగడన్. 46

క. దీనాంధకృశాతురులకుఁ, దా నిచ్చినదాన మిలఁ బ్రధానమ్ము నయసం
ధానము నిశ్శ్రేయస్సో, పానము దాఁ బోషు నదియె పాత్రం బనినన్. 47

ఉ. జ్ఞాననిధాను లుత్తములు సాధువు లర్థులు గారు నిస్పృహుల్
దానము వారికిచ్చిన ప్రధానము వారల కివ్వి స్వల్పమై
నానొనరింప రిట్టిది ఘనంబగు నాచ్యవనాదిసంయముల్
దానముఁ బట్టఁ గోరుదురు తాము నుదాతృసురక్షణార్థమై. 48

క. దానండు ప్రార్థనీయుఁడు, దానమునకు సామమును దయచే నెందుఁ
దానమునను సిరి మఱియుఁ, దానమునను లేమి యడి యథాస్థితిఁ గలుగున్.

తే. పంచజనులను జేరి ప్రపంచ మరసి
యర్థి బోధించు నర్థ మిమ్మనుచుఁ దనకు
జగతి నర్థిత్వ మధికకష్టంబు ప్రాగ
దానఫల మెక్కుడగుఁ జూడ మానివర్య. 50

తే. దాత గనుఁ గాని కృపణుండు దైన్యవృత్తి
డివిరి నూటికి రెండు బోధింపు చుండు
నిట్టి దురవస్థ నిడ లేని యట్టి కోదువ
జన్మ జన్మంబులను గాము జగతియందు. 51

తే. దాతకును శుభము లిచ్చుఁ దా దాత యగుచు
నిట్టి యర్థిని నెవరు పూజింప రవని
దానమున స్వర్గమబ్బుఁ బ్రదాత కెలమి
నర్థికన్నను మఱిసిద్ధుఁ డవనిఁ గలఁడె. 52

క. బహుధావదాన్యుఁ డుండిన, గృహమున కేతెంచి యర్థి యింపొందంగా
నిహపర ఫలయుతుఁ జేయుఁ, సహజంబుగ నెవఁడు పూజ సల్పం డతనిన్.

క. నిరతము యాచ్నావృత్తిఁ, దిరిగెడు యాచకుల సన్నుతింపఁగఁ బూజ్యుల్
పరమవదాన్యులు వారే, గురు లగుదురు సరని సిరులఁ గూర్చుటకతనన్.

ఆ. దాత యర్థివలనఁ దగ గతదురితుఁ డై, తేజరిల్లు చుండు దిక్కులెల్లఁ గ
భూతిమార్జనంబు చేతఁ గందెసఁ బాసి, యద్దమతి విశుద్ధమైనకరణి. 55

వ. ఇట్టిదానంబులు పాత్రాపాత్రంబు లరసి కాలగతున కత్యంత ప్రీతికరంబులై సదివసంబుల సలుపుచుండవలయు. వెండియు సుధాకరభాస్కరోప రాగయోగంబులు, దక్షిణోత్తరాయణసమయంబులు, విషువవ్యతీపాతవేళలు, నితాంతసంక్రాంతిభేదంబులు నాది యైనసమస్త పుణ్యకాలంబుల భక్తియు, భావంబును బ్రీతియు విశ్వాసంబును బ్రతి పత్తియు ననెడి నీయేనును శ్రద్ధాపదంబునకుఁ బర్యాయపదంబులండ్రు. అట్టిశ్రద్ధయజ్ఞానసుకృతంబులకుఁ గన్న తల్లివంటిది. కావునఁ బత్సరమశ్రద్ధయ భావంబునందుఁ బొందుపఱచి సత్పాత్రంబునందు దానంబొసంగిన ననంతపుణ్యఫలం బగు నని శైవశాస్త్రంబులు ప్రతిపాదించుచున్నవి. తిలమాత్రంబైనను దీనాంగకృపణార్థులగు నర్థులకు న

ర్థంబు లిచ్చిన పుణ్యపరుం డైనపురుషుం డిహలోకంబుల వాంఛితంబు లను
భవించు నని వచింపుదురు కాన శ్రద్ధయ సకలంబునకు మూలంబు శ్రద్ధార
హితంబైన ఫలంబు సంభవింప దని కుంభసంభవునకు సదాశివ సంభవుం డా
నతిచ్చి క్రమ్మఱ నిట్లనియె.

సీ. ధర్మాత్మ యాశివ ధర్మాగమములందు
శివునిచే మున్ను వచింపఁబడియె
శివమూలసలలితా శ్రితము లనంత శా
ఖావిరాజితములు కర్మ యోగ
భేదంబు లఖిలగు ణోదయంబులు శుద్ధ
ములు సూక్ష్మములు మహా ఫలచయములు
ఘోరసంసారాబ్ధి తారకంబులు సనా
తనములు హింసావి తానదోష

తే. ముక్తములు దోషవర్జిత ములును సర్వ
భూతహితములు శ్రమభంగ ములును బహువి
ధము లటం చని శివయోగి తతుల చేత
నవి నిరూపింపఁబడియె నో యనఘచరిత. 57

తే. సత్యము నహింస క్షమయును శ్రద్ధ యింద్రి
యైక నిగ్రహమును వ్రీడ ధ్యాన మిజ్య
తపము దానంబు ననెడియీ దశవిధములు
ధర్మలక్షణములు సూవె తాపసేంద్ర. 58

తే. ఆపదింటిలోఁ గొన్నియు నన్నియైన. నలువువారికి శివుని సంస్థానసరణి
జీవు నెక్కటి యిల సర్వ భూతములకు, సర్వసాధారణం బైన చందమునను

తే. భోగములు ధాత్రిపై సర్వ భూతములకు
నరయ సాతిశయంబు లై నట్టికరణి
బహుళపుణ్యవిశేషంబు మహిమ భోగ
చయము శివపురిలో సాతిశయము సూవె. 60

క. పూని శుభాశుభ ఫలములు, మానవు లిలఁ గాంతురట యుమాధవపురిలో
మానుగ శివధర్మఫలం, బూనక భుజియింతు రశుభ మొక్కటి దక్కన్.

క. ఎవనికి నెంతటిపుణ్యం, బవు శ్రద్ధాపాత్రమహిమ యతనికి మీఁదన్
శివపురి నంతట భోగము. లవిరళతను సాతిశయము లై తెలియఁబడున్. 62

క. స్థానప్రాప్తి సమం బగు, జానుగ భోగములు సాతిశయములు గిరిజా
జానిపురిఁ గాన పుణ్య మ, నూన మహాభోగవాంఛ నొనరింపఁ దగున్. 63

ఉ. ఆనగరోత్తమంబు ప్రమథాధిపసిద్ధవిహారభాసుర
స్థానము దానికిం గలియుదారులకుర్క సకలాధిపత్య మిం
పానఁగఁ గల్గ దాత్మవిభవాధిపతిత్వము దక్క నద్రిజా
జానియె పెద్ద యచ్చటికి సర్వజగత్పతి యయ్యెగావునన్. 64

అ. జ్ఞానయోగరతులు పూని కొందఱు ముక్తు, లగుదు రందుఁ గొంద ఱచ్చటనుండి
భోగకాంక్షులగుచు భూలోకమున కరు,దెంచి, జిత్తమలర మగిడి వత్తు రనఘ. 65

క. ముక్తిమదిఁ గోరు వాఁడు వి, రక్తిని బహువిధభోగరక్తి నసలి యు
ద్యుక్తిన్ శాంతుండగు, వ్యక్త శివజ్ఞానవైభవం బొందుక్. 66

క. చేకొని యన్యాయస్థుఁ, డై కడసి ప్రసంగవశత నైనను మునిజుం
డేకొలఁది నీశుఁ గొలిచిన, నాకొలఁది ఫలం బొసఁగు నతఁడు మునీంద్రా.
వ. అది యెట్లనిన. 68

సీ. అశుచియై నక్తదీక్ష నార్చనం జగువాఁడు, పైశాచలోక వైభవముఁ గాంచు
గోపియైయినవమాఱు రుద్రుఁ బూజించిన, వాఁడు రాక్షసలోకవాసి యగును
మద్యమాంసాశి యై మన్మథేశు సేవించి, కనుచుండు యక్షలోకంబు సుఖము
పలుమాఱు శివగీతములను గొల్చినవాఁడు, గంధర్వలోకసౌఖ్యములఁ బొందు
తే. మదిని గామించి హరు నైదుమాఱు లర్థిఁ
గని భజించినవాఁడు స్వర్గమున నిలుచుఁ
గాంక్షియై యేఁడు వారముల్ కాలగళుని
బ్రేమ వినుచుండువాఁ డుండు సోమపురిని. 69

తే. గంధపుష్పాక్షతములఁ శంకరుని నేడు.
మాఱులర్చించువాని కమ్మారవైరి
యొనగఁ బ్రాజాపతి స్థానమొసఁగి సకల
భోగముల నిచ్చు సలలితాభోగమహిమ. 70

క. మారహరు భక్తి నెనిమిది, మాఱులు గాయత్రిచే సమగ్రతవేదా
చారుఁడు పూజించిన వి, స్ఫారతర బ్రహ్మలోకపదముల నుండున్. 71

క. నవవారంబుల నేమా, నవుఁ డురుతరభక్తిఁ బ్రసన్నంబున వెలయన్
శివుఁ బూజించినఁ దన్మా, నవుఁ డెంతయు విష్ణుపట్టణమున వసించున్. 72

వ. వెండియు నవ్విష్ణులోకంబునకన్న నూర్ధ్వప్రదేశంబున. 73

సీ. గురుతరకర్మ యోగులకు నావాసంబు, ప్రమథవర్గములకు రచ్చపట్టు
భృంగీశ్వరునకు నింపెసఁగు నాట్యస్థలం, బంబికాకాంతవిహార భూమి
నందికేశ్వరున కానందని కాయంబు, బహుభోగభాగ్యసంపదలకెంకి
విఘ్నేశ్వరునకు నిర్విఘ్ననిశాంతంబు, రాజపూజాళికి నిజగాజగాని

తే. చండమార్తాండకోటి ప్ర•చండతాప
మానలసమానదివ్యవి•మాననిరుప
మానమై యొప్పురుద్రస•మ్మాన మగుచుఁ
బుణ్యనిలయంబు కైలాస•పురవరంబు. 74

వ. మఱియు నప్పట్టణంబు నెట్టనంబుగం గనుపట్టువజ్రవైడూర్యకురువింద మరకత పద్మరాగశాతమన్యవ శిలాజాలప్రవాళ పుష్యరాగ ముక్తావితాన ప్రముఖ చిరత్న రత్నఖచితకుట్టిమస్థాన సోపానవిరాజమాన దేహళ్యనర్గళా నర్గళ ద్వాఃకవాటగోపుర ప్రాకారసౌధాట్టాలకంబును, సిద్ధరస ప్రపూరిత సరస్సరిత్కూలంకష సముత్తుంగా భంగ తరంగజాల డోలారిరంసహంసీహంస సద్విహంగ వినోదనాదంబును, గల్పకానోకహవ్యూహ పరిపచేళిమ ఫలగుచ్ఛభారానమిత శాఖాశిఖామంజు మంజరీపుంజసంజాత మంజుల మరంద సందోహబాధుర సుగంధలోలుప భ్రమద్భ్రమర ఝుంకార సంకులంబును, గందర్పవిభంగ శరచ్చంద్రసాంద్రచంద్రికా నిరంతర పరిధౌత హర్మ్యంబును నిందిత భోగాభోగయోగంబునై యొప్పునప్పురంబునందు శాశ్వతైశ్వర్యభాగంబులను రాగంబున నభిలషించి కర్మయోగధ్యాన పరాయణు లొక్క దినంబు విశ్వాసంబున విశ్వేశ్వరుఁ బూజింప వసియింతురట. అమ్మహాదేవు నశ్రాంతంబు నితాంతంబు నర్చించిన ఫలంబు వాచామగోచరంబె మని వర్ణింప వచ్చునది గావున నతని మాహాత్మ్యంబె విచారణంబునను, భవరోగ విరాగంబు వలనను, బరమాత్మ యగుశివునియందు భక్తిభావంబులు దగులుపందగు. ఇట్లు క్లిష్టకర్మంబులనై నశివారాధనం బొనర్చిన నరులు తత్తత్కర్మ భావానురూపంబు లైనస్థానంబులు గాంతు రదియె రెండవశివపురం బదియె కర్మనిష్ఠులకుఁ బునరావర్తనంబని పలుకంబడియె నని వెండియు నిట్లనియె. 75

తే. అనఘ తచ్ఛివపురి కూర్ధ్వ•మునను గలవు
మూఁడులోకంబు లపరూప•ములు విశుద్ధ
ములు ననిర్వాచ్యవైభవ•ములు భవాబ్ధి
తారణంబులు నిర్వాణ•కారణములు. 76

క. నాపురమును దీపించును, మాపురమును బాలచంద్ర•మౌళి సదా తాఁ
గాఁపురము సేయు చుండును, హాపురమును గరము సిరుల•నలరుచు నుండున్.

శా. ఏలోకంబున కేఁగునట్టిపురుషుల్•హేలావిలాసంబులన్
భూలోకంబున కేఁగు దెంతురు మహా•భోగంబులుం జెల్లినన్
నాలోకస్థులు నార్యలోకగు లుమా•నారీశలోకస్థులున్
భూలోకంబున కేఁగు దేరు తుది శం•భుస్వామిసన్మూర్తులై. 78

సీ. స్వాంతనితాంతవిశ్రాంతశాంతునిఁ గాఁగ, ముదమొప్పుచున్నషణ్ముఖునిఁ గాఁగ
దప్తకాంచనసముద్దీప్తదేహునిఁ గాఁగ, భవ్యలోకానుకంపకునిఁ గాఁగఁ
ద్రితయసంఖ్యశిఖాపరిస్ఫుట మౌళిఁగా, రూపింపఁ దగుబాలరూపిఁ గాఁగ
వలను మీఱినశిఖావళవాహనునిఁ గాఁగఁ, దగ నొప్పుఘనశక్తిధరునిఁ గాఁగ

తే. వాంఛనన్నిట్లు కనుఁగొను వారలకును, మత్ప్రదధ్యానరతులైన మానవులకు
మామకీనప్రధానధామం బొసంగి, నిందు వేడుకఁ గరుణింపుచుండు నెపుడు.

క. నాలోకంబున కూర్ధ్వం, బై లాలతపుణ్యమహిమ నతిశయ మగుచుఁ
శ్రీలు విలసిల్లుచుండును, మాలోకము భాగ్యవిజితమాలోక మనన్. 80

వ. అందు.

సీ. బ్రహ్మాదిసురగణప్రస్తుతచారిత్ర, తపనీయగిరిధన్విధర్మపత్ని
చండముండాసురఖండనోజ్జ్వలపాణి, జగదుద్భవస్థితిక్షయనిదాన
లోకరక్షణసమాలోలదివ్యకటాక్ష, బహుభక్తలోకకల్పద్రులతిక
నారదాదిమునీంద్రనతపాదరాజీవ, భూరిచతుర్దశభువనకర్త్రి

తే. అంబ జగదంబ సర్వగుణావలంబ, పుణ్యనికురుంబ విభ్రమాద్భుతవిడంబ
తను భజించినవారికిఁ దనియనిచ్చు, వర్ణితములైన తనలోకవైభవములు. 82

క. ఆదేవి లోకమునకును, మీఁదట శతకోటికోటిమిత్రద్యుతిచే
మేదురతరభోగంబుల, శ్రీదార్ఢ్యం బలరఁ బరమశివపుర మొప్పున్. 83

వ. అప్పురంబున కధీశ్వరుండు. 84

సీ. ముప్పన్నె పులితోలు మొలను గట్టినపెద్ద, గాలిమేపరిపాముల్ గలుగుఱేఁడు
కలికిజాబిలిపువ్వు తలను జేర్చినదొర, వేల్పుముత్తపుటింటి నింటిజోదు
నొసలగ్గిలపుచూపు పస లెసంగెడుసామి, చల్లగుబ్బలికూర్మి యల్లుఁ[illegible]
నల్లదేవరకోలపల్లె వేసినమేటి, విసము గాసము గాఁగ మెసఁగునయ్య

తే. కొలఁది మీఱంగఁ దను బత్తిఁ గొలచినట్టి
వారి నందఱ ధనవంతవారిఁ జేసి
పురములోపల మించి కాంపురము లుంచి
యేచి కరుణావిధేయుఁడై ప్రోచు నెలమి. 85

సీ. కాకోలవిషరుచికాలకంఠంబులు, నస్థిమాలాంచితోరస్థలంబు
లర్ధచంద్రకళాసమగ్రమూర్ధంబులు, నలికభాగసముజ్జ్వలాంబకములు
అహిరాజభూషాసమాశ్రయగ్రీవంబు, లభ్రగంగామస్తకాగ్రతలము
లంబరీకృతమాతంగచర్మంబు, లతిదరహాసపంచాననములు

తే. లేనివారప్పురంబున • లేరు ధరకు, రారు దోషంబు మదికిని • దేరు శశులు
గారు వైభవములు కోరఁ • బోరు సుగతి, చేరుసుకృతంబుఁ జేసిన • వారు వారు.

వ. వెండియు నేకద్విత్రితయచతుర్థ పంచమషష్ఠసప్తాష్టనవ వారంబులు తత్త జనుఃరూప కర్మంబులచే నంబికాపురంధ్రీమతల్లి శావల్లభునుల్లంబు నుల్లసింప నర్చించి తత్పూజా విశేషంబునఁ బంచజనులు పిశాచరాక్షసయక్షగంధర్వ సుపర్వశ్వేశ్వర ప్రాజాపత్యస్వయం భూవిశ్వంభర శంభులోకంబులం గలయాయామై శ్వర్యంబు లనుభవింపుదు రవి క్రమంబున నెఱింగించెద. పిశాచలోకంబునఁ బార్థివంబు లైనయైశ్వర్యంబులును. రాక్షసలోకంబునఁ బార్థివంబులు నాప్యం బులును, యక్షలోకంబునందుఁ బార్థివంబులు నాప్యంబులు తైజసంబులు వాయవ్యంబులు ననుద్వాత్రింశ ద్దైశ్వర్యంబులును, సర్వలోకంబునందుఁ బాంచ భౌతికంబు లగుచత్వారింశ ద్దైశ్వర్యంబులును, సుధాకరధామలోకంబునందుఁ బాంచభౌతికంబులు మానసంబులు నగు సప్తచత్వారింశ ద్దైశ్వర్యంబులును, బ్రాజ పత్యలోకంబునందు సహంకారగుణాదికంబు లగు షట్పంచాశ ద్దైశ్వర్యంబులు ను, స్వయంభూలోకంబునందు బౌద్ధసహితంబు లగు చతుష్షష్టి విధైశ్వర్యంబులు విష్ణులోకంబునందు బ్రహ్మలోకైశ్వర్యంబునకు నుత్కృష్టైశ్వర్యంబులును, శంభు లోకంబునందుశివభక్తులకుశివునిచేవిష్ణులోకాధికైశ్వర్యంబులుకల్పింపంబడియె. అది కర్మయోగులయనుభవంబు. తదూర్ధ్వంబున మదీయ శాంకరలోకైశ్వర్యం బులువైష్ణవలోకైశ్వర్యంబులకు నుత్కృష్టంబులు, పరమశివలోకంబు పునరా వృత్తిరహితంబును జగద్ధేతువుఁ బశుపాశవిలక్షణంబును సూక్ష్మంబును విశుద్ధంబు నుబరాత్పరంబును దత్త్వలక్షణంబును నాదిమధ్యాంతరహితంబును సర్వ గుణాత్మకంబు నైన నానావిధైశ్వర్యంబు లొసంగు చుండు శివకృపావిశేష మున. 87

తే. ఆత్మపూజావిశేషపుణ్యముల వెలయు, భక్తులకుఁ దత్త్వదైశ్వర్య • పదపులొసగు
పెక్కులోకంబు లెల్లఁ గ • ల్పించె శైల, కన్యకాప్రాణనాథుండు • కరుణతోడ.

క. తారారూపవిమానము, లాహుతిగ నేమకోటు • లందుండుఁ దుదక
భూరివిమానము లిరువది, యూఱును మఱికొండుకోటు • లధికుల కుండున్. 89

తే. అభవునకు నెవ్వ రేనియు • నచట నచటఁ
బ్రమదమున నైన మఱియు లా • భమున నైన
సంగమున నైన మొ్రక్క లొ • సంగువారు
పెక్కువగ నవ్విమానంబు • లెక్కువారు. 90

ఆ. ఇందుమాళినామ మెవఁడు ప్రసంగంబు, వలసఁ గీర్తనంబు సలుపు దత్ప
దాంబుజముల కెరఁగు నతనికి విఫలంబు, లేదు సంశయంబు లేదు సువ్వె.

వ. మఱియు నివ్విధంబున నల్పంబైన నల్పతరంబైన శివకర్మంబుచేఁ బురుషుఁ
డత్తల్లోకంబులు కలుగు ననిశివకర్మప్రభావంబు వక్కాణించి కుంభసం
భవుఁడు శంభుసంభవుఁ డిట్లనియె.

తే. వినుమధఃపాతమొగిఁ బంచజనుల కెల్లఁ
జేయు నదియ యధర్మమై చెల్లునంద్రు
బహుళతరఘోర నరకాబ్ధిఁ బడఁగఁ
జేయఁ బాప మనఁబడు నదియె యోపారికాంత.

తే. ఆయధర్మంబు లవని మూఁడగుచుఁ బెరుఁగఁ
జిత్తవృత్తి ప్రభేదసంస్థితులఁ జేసి
స్థూల మన సూక్ష్మ మన నతిసూక్ష్మ మనఁగ
నవియు నొకకోటి భేదంబులై తనర్చు.

వ. అమ్ముక్కోటిలోపల స్థూలంబునందు నైనపాతకంబులు సమస్తంబులు మనో
వాక్కాయ కర్మంబులని చెప్పంబరఁగు నవి యెఱింగించెద వినుము. 9

క. ఒరుభామఁ గపయఁ గోరుట, యొరుధనముల కాసపడుట యొరునకు నెగ్గుల్
పరఁగించుటయు నకార్యా, చరణము లివి నాల్గుమానసపుఁగర్మంబుల్. 9

క. ప్రల్లదము లాడుచుండుట, కల్లలు పల్కుటయుఁ బ్రియము గాని దురుక్తుల్
దెల్లఁగ నాడుట కొండెము, లల్లుట వాక్యములదురిత మగు నీనాల్గున్. 9

తే. తివిరి తినరాని వస్తువుల్ దినుచునుంట
నసృతజనసేవ హింసయు నన్యవిత్త
చయ ముపాదాన మొనరించుటయును నాల్గు
కాయకర్మంబు లఘుజాలదాయకములు. 98

క. సాటిగఁ గర్మత్రయమును, బాటింపఁ బదుమ్రుసంఖ్య బదిరెండయ్యెన్
వీటికిఁ గలభేదంబులు, వీటిఫలంబులు వచింతు విస్తరఫణితిన్. 99

సీ. భూరిసంసారాబ్ధి తారకుం డగునదా, శివునితో నెవరు ద్వేషింతు రెపుడు
సత్త్వప్రకారంబు శంకరజ్ఞానంబు, చనఁటులై యెవరు దూషింతు రాత్మఁ
బరతత్త్వవిజ్ఞాన మొరులకుఁ బొందించు, దేశికు నెవరు నిందింతు రెలమిఁ
బురహరు విత్తంబు గురుని ద్రవ్యంబును, నెఱిఁగి యెవ్వరు హరియించుచుందు

తే. రలశివజ్ఞానపుస్తకం బలఘులోభి, కృత్యమునఁ గికురించి లంకించు నెవరు
వారు పడుదురు ఘోరదుర్వ్యాసనాధి, వాసమరి పూర్ణనరకార్ణవంబునందు

సీ. పూజించినట్టిశంభునిఁ జూచి యెవరేని, నుల్లంబులో నంత సిల్లకున్న
వర్ణించునట్టి మహాదేవుఁ గని యెవ్వ, రక్కజంబుగఁ జాఁగి మ్రొక్కకున్న

నభిషేకి మైనట్టివారుఁ గాంచి యెవ్వరు, జిహ్వ నొవ్వఁగ నుతిసేయ కున్న
శెలఁగి యలంకరించినభర్గు నీక్షించి, యెవరు స్తంభత వహియించ కున్న
తే. నెవరు శివమహిమ్నగురువులకిచ్చలేక, స్నానసంస్కార పూజలుసలుప కున్నఁ
గాంతురెంతయు వారలుకాలకూట, కంఠనిందోద్భవము లైనకల్మషములు.

మ. అవనిం గొందఱు కర్మయోగరతు లైయర్థిన్ శివాచారముల్
శివవిద్యాగురువర్యులన్ విడిచినన్ శ్రీకంఠ సేవారతుల్
శివయోగీంద్రులు వారిపై నలిగినన్ సిద్ధంబుగా వారికిన్
శివనిందాసమపాతకంబులు వెసన్ జేకూరు నెల్లప్పుడున్. 102

సీ. మానసం బలర నేమాన శివజ్ఞాన
పుస్తకం బతినిష్ఠఁ బూజలిడక
వ్యాఖ్య గావించుట వ్రాయుట యడుగుట
వినుచుండుటయు వినిపించుటయును
మఱియుఁ దత్కథలపై మదిని జేర్పక యన్య
విద్యల కలరుచు వినుచునుంట
తా సమర్థుం డయ్యుఁ దాల్మిఁ జెప్పకయుంట
యును బ్రమాదంబున నొప్పుచుంట
తే. యశుచి యై యుంట నట్టులే యశుచి యగుచు
వినుట వినిపించు టాది యీవిధము లెల్లఁ
గలిగె నేనియు వానికిఁ గలవటండ్రు
జ్ఞాననిందాతిశయకల్మషంబు లనఘ. 103

సీ. ఆచార్యుఁ బూజసేయక శైవశాస్త్రముల్, కొసరి యాకర్ణింపఁ గోరువారు
గురుసేవ యాజ్ఞయు గురునిష్ఠసలుపక, తద్వాక్యముల గొండుదలఁచువార
లమ్మహాత్ములకార్యమలవోక విడనాడి, యాజ్ఞ యుల్లంఘించు నట్టివార
లతఁడు విదేశస్థుఁడై పీడ నొందిన, విడిచి పోషింపక వెడలువారు
తే. తత్కళత్రాను జన్మనందనసుమిత్ర, వరుల కపచార మొనరించువారు గాంతు
రతులదేశికనిందాసమగ్రజనిత, బహువిధాభీలదుర్వారపాతకములు. 104

తే. తలఁప బ్రహ్మఘ్నుఁడును గురుతల్పగుండు
భర్మ చోరుండు మఱి సురాపానరతుఁడు
నిల మహాపాతకులు వారిఁ గలసి మెలఁగు
పంచజనుఁడును బరికింపఁ బంచముండు. 105

క. రోషంబున లాభంబున, ద్వేషంబున భీతినైన ద్విజవర్యుల దు
ర్భాషణములు వలికినత,ద్దోషం బా బ్రహ్మహత్యతుల్యం బనఘా. 106

క. నీఱుపేద యనుచు వేఁడుచు, దిరిగెడు భూసురుని నరుఁడు దెప్పునని వెనుకం
బరిహారము చెప్పి యొసఁగని, దురితంబది బ్రహ్మహత్యతోఁ సరియయ్యెన్

క. తనవిద్యాగర్వంబున, మనుజాధిపసభను విప్రమణి నిస్తేజ
స్కునిఁ గావించినయఘము మా, జనునిం దద్బ్రహ్మహత్యాసమమై పొందున్

సీ. గురువిరోధము గాంచి చరియించుచుండుట
శివభక్తులను నింద సేయుచుంట
సభలోన నాత్మప్రశంస గావించుట
చెవిదండఁ గొండెంబుఁ జెప్పుచుంట
తల్లిదండ్రులకును దప్పివర్తించుట
వెస నేవో రంధ్రముల్ వెదకుచుంట
పరునిదోషము వేఱుపడ నెన్నుచుండుట
పూని భూసురవృత్తిఁ బుచ్చుకొనుట

తే. క్షుత్పిపాసాతప్తులగు భూమిసురల కెప్డు
డన్న మిడకుండ సంతరాయంబు సేయు
చుంట మదిలోనఁ గ్రూరత్వ మునుచుకొనుట
బ్రహ్మహత్యాధికము లైన పాతకములు.

తే. దాహాభరమున ధేనుసంతతులు నీరు, గ్రోలనేతేర వానికిఁ గ్రూరభంగి
విఘ్న మొనరించువాని భావించి బ్రహ్మ, హంత యందురు సర్వదిగంతరముల. 109

క. చదివిన శైవజ్ఞానము, మొదలుగఁ జోకార్చినట్టి మూఢాత్మునకున్
మదిరాపానపానంబున, నొనరించినయట్టిపాప మొదవు మునీంద్రా. 111

వ. వెండియు బ్రాహ్మస్వాపతేయహరణంబును, బంచమహాయజ్ఞాగ్నిహోత్రత్య
జనంబును, మాతాపితృపరిత్యాగంబును, గూటసాక్షివాక్యంబును, సుహృజ్జన
తానవధయును, సదాశివభక్తులకప్రియంబొనర్చుటయు, నభక్ష్యభక్షణంబును,
నిరపరాధులగు ప్రాణుల వధించుటయు, దుర్మార్గంబున నారామజనపదపట్ట
ణంబుల ననలంబు దరికొల్పుటయు, మొదలగునవి ఘోరదురితంబులు. మఱి
యుఁ గాంతాపవిత్రతస్కరణంబును, స్త్రీపురుషమత్తమాతంగతురంగము గోధ
రాపన్న రౌప్యమణిసఘన సారగంధసారాగరు కస్తూరికాపట్టాంబరంబులు
నపహరించిన దుష్కృతములు స్వర్ణస్తేయదోషతుల్యంబులని క్రమ్మఱ నిట్ల
నియె.

సీ. యోగ్యయాచకుల సంయోగ్యుల కర్థాభి, లాష నిచ్చినయట్టి దోషములును 112
దానపాత్రున కీక దానం బదాన పాత్రున కొసంగినయట్టి దురితములును
భగినీకుమారికాబద్ధరత్యాసక్తి, గమనంబు గావించు కల్మషంబు
నంత్యజస్త్రీసవర్ణాంగనా సంభోగ, భవములై పెంపొందు పాతకములు

తే. తెలియ గురుతల్ప గోపమంబు•బులు సమస్త
ములు మహాపాతకములన•వెలయు నవని
పైని గల వింక మఱియుప•పాతకములు
వినుము నీకు నెఱిఁగింతు•మునినగేణ్య. 113

క. భూసురునకు నుపకారము, చేసెద నని నిజము పలికి•చేయక మాయల్
చేసి తిరస్కృతి జేసిన, దోసంబునఁ బాతకంబు•తుది ఘటియిల్లున్. 114

క. అతిదైన్యం బతి మత్సర, మతికామం బతివిడంబ•మతులితరోషం
బతిలోభం బతిదాంభిక, మతిభయ ముపపాతకంబు•లనఁగాఁ బరఁగున్.. 115

సీ. *సాధుకన్యకల దూ•షణ మొనర్చినవాఁడు
పతికార్యమడలించి•బ్రతుకువాఁడు
పతి సన్న నప్పుత్ర•సతులఁ బ్రోవనివాఁడు
భార్యవిత్తముఁ దిని•బ్రతుకువాఁడు
మానమర్యాదలు•మానినవాఁడును
గోవుల హింసింపఁ•బోవువాఁడు
క్షత్రవిట్శూద్రుల•సంహారించెడువాఁడు
స్త్రీల నద్వృత్తి ని•ర్జించువాఁడు

తే. శంకరాశ్రమవానభూ•జములఁ గొట్టి,
బడలు పడఁ జేయుట యపార•పాపమట్టి
యాశ్రమజనంబులకుఁ బీడ•యాచరించు
వాఁడు నుపపాతకుఁడు సూవె•వసుధయందు. 116

తే. ఆరకూటతురంగ రౌ•ప్యాదిధాన్య
వస్తువులఁ దస్కరించి య•వ్వానియాజ
నములు గావించు చున్న మా•నవుల కెల్లఁ
బాయనేరవు మఱి యుప•పాతకములు. 117

క. పొలుపొందు పెక్కుతీర్థం, బులకును జని యచటఁ గల్గు•పుణ్యము లెల్లన్
విలువల కమ్మెడు•దుర్మా, గ్గుల కుపపాతకము గల్గు•రూఢి మునీంద్రా. 118

క. నిందితునిచేత దానం, బందిన మానవుఁడు వాని• యాత్మీయగురున్
నిందించినజనుఁ డెందున్, బొందుగ నుపపాతకంబుఁ•బొందుదు రనఘా. 119

క. క్రయధర్మజనునిచే వి, క్రయము విసర్జించి కనులఁ•గానక పణ్యా
క్రయము గయికొన్న పాప మ. దియు నేతద్పాప మండ్రు దేశములందున్. 120

తే. భూమి మానవ సంచయం•బులకు నెవఁడు
మారణోచ్చాటనక్రియా•మంత్రతంత్ర

గూఢకర్మప్రయోగముల్ • గూర్చుచుండు
వాఁడు నుపపాతకి యనంగ • వచ్చు ననఘ. 121

తే. దేవతానలగురుల నిందించుచుంట
ద్విజసమితి గోవులను బూనితిట్టుచుంట
భూపసభలను బ్రత్యక్ష • మునఁ బరోక్ష
మునను బోనాడు టుపదోష • ములు తలంప. 122

సీ. అల దేవపితృపూజ • లాచరింపనియతం, డాత్మకర్మత్యాగి • యైనయతఁడు
పర్వవేళలయందు • భామఁ గూడినయతం, డడిగిన లేదంచు • గెడపునతఁడు
సదసద్వృథావాద • మొదవించునతఁడును, దివమందుఁదరుణులఁ • గవయునతఁడు
పుష్పిణీకాంతలఁ • బొందు చుండునతండు, దుశ్శీలతావృత్తిఁ దొడరునతఁడు.

తే. పాదములయందు వెండియుఁ • బశుహయాది
యోనులందును స్త్రావియ • యోనులందు
జాల్మఁడై యింద్రియంబులు • జార్చునతఁడు
గూడియుపపాతకాంభోధిఁ • గూలువారు. 123

క. ఎవ్వఁడు పన్నులఁ గైకొని, క్రొవ్వనదిగనాడి యిచ్చు • కోలఁదిని గొనుఁ దా
నెవ్వఁడు దండసరుచి యగు, నవ్వసుధేశ్వరుఁడు నిరయ • మందు వసించున్.

తే. భోజనము వెట్టుచోఁ గొంత • బోటు చేసి
పంక్తిభేదం బొనర్చిన • పాతకములు
ప్రభున కప్రియములు పల్కు • పాతకములు
పాటి సేయంగ నివి యుప • పాతకములు. 125

క. చెఱువులు కూపంబులు పొరిఁ, బొరిఁ బడఁ ద్రవ్వించు నతఁడు • పోయి వసించున్
నరకముల ముంచి వారల, సరణులఁ జెఱిచినయతండుఁ • జనునచ్చటికిన్. 126

క. తాపస! సమంబు లివి యుప, పాపంబులు పురుషులకును • బడఁతుల కేత
త్పాపము లింతకుఁ దక్కువ, పాపము లెఱిఁగింతు నీకు • బహుళధాగతులన్

క. గోధరణీసురభూపత, పోధనకన్యకకుఁ గార్య • ములు నడపనిమ
హ్యాధముఁడు ఘోరయమపురి, బాధలచే నరకమందుఁ • బడి మునుఁగు నడిన్.

క. పరసతులఁ బీడఁ బెట్టినఁ, బరవిత్తము లొరుల కెఱుక • పఱచిన మఱియున్
బరులకు ద్రోహము చేసినఁ బరికింపఁగ ఘోరనరక • పాపము లరయన్. 129

తే. గోవులను బూనియుద్వృత్తిఁ • గొట్టుటయును
దివిరి విప్రుల దూషించి • తిట్టుటయును
స్త్రీల నపరాధరహితలఁ • దోలుటయును,
నరక హేతుక పాపంబు • లరయ నెందు. 130

క. ఏవిప్రుఁ డైన శూద్రుని, సేవ యొనర్చినను వాఁడు•చెడియమపురికిన్
బోవు వివరించి మద్యము, త్రావులు గొని ద్విజుఁడు వాని•త్రావున కరుగన్.

క. పాపమున కెదురు నడిచెడు, కోపము మది వదలకున్నఁ•గొనకొని హింసా
రూపమునకుఁ బ్రియ మందినఁ, బాప నశక్యంబు లైన•పాపములు సుమీ.

క. క్రతువు లొనరింతు నంచును, బతిచెడి, విత్తంబు దెచ్చి• భక్తి నొనర్పన్
బతిమాలి దాఁచి కుడిచెడు, మతిహీనుఁడు యముని పురికి•మ్రగ్గుచు నరుగున్.

చ. నదులు తటాకసీమలు వ•నంబులు నన్నియు సర్వదేవతా
సదనతలంబు గోష్ఠమును•శైలతటంబు కుశస్థలంబులున్
మొదలగుపుణ్యభూములను•మూత్రపురీషము లుల్లసిల్లుచున్
వదలెడుదుష్టమానవు ల•వశ్య మధోగతిఁ గాంతు రెంతయున్. 134

ఆ. మద్యపానగీత•వాద్యానురక్తుండు; శస్త్రిశల్యఖడ్గ•చాపకర్త
యును దదస్త్రవిక్ర•యుండును భృత్యని, ర్దయుఁడు నెంచ నరక•ధాము లనఘ.

సీ. గోగణంబులమీఁద•గోన లెత్తెడివార, లనృతవాక్యంబులు•వినెడువారు
కూటయుద్ధంబుల•కును బూనుకొనువారు, కూటాక్షముల గెల్చు•కొనెడువారు
కూటశస్త్రింబులఁ•గొట్టి వేసినవారు, కూటవాణిజ్యంబు •గోరువారు
స్వామిగురుద్రోహు•లై మెలంగెడివారు, చపలత మాయలు•సల్పువారు

తే. బాలవృద్ధకృశాతుర•బంధుమిత్ర
పుత్రభార్యాతిథులను బు•భుక్షు లైన
విడిచి మృష్టాన్నములు తా రె•కుడుచువారు
ఘోరనరకాబ్ధిలోఁ గూలు•వారు సూవె. 136

క. అన్నంబు విలువ కమ్మిన, పన్నలు న్మృష పాకులనఁగ•బడుదురు వారల్
ము న్నున్న నియమములు విడి, యున్న నరుల్ నరకమందు•నుండుదురు సుమీ.

క. పరులరహస్యము భేదము, పఱచుచు వర్తించుశతులు•పటుసన్న్యాసా
చరణచ్యుతుఁడును బాట, చ్చరు లరయఁ గృంతాంతలోక•సదనులు తెలియన్.

సీ. గోవులఁ గోపించి•కొట్టింతు రెవ్వరు, శివభక్తిరతుల ర•క్షింప రెవరు
మాటిమాటికి శపింపఁగ వత్తు రెవ్వరు, పేదలఁ జూచి కో•పింతు రెవరు
బరువు మిక్కిలి యెత్తి•బాధింతు రెవ్వరు, దుర్బలులను గొట్టి•దూర రెవరు
సత్యాధ్యపంక్తి భో•జన మొల్ల రెవ్వరు, క్షుతగోగణము నెక్కి•చనుదు రెవరు

తే. మఱియు క్షుతరోగు లైనట్టి•మానవులను
గోవుల క్షుధార్తులను జూచి•ప్రోవ రెవరు
వారు విపరింప గోఘ్నదు•ర్వార ఘోర
భూరినరకాబ్ధిలోఁ బడు•వారు సూవె. 139

క. వృషభములఁ బట్టి కొమ్ములు, వృషణంబులు వోవఁ గొట్టి•వెస వంధ్యాగో
వృషభముల నెక్కి యాడెడు, విషపాతకు లినజపురికి•వెడలుదు రనఘా. 140

తే. ఆశచే క్షుత్పిపాసాశ్ర•మార్తు లగుచు
నరుగుదెంచిన నతిథుల•నాదరింప
కప్పు డవమాన మొనరించు•నట్టిఖలులు
నిరయమున కేఁగుచుందురు•నిరయు లగుచు. 141

క. ఏనరులు బాలవృద్ధకృ, శానాథుల దీనజనుల•నాతురలను స
న్మానుల నదయను బ్రోవని, యానరుఁ డలనిరయగామి•యగుఁ దథ్యముగన్.

ఆ. మహిషిపదుపు గుడిచి•మనియెడువాని మా
హిషకుఁ డండ్రు పుట్టి•నింట మలిని
యైనకన్య వృషలి•యగు దాని పెనిమిటి
వృషలిపతి యనంగ•వెలయు జగతి. 143

క. కల మెక్కియుఁ జెలితోఁ దుత, జలరాశి దరించు ద్విజుఁడు•సాముద్రుఁడు నా
వెలయు తుయశుక్లయగుసతి, సలవిని యగుదాని మగఁడ•జావికుఁ డరయన్.

తే. అలయజావిక సాముద్ర•కులును వృషలి
పతియు మాహిషకుండు ని•ర్భాగ్యులగుచు
క్షత్రవిట్ఛూద్రవృత్తి ని•చ్చలును బ్రతుకు
ధరణి సురు లేఁగుదురు ఘోర నిరయమునకు. 145

తే. కారకుఁడు వేశ్యయును హేమ•కారకుండు
శిల్పి యాఖ్యాతకుఁడు భృత్యు•జీవనుండు
ధరణిపతులును శరయుతుల్•నిరయమార్గ
గాము లగుదురు తథ్యంబు•కలశజన్మ. 146

క. ఏనరపతి తనభువిలో, మానవులను దస్కరులును•మఱి యఘకృతసం
తానముల బాధ మాన్పని, యానరపతి నీచగతికి•నడలుచు నరుగన్. 147

క. న్యాయము నడపని నృపుచే, నేయవని సురుండు దాన•మిడిసం గొనునో
యాయవనిసురుఁడు సుగతికిఁ, బాయుచు నరకార్ణవమునఁ•బడి మునుగు నడిన్.

క. పరదారరతులకును ద, స్కరులకు నేపాప మబ్బు•గణుతించినఁ ద
ద్దురితములు పొందు ధారుణి, పరిపాలించిన నరాధి•పతికి మునీంద్రా. 149

ఆ. దొంగ యైనవాని•దొంగ గావింపక, దొంగగానివాని•దొంగఁ జేసి
నిర్ణయింప కపుడ•నీతి దండించెనా, నృపవరుండు పోవు•నిరయమునకు. 150

సీ. తైలఘృతక్షీర•దధ్యన్నగుడశాక, తస్కరుండు వసించు•ధర్మవీట
మధువారుణీపుష్ప•మాంసమూలఫలాప, హర్త యేఁగుచుఁగూలు•యమునిపురిని

బత్త్ర కాష్ఠౌషధ•ఛత్త్ర భాజనఖాస, చోరుండు వర్తించు•సౌరిప్రోలఁ
బాదరక్షాసన•పర్యంకశకటాప, హారి చరించుఁ గృ•తాంతనగరి

తే. నంబుజాతంబు లైనశం•ఖాదికములు
త్రపువు కాంస్యంబు సీసంబు•తామ్రమాది
యైన గేహోపకరణంబు•లపహరించు
పాతకుండుండుఁ గాలుని•పట్టణమున. 151

చ. అమలబహుప్రభేదముల•యంబరమున్ మఱిస్థూలసూక్ష్మ వ
స్త్రములును బెక్కుద్రవ్యములు•స్వల్పము గాఁదగు సర్షపప్రమా
ణమ్ము చలపట్టి ప్రుచ్చుకొని•సన్ నిరయంబున కేఁగునట్టిపా
పములను గుందుచుందు రిలఁ•బంచజనుల్ విను తథ్య మింతయున్. 152

వ. వెండియు నధర్మవర్తను లైన దేవతిర్యఙ్మనుష్యాది జంతుసంతానంబు మరణాంతంబున నాత్మీయదేహంబులు విసర్జించి యాతనాశరీరంబులు దాల్చి దండధరలోకంబునకుం జని యున్నయెప్పుడు కృతాంతనియోగంబున నిశ్శంకాహంకార హుంకారభయంకరకింకరవర్గంబు లనర్గళమార్గంబులఁ దత్తద్దుష్కర్మజనిత దుష్కృతభేదంబులరసి సముద్దండగదాదండప్రచండమండలాగ్రముఖ సముగ్రజాగ్రదాయుధవిశేషంబులచే బహువిధంబుల దండింతు రదియునుం గాక నియమాచారనిష్ఠాగరిష్ఠు లగు జనశ్రేష్ఠులు ప్రమాదవశంబునఁ జకితాత్ములైనవారలఁ జూచి నిజాచార్యవర్యుండు ప్రాయశ్చిత్తశాసనంబులచేఁ బవిత్రీకృతచేతస్కులం జేసిన వ్యవహారాదికోద్భవంబులైనదండనంబులు వారలకంత్యంబునఁ గలుగవు గావునఁ దారు గావించినదుష్కృతంబులకుఁ బ్రాయశ్చిత్తంబు లొనర్చుకొనుట విహితంబు లేకుండెనేని కల్పకోటిశతంబుల నైన వారు గావించినపాపంబు లనుభవింపక నాశంబులు కావు మఱియును.

తే. విను మనోవాక్యకాయంబు•లను గడంగి
యెవఁడు ద్రోహంబుఁ జేయుఁ జేయించుచుండు
నందులకు సంతసము నొందు•నతని కనఘ
గణనసేయంగ నలయధో•గతియ ఫలము. 154

శా. ఈపాటెంచఁ ద్రిధావిభేదములుగా•నెంతేనియున్ నాదుచేఁ
బాపంబుల్ కడుసూక్ష్మమార్గములుగాఁ•బల్కన్ బడెం ఘోరదు
ర్వ్యాపారార్జితదుష్కృతప్రచయమ•ర్త్యశ్రేణి గావించుత
త్పాపంబుల్ వినిపింతు నింక నవి చె•ప్పం జిత్రముల్ కుంభజా. 155

వ. అని వెండియు 156

మ. ఘనఢిల్లీనగరాగరాహురుముజీ•కళ్యాణపై తాణను
ర్జ్జనరాధీశ్వరసంతతప్రణిహిత•శ్రీమత్పయోజాసనా

జనఘోటీమణిశాటికాకనకభూ•షాప్రోల్లసత్తామిరె-
డ్డినృపాలానుజపుత్రబంధుజనకో•టీరక్షణప్రక్రియా. 157

క. కాచవిభుకామిరడ్డిధ, రాచక్రేశ్వరమణీని•రంతరగతశ్రీ
ప్రాచుర్యైకకృపాసా, మీచీన్యవిరాజితాతి•మృదులస్వాంతా. 158

భుజంగప్రయాతము. స్థిరాభృత్సుతాసక్త•చిత్తాబ్జభృంగా
మరుద్వాహినీదీప్య•మానోత్తమాంగా
శరచ్చంద్రికాగంధ•సారస్ఫుటాంగా
స్ఫురత్పాణినీరేజ•శుంభత్కురంగా. 159

గద్య. ఇది శ్రీమద్బిక్కనోలిపురప్రసిద్ధసిద్ధరామేశ్వర కరుణాలబ్ధ సారస్వతవికస్వరో
భయభాషాకవితావిశేషపోషిత, నవరసప్రబంధసంధానసూత్ర, రాచుళ్లగో
త్రపవిత్ర, సకలబుధాధార, కాచారడ్డికుమార, గురుభక్తికళాధౌరేయ, మ
ల్లారెడ్డినామధేయ, విరచితంబైన శివధర్మోత్తరం బనుమహాప్రబం
ధంబునందు దానపాత్రంబులలో శివయోగియుత్తమపాత్రంబ
నుటయు, శివనైవేద్యవస్తుప్రశంసనంబును, దన్మహాత్మ్యం
బును, దాతృయాచకప్రభేదవర్ణనంబును, శివధర్మల
క్షణ దశకనిరూపణంబును. శివలోకంబునకుం జను
వారల భోగకథనంబును. నీశ్వరార్చనాపుణ్యభేద
సూచకంబును కైలాసపుర వర్ణనంబును,
దదుపరిస్కందో మాలోకంబులయు,
నవ్వలిపరమశివలోకంబు నపునరా
వృత్తిహేతువగుటయు, బహు
ప్రకారంబు లగు ధర్మభేదం
బుల నిరూపణంబును నను క
థలం గలుగు తృతీ
యాశ్వాసము

సంపూర్ణము.



శ్రీ

శివధర్మోత్తరము.

చతుర్థాశ్వాసము





శ్రీరుచిర కామిరెడ్డిమ
హీరమణమణీసమిద్ధ కృతసిద్ధసరో
సీరాభిషేకజలధా
రారమ్యసకాశ సిద్ధ రామమహేశా.

ఆ. అవధరింపు కలశ భవునకు భవునికు
మారుఁ డైనయలకుమారుఁ డనియెఁ
గల్మషంబు లెంచఁ గాఁ జతుర్విధములై
వెలయు వాని తెఱఁగు విను మునీంద్ర. 2

శా. ఏతద్దుష్కృతముల్ చతుర్విధము లై యేపారఁ దత్కల్మష
వ్రాతంబుల్ తము ముంపఁ బంచజను లా వైవస్వతోద్యత్పురం
బాతంకంబునఁ జేరి కాంతు రురుబా హాదండహిండద్గదా
స్ఫీతాహంకృతి కింకరప్రకరని స్సీమార్భటుల్ మీఱఁగన్. 3

వ. వెండియు దుష్టజనహృదయపుటభేదనం బగుదండధర ప్రచండపుటభేదనంబు
నందు సమచిత్తవృత్తిప్రవర్తనులును, సాధుమేధావిధానులును నైనచిత్రగు
ప్తాదిమధ్యస్థులు గర్భస్థజాయమానపూర్వజనన భేదంబులు వెలయుబాలతరు
ణమధ్యమవృద్ధ లగుస్త్రీ పురుష నపుంసకాదిసమస్త ప్రాణికోటులకు శుభా
శుభకర్మంబులు యథావిధంబులుగా నిశ్చయించి లిఖించి పఠియించుకతనఁ

దత్రత్త్యు లగుజీవులకుఁ దత్తచ్ఛుభాశుభ కర్మంబు లనుభవింపఁ గర్తవ్యంబు లైయుండు. మఱియు దండధరుండును ధర్మప్రవర్తనులకు శాంతప్రకారంబు దుష్కృతకర్ములకు రౌద్రప్రకారంబునుం దాల్చియుండుటంజేసి సకలధర్మంబులాచరించు పుణ్యపరు లగునరులకు నైనను గృతాంతపురని శాంతంబున కుం బోయి తదీయనియోగంబునం గాని పుణ్యలోకంబునకు వెడల సామర్థ్యం బు లేదు కాన తత్పట్టణంబునకు పరమధార్మికులు చనియెడుమార్గంబు లనేకంబులు గల వవి వివరించెద. 4

క. పాదుకలు పాదరక్షలు, భూదేవతలకు నొసంగు•పుణ్యులు సుఖులై
పోదురు జవనాశ్వములన్, మోదంబున నెక్కి జమునిముందరి కెలనన్. 5

క. ధరణీసురులకు గొడుగులు కరమర్థిని దాన మిచ్చిన•ఘనుఁ డలధారా
ధరములనీడను జను సుఖ, కరమార్గంబునను బుణ్య•గతులకు నెలమిన్. 5

తే. ఘనతరాందోళికాదివా•హనములనసి, సుధులకును దానమిచ్చిన•పరమపుణ్యుఁ
డరుగుఁబో సత్పథంబున•నరిది మెక్కి, డంబుమీఱఁగఁ బుణ్యలో•కంబునకును.

భుజంగప్రయాతము. ధరిత్రీసురార్థంబు•పల్యాసనంబున్
కరం బొప్ప దానంబు•గావించువారల్
తిరంబైనమార్గంబు•దీపింపఁగాఁ బో
దు రత్యంతమోదంబు•తో డంబు మీఱన్ 8

సీ. ఆరామములు నిల్పి•సట్టిధన్యుంపు శ్రీ, తలశరుచ్ఛాయయా•నములఁ బోవుఁ
బువ్వుఁదోఁటలు వెట్టు•పుణ్యుండుకాంచన, రథమెక్కి చనుననో•రథము వెలయ
దీపప్రదాత స్వ•దీప్తిదిక్కులఁబిక్కటిల్లఁ బోవును దిందముల్లసిల్ల
వేశ్మముల్ కట్టించి•విప్రుల కిడినను, హర్మ్యంపు దివ్యగే•హములు నడుచు

తే. దేవతాలయతతిగురు•దవ్యపంట, పములు నిర్మించి నించిన•భాగ్యశాలి
సకలవైభవములు మీఱ•సుశ్లీసున, సరిగె క్రీడించు భవ్యసౌ•ధాంతరముల

తే. దేవతాహవ్యవాహన•దేశికులకుఁ, బరమయోగిశపితృమాతృ•వరుల కతిథి
పూజగావించుచుండెడు•పుణ్యమూర్తి, పోవు సుఖవృత్తిఁ జక్కని•సోపమెఱయ

క. ఏనరులు విప్రులకు గో, దానము లిడుచుంద్రు వారు•తత్పుణ్యమునన్
బూని సుపథంబుఁ జేరొని, మానుగ నేగుదురు సబహు•మానము గాఁగన్.

తే. అన్నపానాదికములు ది•వ్యౌషధములు, భూసురులకు కొసఁగిన•పుణ్యనరులు
తృప్తిఁ బొందు నిరామయ•దేహు, లగుచుఁ బోదురు సత్పథ•ప్రాప్తులగుచు

సీ. గురుపూజగావించు•గురుభక్తచిత్తులు, విశ్రామ్యమానులై•వెడలుచుంద్రు
అంఘ్రిశౌచప్రదా•నాధిక్య లగుఘనుల్, చల్లనిత్రోవల•జనుదు రెలమి

యోగిపదార్చనం • బొనరించుధన్యులు, హయముల నెక్కి నెయ్యమునఁ బోదు
రిల హేమరత్నంబు • లిచ్చినసుజ్ఞాను, లరుగుదు రుద్యక్తి • సరళసరణి

తే. హయముల నొసంగువా రసు • ఖాసనముల
బొందుగాఁ బొందిపడతురిం • పొందనింపు
భూమి దాన మొసఁగ్గి • పుణ్యశాలి
యతుల కామనస్థ్యాత్తి • నగుచుఁ గదలు -13

తే. అన్న పానంబు లెవ్వ • నతిథిజనుల
కొసఁగు చున్నట్టిపుణ్యాత్ముఁ • డొప్పు త్రోవ
నన్నము భుజించుచున్న జలం • బానుకొనుచుఁ
బోవుఁ బో వేడ్క • జనకు • త్రోవ మెఱసి.

తే. మఱియు నవి గృహదానాని సమస్తమైన,
దానములు చేయువారలు • దండధరుని
పురముపకుఁ బో యతని పం • పునను దేవ
నటనమున కేఁగి భోగముల్ • గాంతు రనఘ.

వ. అదియునుం గాక •

తే. ఇన్ని యును మీటిపాటికి • నెన్న నేల, యెన్ని కైనట్టిదానంబు • లెన్ని యున్న
నన్నిటికి నెక్కు వగుచొక్క • యన్నదాన, మట్టిదానంబె శ్రేష్ఠమం • టందురవని

క. బలపుష్టి విపన్నసమా, బాలు నగునప్పు డన్న పాన • ములు తనువులకున్
నులు యగునే పటికి త్రిభువన, ముల దానము లన్న దాన • మునకుమునీంద్రా

చ. అన్నమునకు ... భువి • యుండలిభూతచయంబు లెల్ల నా
యన్నము లేక యున్నఁ బ్రుటి • యైనను నిల్వవు దేహముల్ సమ
గ్రాన్నము ... టుచు శోణితముఖ్యధాతువుల్
అన్నము కారణ ... మన్నిటికిం బరికింపఁ గుంభజా. 19

తే. అన్నమున ... ంబు • లట్టియింద్రి
యములు జని ... మ సర్వదే • హంబు లటులు
గాన యన్నిటికిన్నంబె • కారణంబు
త్యాగులు బలిమియును సన్న • మయము గావె. 20

క. నారీస్రక్చందన ... కారణమణి హేమముఖ్య • వస్తువు లొగిన
వ్వాటగఁ ... యి, మీఱిన రుచి కావు మఱి ర • మింపరు మానీ.

తే. హరిసభ్యస్తు ... నాదు లైన
బాలమత్యమనృష్ట ... మముల వెలయు
దేవదాన వమానవుల్ • తేటపడఁగ
ముఁదె ... హారములు గోరు • చుందు రెపుడు.

తే. కరముఁ బెంపొందుసర్వరోగములలోన
ఘనత మించినవ్యాధి యాఁకలియ చుమ్ము
దాని మాన్పంగ భువి నౌషధంబు గల్గ
నన్నమే దాని మాన్ప దివ్యౌషధంబు. 23

క. క్షుధకన్న లేదు దుఃఖము, క్షుధకన్నను లేదు మించుచూపెడుగదముల్
క్షుధ మానకున్న సుఖము వసుధఁ గ్రోధమునకన్న వైరి చెప్పడ దెందున్.

తే. అన్న మెడలినఁ బ్రాణంబులాక్షణమున
వదలుదురు సర్వదేహు లేవంక నైన
గాన సతతాన్నదానప్రదానమునకు
సాటి యైనట్టిదానంబు జగతిఁ గలదె. 25

ఆ. అన్నదాత యైన యట్టిపుణ్యాత్ముని, బ్రాణదాత యనుచుఁ బలుకవచ్చు
బ్రాణదాత యైన భాగ్యశాలిని సర్వ, దాత యనఁగవచ్చు ధరణియందు.

చ. మదగజఘోటకాదులు సమగ్రముగా నిడినట్టిదాతకున్
మదగజఘోటకాదులు సమస్తములున్ సమకూరు నచ్చటన్
మదగజఘోటకాదులు సమగ్రపదార్థములుం బ్రసిద్ధిగా
మొదలఁ దుదన్ ఫలించును సమున్నతి మించియట్టిదాతకున్ 27

ఉ. అన్న మొసంగుదాత నిలయంబునకుం జని కుక్షి నిండఁగా
నన్నము దిన్నవాని సముపార్జితపుణ్యచయంబులోన నా
యన్నముఁ బెట్టుదాతకుఁ దదర్ధము పుణ్యము వానియింటిలో
నన్నము దిన్నవానికిఁ దదర్ధము పుణ్యము గల్గురూఢిగన్. 28

తే. జగతి ధర్మార్థకామమోక్షముల కెల్లఁ
దలఁప దేహంబె పరమసాధనము తనవు
నన్నమునఁ గాని నిలువ దన్యమునఁ గాన
సకలమునకును నన్నమే సాధనంబు. 29

క. అన్నము సారసగర్భుం, డన్నము కలశాబ్ధికన్యకాధీశ్వరుఁడ
య్యన్నము శంభుఁడు కావున, నన్నమునసమ మైనదాన మన్యము గలదే. 30

తే. క్షుత్తుకన్నను రోగంబు గ్రోధగుణము
కన్న వైరియు విఖ్యాతికన్న సొమ్ము
నాశకన్నను దైన్యంబు నరయ నన్న
దానమునకన్న దానంబు ధరణిఁ గలదె. 31

క. జీవనము జంతుకోటికి, జీవనము పవిత్ర మమృత సేవ్యంబు జగ
త్పావన మన్నసహాయము, జీవనదానంబు సాటిక్షితిపైఁ గలదే. 32

తే. అన్న పానాజ్యవస్త్ర శ•య్యాసనాత
పత్రగోదానములు జగ•త్పావనములు
నెనిమిదియును విశేషించి•యెన్న(బర(గె
యమపురంబున కివి ప్రశస్తములు గా(గ.

క. ఏవంవిధధర్మంబులు, గావించినయట్టిఘనులు•కాలునిపురికిన్
శ్రీవైభవమున(బోదురు, కావున(బుణ్యంబు సేయ(•గావలె నెప్పుడున్.

ఆ. ధర్మరాజుపురికి•ధర్మాత్ము లే(గెడి
పథము లిట్టి వింక(•బాపకర్ము
లరుగు చుండు తెరువు•లతిభయంకరము లై
వెలయువాని తెఱ(గు•విను వచింతు. 35

తే. అనఘ! ధరణికి నే(బది•యాఱు వేల
యోజనంబులమీ(ద న•త్యున్నతముగ
దండధరురాజధాని ప్రచండదీప్తి
రూపమున మించు మఱి పెక్కు•రూపములను.

క. చేరువయై కాన్పించును, సౌరిపురం బరయ(బుణ్య•శాలుల కెల్లన్
దూరంబై కాన్పించును, శౌరిపురం బరయ(బాప•జాతుల కెల్లమిన్. 37

వ. మునీంద్రా! దండధరపుట భేదసంబును దుర్వారదురితకర్ము లే(గుపథంబు లెట్టి వనిన,

ఉ. ఒక్కెడ శాతకంటకము•లొక్కెడ(గర్కశశర్కరావ్రజం
బొక్కెడ నంధకారమయ•మొక్కెడ(దీక్ష్ణశిలాస్త్రసంచయం
బొక్కెడ లోహసూచికలు•నొక్కెడ దుర్గమకర్దమావిలం
బొక్కెడ తీవ్రమారుతస•ముత్కర మప్పురి కే(గు త్రోవలన్. 39

సీ. వర్షించు నొకచోట•వసదంబు లతులదు, ర్వారతరాంగార•వారవృష్టి
కొట్టు నొక్కొకచక్కి•ఘోరసింహవ్యాఘ్ర, సమదసింధురకోటి•సైరిభములు
పొదువు నొక్కొకదారి•భూతభేతాళాది, దారుణకహకహా•తర్జనములు
క్రమ్ము నొక్కొకయిక్క•ఘనతరశాస్త్రాస్త్ర, పాషాణనిర్ఘాత•పాదపటలి

తే. గ్రాలు నొక్కొక్కచెంత(బ్రకాండరౌద్ర, వజ్రఘాతసమగ్రతీ•వ్రప్రకార
కంటకాంకుశదర్భసం•ఘములుతుదలు, పాపకర్ములు చను చున్న•పథమునందు

సీ. దావపావకశిఖా•తప్తంబు లైనట్టి, చరులవెంబడి దిగ•జారి జారి
కళపెళ నుడుకుని•గ్గళగళధ్వనులయ్యు, స్రోతప్రవాహముల్•చొచ్చి చొచ్చి
కణకణ మన నెట్టు•గా(గ్రాగునిన్నప, ల్లెరుముండ్లు గా(డ(గ•నరగియరగి
ఘనకరాళవ్యాళ•కాండగూఢము లైన, కూపబిలంబుల(•గూలి కూలి

తే. యెండ వడిఁ బడి కుత్తుక • లెండుచుండ
నడలు తడఁబడ గడగడ • వడఁకికొనుచు
రోదనంబులు సేయుచుఁ • బోదు రహహ
పాపకర్ములు యాధర్మ • పట్టణముకు.

వ. వెండియు నప్పాపాత్ములు నిరాలంబవిడంబంబును, నిర్జలప్రదేశంబును, నిర్గతచ్ఛాయా ప్రదేశంబును, నిరవగాహప్రవాహంబును, నిగూఢగూఢగాఢాంధకారంబును, నిబంధ బంధనంబును, దూరీకృతకృతాంతనిశాంతంబును, దుర్గంధలహరికానర్గళంబును, దుఃఖాతిశయనివేశంబును, దుస్తరపదవీప్రశస్తంబును, దుర్గంధకంబునైనమార్గంబు ధనకనకవస్తు వాహనబంధుమిత్రకళత్రపుత్రపౌత్రభృత్యామాత్యవర్గంబుల విసర్జించి యేకాకులై కాకులంబోలె నిరస్తపాథేయులై పరాధీనులు దీనులు నగుచుఁ దమతమ దుష్కర్మంబులు దలంచుకొని మాటిమాటికి రోదనంబులు సేయుచు సముద్దండప్రచండ దండధర భయంకర కింకరవర్గంబుల నర్గళమార్గంబుల శూలంబుల ఘాతంబుల వేయుచు, గదల గ్రక్కదలనడఁచుచు, బాణంబులఁ బ్రాణంబు లొగాచుచు, శరంబులఁ గరంబుల వ్రేయుచు, ఛురికలఁ గుత్తుకలు చించుచు, ముఖంబు లధోముఖంబులుగానీడ్చుచు, నివ్విధంబున సర్వాంగంబులు నుగ్గునుగ్గుగా ఛేదింప, భిన్నంబులైన మెడలును, ఛిన్నంబులైన తొడలును, నవిసిన హస్తంబులును, నులిసిన గ్రుంగిన వెన్నులును, పగిలిన గడ్డంబులును, వ్రాగిలిన తుండంబులునుం గలిగి క్షుత్పిపాసాపరవశులై యన్నంబు వేఁడుచుఁ బానీయంబు లడుగుచు దైన్యంబున మ్రొక్కుచు బాధల స్రుక్కుచు దానహీనులై సమాగవులు తమ్ము విస్మృంఖలశృంఖ లాజాలంబుల విశాల పాశంబుల బధించి కృతాంతనిశాంత సభాపరిసరంబున నిలుపుదురు మఱియు. 42

సీ. ఆసారపరిపూర్ణ • కాసారసారస, సారసౌరభమిళ • న్నీరములును
బరిపచేళిమఫల • ప్రసనభాగాసమ్ర, భూమనానావిధా • రామములును
బహుశాకఘృతసూప • పాయసదధ్యగ్ర, భక్ష్యాన్నపాకైక • భవనములును
గరుడగంధర్వకి • న్నరసిద్ధపన్నగ, దేవతాసంచార • దేశములును

తే. మించి క్రీడించి కడు విహ • రించి కుక్షి
నిండ భక్షించి నిద్రించి • నెమ్మి గంధ
వస్త్రభూషణధారులై • వాహనంబు
లెక్కి పుణ్యాత్ము లేఁగుదు • రినజనపురికి. 43

క. ఈ రెండు తెఱంగు లయిన, వారిని గొంపోయి యముఁడు • పంచినదూతల్
శౌరిసభా సౌధముఖ, ద్వారంబున నిల్పఁ జూచి • దండధరుండున్. 44

వ. వారిలోన.

సీ. బహుమానమున నర్ఘ్య • పాద్యంబులొనరించి, చిత్రాసనము లిడి • నేమ మరసి
శాంతంబు దగనిజ, స్వాంతంబు నను నిండు, ముదముతో దరహాస•వదనుఁడగుచు
బహువిధంబుల మించి, • ప్రస్తుతి గావించి, పలుకులఁ దేనియల్ •చిలుకఁ బలుక
నోధర్మపరులార • యోదానఘనులార, యోసత్యజనులార • యోగ్యులార

తే. మీరు పుణ్యాత్ములన ధాత్రి • మీఱినారు
పూని యీవస్త్రభూషణం • బులు ధరించి
ఘనవిమానము లెక్కి స్వ • ర్గమున కర్థిఁ
బొందు బహుభోగములఁబొందు • చుండుడెలమి.

తే. వైభవము లెల్లఁ జెల్ల నా • వలన మీకుఁ
గలుగ మేమాత్ర మైనను • గలిగెనేని
పిదప నిచ్చట ననుభవిం • చెదరు గాని
యనుచుఁ జుట్టంబువలె • వారి ననుచు స్వారి.

క. కరుణారస నేత్రుండై, దరహాసముతోడఁ జూచు • ధార్మికజనులన్
దురితాత్ముల దుస్సహదు, ర్భరకోపాటోపరూప • భంగి నదల్చున్. 48

సీ. వికటదంష్ట్రాభీల • వివృతవక్త్రబిలుండు, పటునటత్భ్రుకుటిలభ్రూ • కుటియుగుండు
రోషారుణీకృత • రూక్షాక్షియుగళుండు, తరుణోర్ధ్వకేశమూ • ర్ధస్థలుండు
సద్యోముహుర్ముహుః•స్ఫురితాధరోష్ఠుండు, విశ్రుతశ్యామల • శ్మశ్రుతలుఁడు
మండితాష్టాదశ • ఖండదోర్దండుండు, హస్తకీలితకరా • ళాయుధుండు

తే. శ్యామలాంజనభూధర • సదృశతనుఁడు
రక్తమాల్యాంబరాకృత • రక్తగంధ
బంధురాభీలభీకర ; స్ఫారమూర్తి
దండధరుఁ డుగ్రదండనో • ద్దండధరుఁడు, 49

చ. కహకహ భీకరార్భటులు•కంపిలజేయుచు నొక్కమొత్తునన్
బహుజలరాసు లేడుఁ వడి • బారణసేయఁగఁ బూనుకైవడిన్
దహనుఁడు పోల లోకములు • దగ్ధముసేయఁగ వచ్చెనో యనన్
మహిషము నెక్కి నిల్చు నెఱ : మంటలు కన్నుల నుప్పతిల్లఁగన్ 50

సీ. కాలానలప్రభా • భీలసీలచ్ఛాయ, మృత్యుదేవతచెంత • మించికొలువ
భీమోగ్రమారిమ • హామారికాకాళ, రాత్రు లుద్భటవృత్తిఁ - బ్రబలికొలువ

వాతాదిబహువిధ • వ్యాధిసంఘాతముల్, రెండుపార్శ్వంబుల • మెండుకొనఁగ
భీషణభాషావి • శేషభూషణు లైన, చిత్రగుప్తాదులు • చేరి కొలువఁ

తే. జక్రశూలాంకుశాయుధ • చక్రవక్ర
విక్రమక్రూరనీలతా • వక్రరూప
గురుభయంకరకింకర • కోట్లు గొలువ
మూర్తి దీపింప నలసమ • వర్తి నిలుచు. 51

తే. నిలిచి యవ్వేళఁ గన్నుల • నిప్పులొలుక
పాపకర్ముల నెల్లఁ గో • పమునఁ జూచి
మండుచుండఁగ నతనిన • మ్మతము వడసి
చిత్రగుప్తుండు పలుకు వి • చిత్రఫణితి. 52

క. ఓహో పాతకులారా, దేహము లస్థిరములగుట • దెలియక దురిత
వ్యూహములు కొల్లలాడితి, రాహా! నరకమునఁ గూల • నరుగుడు మీరల్. 53

సీ. దేవతాగురునింద • గావించు ఖలులార, దూఱి కొండెము జెప్పు • ద్రోహులార
పరసతీసంభోగ • పరు లైనశఠులార, పాటి దప్పినయట్టి • పందలార
ధర్మముల్ చేయని • దుర్మార్గచరులార, యనృతముల్ పలుకుదు • రాత్మలార
యతిథులఁ గెడపిన • యట్టినిర్దయులార, యన్యవిత్తముగొన్న • యల్పులార

తే. యెంతకర్మంబుఁ జేసితి • రంత నిచట
ననుభవింపక పోవరా • దజునకైనఁ
గాన మీరలు చేసిన • కర్మఫలము
లనుభవింపుఁడు మఱి త్రొక్కు • లాడ నేల. 54

ఉ. సూనృత మేమి డిందెనో. వ • సుంధరపై ననుకంప మ్రందెనో
దానము లీన మ లైనో. వ్రతంబది యంబర పుష్పమయ్యెనో
జ్ఞానము మూలముట్టుగను • జాఱెనో దైవత భక్తి దీఱెనో
కాన దురాత్ములార; మఱి • కారణ మే మిట కేఁగుదేరఁగన్.

వ. అని చిత్రగుప్తుండు కోపించి పంచజనులం బంధించునప్పుడు తన యంతికంబున భయస్వాంతులై చింతా సమాక్రాంతులై యున్న యధర్మరాజులకుం ధర్మరా జిట్లనియె.

చ. వినుఁడు నృపాధముల్ మది వి • వేక మెఱుంగక దుర్మదాంధులై
ఘనతర రాజ్యలోభమునఁ • గన్నులు గానక భూప్రజావళిన్
దినమును బీడ పెట్టియతి • దీనులఁ జేయుచు ధర్మవర్తనల్
వెనుకను ద్రోచినారనుభ • వింపుఁడు మీరలు చేయుకర్మముల్. 57

సీ. ఆసుద్దు లాపద్దు • లాబుద్దు లాబద్దు, లిన్నియుఁ బరికింప • నెచటనుండె.
ఆపుత్రు లాపౌత్రు • లామిత్రు లాశత్రు, లింకఁగనుపేక్షింప • నెచటనుండి
రాపాట లాయాట • లాతేట లామాట, లిచ్చలోనూహింప • నేమి యయ్యె
నామేడ లావాడ • లాజాడలాక్రీడ, లిన్నియుభావింప • నెచట నణఁగె

తే. స్వల్పమైనట్టి బ్రతుకుల • కల్పభోగ
ములకుఁగా ఘోరదురితముల్ • సలిపినార
లవియు మీవెంట వచ్చునే • యఘములెల్ల
వచ్చెఁగాకింక నూరక (వగవనేల.

క. అని జముఁడు పల్కుమాటలు, మనమున శూలంబులగుచు • మఱి భేదింపన్
జనపతులు ఘోరదుఃఖంబున నుండిరి యురక విన్న • బోవుచు నచటన్. 59

వ. ఇవ్విధంబునఁ బలికి యులికించి యద్ధరాధినాథులపాపపంక నివృత్త్యర్థంబు. 60

క. దండధరుఁడనియె రారో చండమహాచండులార; • సదురితు లగునీ
మండల పతులం గానిచని, దండింపుఁడు దండనమువి • ధం బెట్లనినన్. 61

క. నరకాగ్నుల మధ్యంబున, నరపతులఁ గ్రమక్రమంబు • ననుశుద్ధులుగా
దురితములనుభవములుగాఁ, బరిమార్పుండన్న భటులు•పటురౌద్రమున్నన్. 62

ఉ. అట్టి మహాఘవర్తనుల • నవ్వలి కీడ్చుకపోయి పాదముల్
పట్టి మహాజవంబునను • బల్మరు నూర్ధ్వముగాఁగఁ ద్రిప్పుచున్
గట్టిగఁ బ్రాణముల్ చెదరఁ • గాలిన చట్టులమీఁద నుద్ధతిన్
గొట్టుదు రానివజ్రమున • క్షోణిధరంబులఁ గొట్టుకైవడిన్.

సీ. దట్టించి కొట్టంగఁ • దనువులు నజ్జులై, ధారాళముగ రక్తధార లుత్కట
ములు గాఁగస్రవించి • క్రమమునఁ బ్రవహింప, దేహముల్ మరచి • తద్దే
హములంతఁ
జల్లని గాలిపైఁ • జల్లగావించిన, మజ్జయురక్తంబు • మాంసములను
దోలు నెమ్ములును దో•డ్తొడను సంధింప, ప్రాణముల్ వచ్చిన • పాపశుద్ధి

తే. కొఱకు నరకార్ణవంబులఁ గూల • ద్రోచి
యట్టిపాపులఁబట్టి యి • ట్టట్టుఁ జేసి
ఘనభయంకర కాలంబు • కరులుశస్త్ర
ధరులు జంతువధక్రియా • పరులు రేచి. 64

వ. అంత దురంతదుర్దాంతగాఢాంధకారభూతంబులైన యథస్థలనరకంబు లష్టావిం
శతి కోటులందుఁ గోటికోటి నరకంబుల కొక్కొక్కటి నాయకంబై యుం
డు నవియుఁ బ్రథమకోటికి ఘోరయుఁ, ద్వితీయకోటికి సుఘోరయు

తృతీయకోటి కతిఘోరయుఁ, జతుష్కోటికి మహాఘోరయుఁ, బంచకోటి
కి ఘోరరూపయు, షష్ఠకోటికి దరళతారయు, సప్తకోటికి భయానకయు
నష్టకోటికిఁ గాళరాత్రియు, నవకోటికి భయోత్కటయు, దశకోటికిఁ
జండయు నేకాదశకోటికి మహాచండయు, ద్వాదశకోటికిఁ జండకో
లాహలయుఁ, ద్రయోదశకోటికిఁ బ్రచండయుఁ, జతుర్దశకోటికిఁ బద్మయుఁ, బం
చదశకోటికిఁ బద్మావతియు, షోడశకోటికి భీమయు, సప్తదశకోటికి భీమభీష
ణయు, నష్టాదశకోటికిఁ గరాళయు, నవదశకోటికి వికరాళయు, వింశతికోటికి
వజ్రయు, నేకవింశతికోటికిఁ ద్రికోణయు, ద్వావింశతికోటికి బలికోణయుఁ, త్రి
వింశతికోటికి సుదీర్ఘయుఁ, జతుర్వింశతికోటికి బలివర్తులయుఁ, బంచవింశతి
కోటికి సప్తభామయు, షడ్వింశతికోటికి నష్టభామయు, సప్తవింశతికోటికి దీ
ప్తయు, నష్టావింశతికోటికి మాయయు నను నివి యిరువది యెనిమిదికోట్ల
కు శ్రేష్ఠనాయకంబులు. వెండియు గోటికోటి నరకంబులు గల వవి యాతనాత్మ
కంబులై యుండు. వానికిఁ గోటికిఁ గోటికిఁ బంచపంచనాయకంబు లొనరియుం
డు. వానిలోఁ బ్రత్యేకంబు సప్తకోటి నరకంబులకు నాయక నామధేయంబు
లు వేఱువేఱ వివరించెద. 65

తే. మొదలికోటికి రౌరవ • మును దమంబు
ఘోర శీతోష్ణములు మహా • రౌరవంబు
లనెడు పేరుల విలసిల్లు • నేడునాయ
కము లివి కడమవచియింతుఁ; గ్రమముమీఱ.

వ. మఱియు సుఘోరయు, సుదమంబుఁ, దీక్ష్ణంబుఁ, బద్మంబు, సంజీవనంబు,
తంబు, మహాతసంబు, విలోమంబు. సుభీమంబుఁ, గటకటంబు, తీవ్రవేగ
బుఁ, గరాళంబు, వికరాళంబు, ప్రకంపనంబు, మహాషద్మంబు, సువక్రంబు
కాలవక్త్రింబు, ప్రమర్దనంబు, సూచీముఖంబు, సునేమియు, ఘాతుకంబు
సుక్రీడనంబు, కుంభీపాకంబు, సుపాకంబు, క్రకచంబు, దారుణంబు, నంగార
రాశియు, భావకంబు, అసృక్పూయప్రదంబు, తీక్ష్ణంబు, తుండశకునియు, మ
హాసంవర్తకంబు, క్రతువు, సతప్తంబు, జంతులేపంబు, పూతిమాంసంబు, త్ర
పత్రపువు, నుచ్ఛ్వాసంబు, నిరుచ్ఛ్వాసంబు, సదీర్ఘంబు, కూటశాల్మలియు, నరి
ష్టంబు, సుమహానాగంబు, ప్రవాహంబు,సుప్రవాహంబుబుతేషంబు, మేషంబు,
వృషభంబు,శల్యంబు, సింహంబు, వ్యాఘ్రంబు, గజాననంబు, శ్వానంబు, సూర
కంబు,నక్రంబు, సర్పంబు, కూర్మంబు, వాయసంబు,గృధ్రంబు, నులూకంబు, జ
లూకంబు శార్దూలంబుఁ, గపియుఁ, గర్కటంబు, గండకంబు, పూతిపత్రంబు

ర్క్రాళంబు, పూతిముక్తంబు, కణధూమంబు, తుషాగ్నియుఁ, గ్రిమినిచయం
బు, నమేధ్యంబు, ప్రతిష్ఠంబు, రుధిరాంభఃప్రపూజనంబు, లాలాభక్షణంబు
నశ్మభక్షణంబు, సర్పభక్షణంబు, సుదారుణంబు, సంకటంబు, సువిశాలంబు,
వికటంబు, కరపూతనంబు, నంబరీషంబు, నుగ్రకటాహంబు, గాఢంబు, వైత
రణీదదియును, దప్తలోహశయనంబు, ఏకపాదప్రపూరణంబు, నసితాళవనం
బు, నస్థిభంగప్రపీడనింబుఁ, దిలయంత్రంబు, నిక్షుయంత్రంబుఁ, గూటశేషం
బు, ప్రమర్దనంబు, మహాచూర్ణయు, సచూర్ణయు, తప్తలోహమయశిలయుఁ,
బర్వతంబు, క్షురధారయు, యమకపర్వతంబు, మూత్రకూపంబు, విష్ఠాకూ
పంబు, నంధకారకూపంబు, క్షౌరకూపంబు, శాతనంబు, ముసలంబు, నులూ
ఖలయంత్రంబు, శిలాశకటంబు, లాంగలంబుఁ, దాళపత్రంబు, నసిగహనం
బు, మహామశకమంటపంబు, సమ్మోహనంబు, నస్థిభంగంబుఁ, దప్తశూలం
బు, నయోగుణంబు, బహుదుఃఖంబు, మహాదుఃఖంబుఁ, గశ్మలంబు, శమలం
బు, హాలాహలంబు, విరూపంబు, సురూపంబు, యమానుగంబు, నేకపాదం
బు, విపాదంబు, తీవ్రంబు, జిరంతంబు ననునష్టావింశతి కోట్లనరకంబులగు,
నరక నరకంబులకుఁ బంచపంచ నాయకంబులై తత్సంఖ్య నూటనలువదినా
యకంబు లయ్యె. తక్కినకోట్లనరకనాయకంబుల లెక్కింప శక్యంబు గాదు.
ఇట్టి నరకంబులయందు నరులు నిజకర్మానురూపంబులచేఁ బాపక్షయపర్యం
తంబుదనుక వసియింతురు. లోహాదులెల్ల నగ్నియందుఁ గాఁచబడునట్లు పా
పక్షయపర్యంతంబు భయంకరు లగుయమకింకరులు బహువిధోపాయంబుల
బాధపెట్టుదురు. వాని తెఱం గెఱింగించెద. 67

ఉ. కాలినలోహశృంఖములఁ • గల్మషకర్ములఁ బట్టిగట్టిగాఁ
గీలు బిగించి కట్టి తమ • కింపుచునున్నతశాఖిశాఖలన్
వ్రేలఁగఁ దీసి మొత్తుదురు • వేయివిధంబుల మొత్తిపెట్ట నా
కాలుని యుగ్రకింకరులు • కాలకృశానుమహాభయంకరుల్. 68

ఉ. అంతటఁ బోక యాకసము • నందును వ్రేలుచునుండ వారి న
త్యంతకుదూత లాగి యట • నంఘ్రుల లోహపుగుండ్లు నూఱునూ
ఱెంతయుఁ గట్టికొట్టుటయు • నేడ్చుచు బంధురమైనభారమ
త్యంతము మోయ నోడి దమ • యాత్మలఁ గర్మగతుల్ దలంపుచున్. 69

తే. కుందు చుండెడు పాపులఁ • గూడఁబట్టి
కంటకంబులఁ బటుదీర్ఘ • కలశలోహ
దండముల మొత్తుచుందురు • దండరీతి
దండధరదూత లుత్కట • చండులగుచు. 70

సీ. తీవ్రాగ్ని శిఖలఁ బ్ర • దీప్త తామ్రంబుల, ఘోరంబులను ద్రోచి • సరగఁ దెచ్చి
మాటిమాటికిఁ గొట్టి • మద్దిన్నతుంబుల, ధారాళముగ రక్త • ధార లొలుక
మస్తక ప్రముఖన • మస్తాంగకంబులు, వార్తాకములలీల • వరుసఁ జఱిఁగి
తప్తతైలకటాహ • తతులలోఁ బడవైచి, పచనముల్ చేసి య • ప్పటను దిగి

తే. ఘోరమలకూపములఁ ద్రోసి • కుటిలకీట
కములలోఁ బట్టి వైతురు • యమునిభటులు
వడిని విశ్వాసఘాతుక • స్వామికార్య
వంచకులఁ గట్టి పట్టి దు • ర్వారమహిమ. 7

సీ. శాతచంచూపుట • సారగృధ్రములు స, మిద్ధనిర్దళనక్రి • మివ్రజములు
లోహతుండాగ్రబ • లూలవాయసములు, పృథువక్త్రభీకర • వృకచయములు
చండతరోద్దండ • పుండరీకంబులు, శూలదంష్ట్రాటోప • సూకరములు
సారదంతాభీల • సారమేయంబులు, బంధురతరగంధ • సింధురములు

తే. చించి విదలించి భేదించి • త్రుంచి కుంచి
కొట్టి బిగఁబట్టి మట్టి యి • ట్టట్టు సేయు
ఖలుల గతధర్మచరుల దు • ష్కర్మపరుల
గాలకింకర వర్గముల్ • గట్టివేయ 72

సీ. అంగారరాసుల • నంగముల్ గాలంగ, దురితకర్ములఁ బట్టి • త్రోచి త్రోచి
దారుయంత్రంబుల • దారుణభంగిని, విగతధర్ములఁ బడ • వేసి వేసి
నరకచక్రంబుల • దురితవర్తనులను, దిలలచందంబున • నలిచి నలిచి
మెట్టగాఁ గ్రాఁగిన • నినుపమంగలముల, వెసఁ బాపజాతుల • వేఁచి వేఁచి

తే. తప్తతైలకటాహమ • ధ్యమ్ములోనఁ
జెనఁటులను ద్రోసి పచనంబు • చేసిచేసి
రౌద్రగతినుండ్రు లయకాల • రుద్రులనఁగఁ,
గాల మేఘోద్భటాకార • కాలభటులు.

క. కల్లలు నప్రియభాషలుఁ, బొల్లుచు వర్తించుదుష్ట • పురుషుల జిహ్వల్
భల్లములఁ గాల్చి చీల్తురు, తల్లడిలగ సారిభటులు • దగ్రస్ఫూర్తిన్ 74

తే. మించి మిథ్యాగమము లుద్ధ • రించునట్టి
పాపకర్ముల నాలుకల్ • పగులగొట్టి
మట్టి క్రోశార్ధముగఁ దీసి • పట్టి కోతు
రంతకునిదూత లాతురి • కాగ్రములను. 76

క. క్రూరత జననీజనకుల, సారెకు వెరపించునట్టి • జాల్ములవదనో
ద్గార రుధిరము జలూకలు, పూరించును మోము లెండ • బోరలుచుండన్. 76

తే. మఱియు నుద్దీప్తమైన తా • మ్రమున తూర
ములను బరితప్తబహు తైల • ములను మించి
వారి ముఖములయందు న • వారిగాఁగ,
ద్రవ్యసంబుల నింతురం • తకునిభటులు. 77

ఉత్సాహ. భీమభంగి వెండియుఁ బ్ర • భిన్నులైన వారిన
స్యాములందుఁ బొందుగాఁ గ్రిముల్ మునుంగ విష్ఠయు
ద్దామరీతి నిండ నించి • ధర్మరాజకింకరుల్
తాము లేచి చెప్పఁగాలఁ • దన్నుచుందు రుద్ధతిన్. 78

వ. మఱియు సుజ్ఞానధ్యానలసమానను లగుమానవుల వీక్షించి క్రొవ్విన వ్వాఁడు దు
ష్కర్ము లగునధర్మపరుల నత్యుగ్రదీప్త లోహశాల్మలులఁ గౌఁగిలింపం జేసి
కశాఘాతంబుల వీఁపులు నజ్జులై పోవఁ జెక్కుచు స్రోతక్రమ క్రకచంబుల శిరః
ప్రభృతి సర్వాంగంబులు ద్రెంచి భక్షింపఁజేయుచు రక్తంబులు ద్రావించు
చు నొంపుదురు. సభ్యులైన యభ్యాగతులకు నన్నపానంబులు దానంబొన
ర్పక నిర్దయాత్ములై గెడపెడు దుష్టమానవుల నిక్షువులంబలె సర్వాంగం
బులు ఖండఖండంబులుగా ఖండించుచు నిశాతాసితాళవృతంబులు త
నువులు జర్జరీకృతంబుగాఁ ద్రోయుచుఁ దప్తశూలంబులును, తప్తనారాచంబులు
తప్తసూచీవ్యూహంబులు దేహంబులం గ్రుచ్చి తప్తవాలుకామధ్యంబులం బొ
రల్చుచు శరీరమాంసంబు లప్పటప్పటికి గోసి నోళ్లకందించుచు ననేకవి
ధంబుల బాధించి నరకకూపంబులఁ ద్రోయుదురు. పరదారాసక్తు లగుదుర్వ్య
త్తినరాధములఁ దుత్తుమురులుగాఁ బదగుదమేహననాసావదననేత్ర శ్రోత హ
స్తమస్తప్రశస్తాంగకంబులందుఁ దప్తశంకు లాభీలశూలంబులు తప్తసూచీని
చయంబులు గ్రుచ్చి తప్తవాలుకామధ్యంబునఁ బ్రదీప్తాంగారాభ్యంతరంబున
దప్తజంతుపంకాంతరాళంబునఁ ద్రోచి పొరలించుచు మాటిమాటికి ఘూర్ణి
ల్ల రోదనంబులుసల్ప విష్టారకూపంబుల మేదోసృకూపంబులఁ గట్టివేయుదు
రు• పరాంగనాలింగనం బొనరించిన పాపాత్ములం బట్టి జ్వలనజాజ్వల్యమా
నమానినీ రూపలోహస్తంభంబుల నాలింగనంబు సేయింపుచు, ముద్గరంబులఁ
బట్టికొట్టుదురు. భర్తనుదిరస్కరించి యన్యపురుషులం గామించి రమియిం
చిన చంచలాత్ములఁ దప్తలోహస్తంభంబులం గట్టి వ్యాద్యగ్నిచేఁ బచనం
బు సేయుచు నలూకంబుల శరీరంబులు మాఱు తెఱంగుల నూఁకుచు, సంధ
కారకూపంబులం ద్రోయుచు, భ్రమరంబుల ముందర వేయుచుఁ, గ్రిమిప్రవ

జంబులు సర్వాంగంబులు ఛేదింపఁ దనువులు జర్జరీకృతంబులై యుండ న
కకూపంబులఁ ద్రోయుచుఁ, బెక్కుదిక్కులఁబోయినఁ బోనీక, జ్వలనజ్వా
లాజాలంబుల వ్రేల్చుచు, జానుజంఘాస్కంధబాహులు దృఢంబుగాఁ బా
పరజ్జువుల బంధించి నిర్బంధింపుదురు. వెండియు.

సీ. ధారుణీసురలవి • త్తములు దొంగిలినట్టి, తస్కరులైనపా • తకులఁ దెచ్చి
బాహుపాశంబులు•పాశముల్ • చేఁబూని,బంధించి మిగుల ని•ర్బంధములుగఁ
బెక్కుయాతనలఁ బెం•పెక్కఁ గసిగఁజేసి, కోపాత్ములైనట్టి • భూపతతుల,
దారుణబాధలు • మీరంగమర్దించి, బురదగుంటలలోనఁ•బొరలద్రోసి

తే. వైచిచందనములబలె • రాచి రాచి
తూలివడ మేను లురవడిఁ • దోలుచుండఁ
పురువు లుండెడుగుంటల • బూతిమాంస
గర్తములఁ ద్రోయుదురు సమ • వర్తిభటులు.

ఉ. పర్వతసీమ నుంచి పయి • పర్వత మొక్కటి నింప యంగముల్
సర్వము వజ్రలోహకము • లట బరితప్తముగాఁగ నెత్తురుల్
పర్వఁగ వ్రేలవైచి శిఖి • పాలుగఁ జేయుచుఁ గింకరుల్ భుజా
గర్వముచే నయోరసము • గాఁచుచు నింతురు నోళ్లలోపలన్. 81

క. వారల కళలం గొట్టిన, వారిఁపఁగ రానిదుఃఖ • వారధిలోన
వ్వారిగ మునుఁగుదు రడఁచిన, వారికిఁ గేలెత్తిమ్రొక్కు • వారైపాపుల్. 82

సీ. రాజశేఖరగృహా • రామవాపీకూప, మఠవరస్థలముల • మత్తులగుచు
నేధరాపాలకు • లిచ్ఛావిహారులై, వర్తింపుచుండి దు • ర్వర్తనముల
నభ్యంజనస్నాన • మాచరింపుచు మద్ర, సాహారములదృప్తు • లగుచుగ్రొవ్వి
మదవతీమణులతో • మదవితంత్రంబులఁ, గ్రీడించిజూదంబు•లాడుచుండు

తే. రట్టిదుష్పాప భూపతు • లాపరాని
దోషులై యిక్షుయంత్రాది • దుఃఖములను
బడుచు నిరయాగ్నిఁ బాపముల్ గుడుతు రుగ్ర
త బలురీతుల నారవి • తారకంబు.

ు. ఆచార్యునింద సే • యఁగ నిచ్ఛగించుక, విను చున్న పాపుల • వీనులందుఁ
దగరంబు సీసంబు•తామ్రంబు రసము్ము, క్షారంబునినుములా•తయును వైల
మును వజ్రలేపనము•బును వహ్ని శిఖలచేఁ, దుకతుక నుడికించి•తొలుతఁ జెవుల
వరుసతో నిండించి•బిరబిరఁ ద్రిప్పుచుఁ, బంచేంద్రియములును • జంచలింప.

తే. బంధురములైన నరకకూ • పములద్రోచి
బహువిధంబులయాతనల్ • ప్రబలజేయు
దురు భయంకర కాలకిం • కరులు రేచి
దండధరుఁడేలు నిజరాజ • ధానియందు. 84

తే. పరసతీమణి నంటిన • నరులఁబట్టి
యగ్నివర్ణంబులైనసూ • చ్యగ్రములను
జూడిచి ఘోరాది రౌరవం • బులనుద్రోచి
కరము నొప్పింతు రిసజకిం • కరులు రేచి. 85

మ. గురునిన్ క్రోధముతోడఁ జూచినమహా • క్రూరాత్ము సద్మోహితా
పరకాంతామణి నాశతోఁ గలియుజా • ర్యాభ్యోదయుం బట్టి కిం
కరు లుగ్రంబుగ సూదులన్ నయనముల్ • గాఢంబుగాఁ గ్రుచ్చి త
న్నలక ఘోరమునందుఁ ద్రోయుదురు నా • నాథంగులన్ గ్రుంకగన్. 88

సీ. కులకాంత బుతువేళఁ•గూడని గృహమేధి,వీర్యంబు లడఁపక•విడుచు యతియు
బ్రహ్మచర్యము గుంటు•పఱచుమాణవకుండు, పాటి దప్పినధరా • పాలకుండు
ధవుఁడు చెప్పినమాట • దాఁటుచుండువధూటి, యాచారవిరహితుం • డైన ద్విజుఁడు
దీక్షావిధికిఁ బాసి • దీక్ష నిచ్చుగురుండు, ప్రచ్ఛన్నముగ బాంకి • పడయువనిత

తే. స్వామి కార్యంబుఁ జెఱిచిన • సచివ వరుఁడు,
విభుని రణభూమి దిగనాడి • వెడలుభటుఁడు
వీరు రౌరవముల నుండు • వారుసూవె
కాలుబాధల నాబ్రహ్మ • కల్పమనఘ. 87

తే. దేవతా నలగురుధరా • దేవతలను
విడిచి యనివేద్యముగఁ దానె • కుడుచువాని
యాసనమునందు నాలుక • యందుఁ దప్త
లోహశూలంబు లడఁతురు • లొంగి దిగిచి.

తే. మఱియుఁ బరితప్తతైలతా • మ్రప్రముఖ్య
యంత్రములఁ బట్టి త్రోయ గా • యమ్ములెల్ల
నుడుక గడగడవడఁకంగఁ • దొడరిభటులు
నరకములఁ ద్రోతు రురుయాత • నలను బొరల.

మ. వరదేవాయతనాగ్రపుష్పవనదృ • ప్యత్సూనసంఘంబులం
గరముల్ చాఁచుచుఁ గోసికోసి తగ నా • ఘ్రాణించి మూర్ధంబులో
నరయక్ నించినవారి నాసలను తూ • రాగ్నుల్ వడిన్ నించి యేఁ
తురు తప్తాయసశంకు కాండములఁ దో • డ్తోఁగొట్టుచున్ గింకరుల్. 90

సీ. కలితకంఠేకాల • కాలకూటాహారు, శేషాహిహారు దూ • షించువారు
పరతత్త్వవిజ్ఞాన • పరగురుస్వామిని, దిట్టివాక్రుచ్చి నిం • దించువారు
శివకథావిజ్ఞాన • చిత్తులౌ భక్తుల, నాడకాడకును బో • నాడుహరు
శాశ్వతశైవశా • స్త్రములు మిథ్యాయుక్తి, మించివాదించి ఖం • డించువారు
తే. దమశిరఃకంఠనాసికా • తాలుదంత
ములును మొదలైన సర్వాంగ • ములను దప్త
లోహశంకులనిడి తప్త • లోహముఖ్య
రసము నిండింపఁ గుందుదు • రసువు లెడల. 91

తే. అంత నంతక కింకరు • లంతికమున
దప్తలోహతామ్రాదియం • త్రములఁ ద్రోచి
పెట్టఁగారాని బాధలఁ • బెట్టి ఘోర
రౌరవంబులఁ గూర్తురు • రౌద్రపటిమ.

సీ. గౌరీశు గేహోప • కరణముల్ దొంగిలి, యన్యవిత్తము లర్థి • నపహరించి
మద మగ్గలముగ బ్రా • హ్మణసత్త్రమునిదన్ని, గోవుసంఘములఁ జాఁచి • లేవఁదోలి
భూరిశివజ్ఞాన • పుస్తకంబులు దాఁచి, వెలికి మర్మంబులు • వెడలనాడి
హరునకు ముఖముగాఁ జరణయుగ్మము చాఁచి, మునుపు చేసిన మేలు • వెనుకమఱచి
తే. దురితములు గట్టుకొన్నట్టి • నరులఁ బట్టి
తప్తతామ్రాది తీవ్రయం • త్రముల వైచి
బహుళయాతనలను దనుల్ • భంగములుగఁ,
జేయుదురు దూత లగణితో • పాయములను.

ఆ. శివుని గేహసీమ • శివుపూవుఁదోఁటల
మూత్రములఁ బురీష • ములను విడుచు
వానిఁ బట్టి కొట్టి • లోనియంగంబుల,
ముద్గరములఁ జూర్ణ • ములుగఁ జేసి, 94

వ. తదనంతరంబు మెండియు నగ్నివర్ణంబులైన సూచీముఖంబులు తనుప్రదేశంబులఁ బూరించి తప్తలోహమయదండకాండంబుల నగ్ని పరితప్తలోహకంటకంబుల సకలాంగంబుల భంగంబులుగా నాస్ఫోటనంబు లొనర్చి యంతటం

బోక దీప్తక్షారతామ్ర రసంబులు గోప్యాంగముల మూర్ధచ్యుతములుగా నా టించి సర్వేంద్రియంబులకు మానసేంద్రియము ప్రవర్తకంబండ్రు కావున ని తరేంద్రియ జనితదుఃఖంబులచే మానసేంద్రియమునకు దుఃఖంబులు బుట్టిం తురు. విత్తంబు గలిగి యత్యంత లోభంబున సత్పాత్రంబుగా దానంబు సే యక యతిథివర్గంబుల నవమానం బొనరించిన ద్రోహాత్ముల లోహతోరణ స్తంభంబుల హస్తపాదంబులు బంధించి కరచరణఫాలభాగంబులఁ దప్తలో హశంకువులు పిక్కటిల్ల నాటించి వివృత వక్త్రులుగాఁ గ్రిమివ్రజంబులచే లో హతుండ ప్రచండ కాకానీకంబులచే ముఖముఖ్యాంగకంబులకు బహువిధో పద్రవం బొనరించి జిహ్వాంచలంబులు సంచలింప లోహశృంఖలంబులు గీలిం చి లంబమానంబులైన రహస్యాంగముల లోహభారద్వయంబుల లోహ పాశంబులఁ జతుర్గుణంబులుగా బంధించి స్వశరీర పలలంబులు ఫలప్రమా ణంబులుగా ఖండించి తుండంబులకు నందిచ్చుచు శూలంబులఁ బొడువ రు ధిరంబులు బహుకాలంబులు ధారాళధారాస్రోతములై పర్వ నజ్జనజ్జలై శు ష్కించిన దేహంబులు చలాచలానిలసంస్పర్శనంబులఁ దిరుగ సంధింప నప్ప టితప్త తైలంబులఁ బచనంబు చేసి మఱియు ఘోరయాతనలఁ బీడించి క్ర మక్రమంబున నత్యర్థ్యంబు క్షుత్పిపాసా పరవశులై మున్ను దా మొనర్చిన దుష్కృతంబుల వక్కాణించుకొని వెతలంబడి, మహాఘోరాగ్ని ఘోరనామ కనరకంబుల మునింగి తిరుగ సజీవను లగుచున్నంత నధర్మవర్తనులం గని ధర్మరాట్కింకరు లిట్లనిరి. 95

క. ఓరోరి మర్త్యులారా, మీరలు మీపుత్రపౌత్ర • మిత్రాదులతోఁ
గూరిమిఁ బుణ్యము సేయక, ఘోరమహాఘములు గట్టు•కొంటిరి పుడమిన్. 96

సీ. ఏకాకులై మీర • లిక్కడ కరుదెంచి, చీకాకుపడితి రం•క్షీణదశల
వారలు మీవెంట • వచ్చిరే చూడుఁడీ, మీకర్మఫలములు•మీరెకుడువుఁ
డాత్మోపఘాతార్థ • మత్యంతమూఢులై, చేయరానివిమీరు • చేసినారు.
మిమ్ముఁగట్టెఁగఁ ద్రాళ్ళు•మీరెచేకొంటిరి, యిఁకమీరు వగవంగ•నేమికలదు.

తే. అనుచు యమకింకరు లతిభ • యంకరముగఁ,
బలుక దుష్కర్మపరులైన • పంచజనులు
దండధరు దూతలకుఁ దమ • దండ గతులు
దండములు వెట్టి యడిగిరి • దండ నిలిచి. 97

తే. అవధరింపుడు మామాట • లనఘులార
యెన్ని పాపంబు లున్నవి • యెంతకాల

మిచట నుండంగవలయు నూ • కెపుడు ఘోర
నరకములువాయుఁ జెప్పరే • కరుణతోడ.

వ. అనిన విని కృతాంత కింకరు లిట్లనిరి.

చ. వినుఁడు దురాత్ములార పల • వింపఁగ నేటికి బాపముల్ మహా
ఘనములుఁ బెక్కుమార్గములుఁ • గావున దేవధనాపహారముల్
పెనుకొని దేశికాగ్రణికి • వేధయొనర్చిన కల్మషాత్ములన్
గనుఁగొని యాధరాక్షయము • గా నరకంబులఁ ద్రోతుముద్ధతిన్. 100

సీ. తనకులాచారవ • ర్తనము దప్పినవారిఁ, బరులబాధలకల్కి • పడనివారిఁ,
గుత్సితాత్ములతోడఁ • గూడియాడెడివారిఁ, గనఁగ దయాళువుల్ • గానివారి,
సద్ధ్రువంబులు మేను • లని తలంపనివారి, నుపహారహీనులై • యుండువారి,
దేవతా గురుసేవ • ద్రోవగాననివారి, దెరకొని ఘనుల నిం • దించువారి,

తే. నాత్మబాంధవ విద్వేషు • లైనవారి
నంతకుని పంపునను బోయి • యంతమేము
పట్టుకొనితెచ్చి బాధలఁ • బెట్టిపెట్టి
రౌరవంబునఁ ద్రోతుమ • ప్రతిమపటిమ. 101

క. దారుణబాధలఁ బడి దు,ర్వారమహారౌరవాది • పటునరకములం
దారవితారక ముందురు, ఘోరమహాపాతకులు ద • గుల్పడి యందున్. 102

క. పాతకు లుందురు బహువిధ, యాతనలను డస్సి యార్తి • నలమట పడుచున్
భీతిఁ జతుర్దశకల్పము, లాతతనరకమునఁ గూలి యట్టిట్టగుచున్. 103

తే. అందు నర్థంబు నరకంబు • లందు దుఃఖ
ములను బడుచుండు రపపాత • కులు కృశించి
శేషపాపంబులను జాలఁ • జిక్కిదాని
యర్థ మందురు కామంబు • లట్లకాఁగ.

వ. కావునఁ బాపకర్ములకెల్లపుడు దుఃఖంబులేకాని సౌఖ్యములు సంభవింపఁవు. తత్పాపంబు లనుభవింపక కాని నాశితంబులు గానేవు కావున సమస్త దుఃఖంబులకు నాశ్రయంబులు పాపకృత్యంబులని సుజ్ఞానులు దురితంబు లొనర్పఁ బాలుపడరు. దురితంబులకు ఫలంబు దుఃఖంబు, పుణ్యంబులకు ఫలంబు సౌఖ్యంబునై యొనరుచుండు. ఇవ్విధంబునఁ గల్మషంబు లనుభవించిన వెనుకఁ దత్తత్కర్మానశేషులై శరీరులు ధరామండలంబునకు వచ్చి కొన్ని జన్మంబులు వివిధాకారంబులైన స్థావరం

బులై తృణగుల్మాదులై దుఃఖంబు లనుభవింతురు. తదనంతరంబు గొన్ని జన్మంబులు కీటక యోనులందు జనియించి ఘోరదుఃఖంబులు లనుభవించి యంతం బక్షియోనులందు సంభవించి కొంతకాలంబునకు మృగయోనులందుఁ బుట్టి వ్యాధులచే దురితదుఃఖంబులం గాంచి యవి కృశింపఁ బశుయోనులందుఁ బుట్టి యవియును బరిత్యజించి క్రమక్రమంబుగ గోయోనులందు వెడలి యవియు లీనంబులైన నతిదుర్లభంబులైన మనుష్యయోనుల నావిర్భవింతురు కావున మర్త్యత్వంబు స్వర్గాపవర్గసాధనం బమ్మనుజత్వంబునఁ బడయరాని ధర్మంబులు కలవె? సర్వసుపర్వ గంధర్వ గరుడకిన్నర పన్నగ యక్ష విద్యాధర సిద్ధసాధ్యులు మొదలుగా నమ్మహాత్ము లిమ్మనుజత్వంబునకు నభిలషింతురు కాన సకలంబునకు మనుజత్వంబు మూలంబు ధర్మమూలంబున మనుజత్వంబు గాంచి సర్వధర్మంబు లొనరింప ననువగు. అట్లొనరించిన నిఖిల పుణ్యలోకంబులు గలవు. సర్వలోకంబులలో భూలోకం బుత్కృష్టంబు. అందుండిన స్వర్గాపవర్గంబులు సాధ్యంబులు. మఱియుఁ బుణ్యానుగణ్యమైన భారతవర్షంబునందు ధ్రువంబైన మానుష్యంబు నొంది ధర్మంబొనరింపకుండిన నతం డాత్మవంచకుం డగు. స్వర్గంబు భోగక్షేత్రంబు, భూలోకంబు కర్మక్షేత్రంబిచట సత్కర్మంబు లాచరించి స్వర్గభోగంబులఁ గాంతురు. శరీరం బెంతపర్యంతంబు స్వస్థంబున నుండు నంత పర్యంతంబు ధర్మంబు లాచరించుట యుక్తంబు. దేహంబు లస్వస్థంబు లన్యప్రేరితుఁడై ధర్మంబు లేశంబునుం జేయ నుత్సహింపనేరఁ డట్టియధ్రువం బైనశరీరంబును నెవ్వండు ధ్రువంబైన ధర్మంబు సాధింపకుండునో వానికి ధ్రువాధ్రువంబులు నష్టంబులు. 105

క. మనుజులలోపల భూసుర, జననము దుర్లభ మటండ్రు • సద్గుణమణియై
ఘనపుణ్యం బొనరించినఁ, గనకమునకుఁ బరిమళంబు • గలుగుట కాదే. 106

సీ. దారాది కృతజనా•దాసీన్య సదనంబు, మానిన్యపాంగహీ • తానిరోధి
దంతనీరజనము • త్పాటనమదదంతి, దుర్వాగఫలలతా • దోహదంబు
తారుణ్యసత్యసాం • సర్వకుట్టాకంబు, కామినీసంభోగ • గర్హణంబు
బధిరాపగతదృష్టి • పాతాంబవాలంబు, గళితరక్తభ్రూప్ర • కారణంబు

తే. హస్తవిన్యస్తదండిస • హాయకారి
ప్రబలమస్తతనూరుహా • పాండురోమ
జనక మవ్వార్ధకము రాగ • శైలకన్య
కామనోనాథు భజియింపఁ • గావశంబె. 107

తే. అంత మూందర క్షీణమై ♦ యంతకంత
కాయు వరుగుచునుంట న ♦ హర్నిశములు
చెప్పుచున్నవి ధర్మంబు ♦ సేయనేర
రెఱుఁగ రామృత్యు వెతెఁగియు ♦ నెఱుఁగలేరు.

తే. ఎవని కెవ్వేళయో మృత్యు ♦ వెఱుఁగఁబడదు
మరణ మాకస్మికం బయ్యె ♦ మానవుండు
పుత్రమిత్రకళత్రాది ♦ భోగరతుల
నందఱను డించి యేకాకి ♦ యగుచు నరుగు. 109

తే. మార్గపాథేయమునకునై ♦ మానవుండు
దాన మొనరింపవలయును ♦ దనధనంబు
దాను బాథేయ మిచ్చిన ♦ దానివలన
మానవుం డలయక పోవు ♦ మార్గమందు. 110

తే. విజ్ఞునకు దాన మొసఁగిన ♦ విత్తమెల్ల
నదియు పరలోక పాథేయ ♦ మగుచునుండు
నెఱుఁగు పాథేయరహితుఁడై ♦ యేఁగువాఁడు
దారిలోఁ జిక్కుఁ బ్రాణముల్ ♦ తల్లడిల్ల.

క. కోరి బహుమార్గములఁ జను, వారికిఁ దప్పి డిగ నిడిన ♦ వారికి నుతియ
వ్వారిగ స్వర్గపథంబున, వారి యవశ్యంబు గల్గుఁ ♦ బాతకులారా. 112

క. ఈవిధ మారసి పుణ్యము, గావించిననరుఁడు ధర్మ ♦ కలనామహిమం
బోవు సురపురికి సుకృతము, గావింపనినరుఁడు బోవుఁ ♦ గాలునిపురికిన్. 113

ఉ. కావున నెవ్వఁడేని కఱ ♦ కంఠునిపాదము లాత్మనిల్పుచున్
సేవ లొకించు నైనఁ గని ♦ సేయుచు నుండెడివాఁడు వాఁడిమై
పోవఁడు ఘోరమైనయము ♦ ప్రోలికి రుద్రుని యాజ్ఞఁ బాపముల్
పోవఁగఁ బోవు నంత్యమునఁ ♦ బోలఁగ శంభుని రాజధానికిన్. 114

క. జలములను బద్మపత్రం, బులు తాఁకనిభంగిఁ బాప ♦ ములు శైలసుతా
లలనా ప్రాణేశ్వర భ, క్తుల నంటవు పరమధార్మి ♦ కులు వారగుటన్. 115

క. అది గావున శివభక్తియె, మది వృద్ధి నొనర్పవలయు ♦ మహనీయకళా
విదు లలమహిమను భవముల, వడలియునిర్దోషులగుచు ♦ వఱలుదు రెలమిన్. 116

క. అని పాపులకుం గింకరు, లని రని నిపుణత్వ మొప్ప ♦ హరునికుమారుం
డనియెను గలశంబున సం, జననం బైనట్టితాప ♦ సశ్రేష్ఠునితోన్. 117

శా. కాండప్రోద్భవసంభవత్రిదశరా • డ్గంధర్వ విద్యాధరా
ఖండస్వచ్ఛ కిరీట సంఘటితరం • గత్పద్మరాగప్రభా
కాండభ్రాజిత పాదపద్మగిరిరా • ట్కన్యాంఘ్రిపూజాక్రియా
శౌండశ్రీధర కామిరడ్డి పురర • క్షాదక్షిణ ప్రేక్షణా. 118

క. గోత్రాభిరామ రాచుళ, గోత్రోద్భవ కామినేని • కులభవ్యవనీ
చైత్రా కామారెడ్డిధ, రిత్రీశ్వరచిత్తజలజ• భృంగేశసమా. 119

స్రగ్విణి. సిద్ధకాసారవి • స్తీర్ణతీరాశ్రయా, సిద్ధగంధర్వ సం• సేవితాంఘ్రిద్వయా
సిద్ధసంకల్పల • క్ష్మీభవానీశ్వరా, సిద్ధరామేశ్వరా. 120

గ. ఇది శ్రీబిక్కనవోలిపుర ప్రసిద్ధసిద్ధరామేశ్వర కరుణాలబ్ధ సారసత్వవికస్వరోభయభాషాకవిత్వ విశేషపోషితనవరస ప్రబంధ సంధానసూత్ర రాచుళ్ల గోత్రపవిత్ర సకల బుధాధారి కాచారడ్డికుమార గురుభక్తి కళాధౌరేయ మల్లారెడ్డి నామధేయ విరచితంబైన శివధర్మోత్తరం బనుమహా ప్రబంధంబునందుఁ బాపంబు చతుర్విధంబు లనుటయు, కృతాంతలోకంబునఁ జిత్రగుప్తాదులు చేయు శుభాశుభకర్మ నిరూపణంబునఁ బ్రాణులు తత్తత్కర్మంబు లనుభవించు తెఱంగును, దల్లోకంబునకుఁ జనుపుణ్యపాపకర్ముల సుగమదుర్గమమార్గవర్ణనంబును, అన్నోదకదాన ప్రభావంబును, దుష్కృతకర్ముల బహువిధ బాధావిధంబును, ధర్మరాజ ధర్ముల దూతీ ఘోరదండనంబునకు నియోగించుటయు, నష్టావింశతి కోటినరక భేదకథనంబును, నేయేపాపంబు లొనర్చువారల నాయాపాపంబుల కనురూపంబు లగుబాధ లొనర్చుటయు, నట్లు కర్మంబు లనుభవించి భూషండలంబున స్థావరకీట పక్షిమృగాదియోనుల జన్మించి మనుష్యయోనులఁ బుట్టుదురనుటయు, సకల లోకంబుల యందు భూలోకంబును, సకలజన్మంబులయందు మనుష్య జన్మంబు నుత్తమంబనుటయు, దానప్రభావంబును వార్ధక ప్రస్తావంబును శివభక్తి ప్రశంసయు ననుకథలు గల చతుర్థాశ్వాసము సంపూర్ణము.





శ్రీ

శివధర్మోత్తరము

పంచమాశ్వాసము



ఎల్లారెడ్డిక్షితిపతి
తల్లజవరజన్మకామ • ధరణీశ్వరపూ
జోల్లసితసమయకాహళ
ఝల్లర్యానకమృదంగ • చయరవముదితా.

ఆ. అవధరింపు కలశ•భవునకు భవునికు, మారుఁ డైసయుంకు•మాఱుఁడనివె
సృష్టిభేదగతులు•స్పష్టంబులుగ నీకుఁ దెలియఁబలుకుతు వినుము•కలశజన్మ.

తే. అబ్జగర్భాది సూక్ష్మకీ • టాంతముగను
బ్రాణికోట్లన్నియును బాంచ • భౌతికములు
నరులు నిజదుష్కృతంబులు • నరకకోట్ల
యందు వేర్వేఱ క్రమముతో • ననుభవించి.

తే. నరకములయందుఁ బాసియం • తట నధర్మ
తరగతులఁ జని పంచభూ • తముల వలన
గాడ్దెసూకర శునకమా • ర్జాలమశక
దంశ కీటాది రూపముల్ • దాల్తురిలను.

క. మనధర్మము లొనరించిన• జనులొగి తన్మహిమభూత • సారమ్ములయం
దనువుగ దివ్యము లగునా, యనిమిష దేహములు దాల్చు • రప్పుడ కడిమిన్.

క. జలవాయుగగనవసుధా,నలముల దేహములువాడమ • నానాకర్మం
బులు నాత్మకువినుమధియును, వెలయంగఁ జతుర్విధములు • వివిపింతుఁదగన్.